శ్రీ మద్భగవద్గీత
వ్యాఖ్యాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంచమ ముద్రణము - వెల రూ 4-0-0
(ప్యాకింగు, పోస్టేజి రూ 0-9-0)
సంస్కృత మూలము శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు వ్రాసిన తెలుగు టీకా తాత్పర్య విశేషార్థ వివరణములతో 400 పుటల గ్రంథము. గీతాధ్యయనము చేయువారికి మిక్కిలి ఉపయుక్తమైనది. ఖద్దరు బైండు.
మేనేజరు, ఆంధ్రగ్రంథమాల,
7, తంబుచెట్టి వీధి - జి. టి - మదరాసు.

Morning Edition

ఆంధ్రపత్రిక

317525

తెలుగు మెరుగులు
గ్రంథకర్త వేటూరి ప్రభాకరశాస్త్రి
తెలుగుదనము, తెలుగు సంప్రదాయాలు, తెలుగుభాష అవతరించిన విధము తెలుగు తేటదనము, తెలుగు కవితాపారమ్యము శాస్త్రిగారి పాతిక ముప్పయి సంవత్సరాల సాహిత్య కృషి ఇందులో మూర్తీభవించి యున్నది. వెలరు 2/- తపాలాఖర్చులు 0-7-0.
ఆంధ్ర గ్రంథమాల,
తపాలాపెట్టె 212, మద్రాసు

The Andhra Patrika, Madras. } Regd. No.M. 1118 Vol 36 No. 165 FRIDAY 16th SEPTEMBER 1949 వెలఒకఅణా } Founder: K.NageswaraRao

వనపర్తి సంస్థానం మిలిటరీ ప్రభుత్వ స్వాధీనం

నిజాంలో జాగీర్లస్వాస్తికి అంకురార్పణ

440 సంవత్సరాల చరిత్రను సింహావలోకనం చేస్తూ రాజా సాహెబ్ ప్రసంగం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

సికింద్రాబాద్, సెప్టెంబరు 15 ఇక్కడకు 75 మైళ్ల దూరంలో నున్న వనపర్తి సంస్థాన పరిపాలనను హైద్రాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌధరీ నేటి ఉదయం రాజా రామేశ్వరరావు నుండి స్వాధీనం చేసికొనుటతో సంస్థానంలో జాగీరు పరిపాలనను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటం ప్రారంభమయింది సంస్థానంలో మిగిలిన 17 పెద్ద జాగీర్ల పరిపాలన కూడ యీనెల 20వ తేదీకి ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటుంది

హైద్రాబాద్‌లో జరిగిన ప్రముఖ సంస్కరణ నిజాంస్వంత భూములైన వనపర్తి కాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనుట. ఈ భూములు 8000 చ మైళ్ల వైశాల్యం కలిగి తిరువాన్కూరు సంస్థానమంత ఉన్నవి. సంస్థాన విస్తీర్ణంలో దాదాపు మూడవ వంతుండిన జాగీర్లను ప్రభుత్వం స్వాధీనంచేసుకోంటం హైద్రాబాద్ చరిత్రలో మరి యొక ముఖ్య ఘట్టం.

జాగీర్ పరిపాలనాధికారి ఎల్. ఎన్ గుప్తగారు మూడుపైగాల యితరముఖ్య జాగీర్ల పరిపాలనను తీసుకొంటారు. జిల్లా సివిల్ పరిపాలనాధికార్లు అసిస్టెంటు జాగీరు పరిపాలనాధికార్ల సహాయాలతో మిగిలిన జాగీర్ల పరిపాలనను స్వాధీనం చేసుకొంటారు.

ప్రస్తుత మున్న మూడుపైగాల అబ్దుల్ ఫతేఖాన్ తేజ్ జంగ్ బహదూర్ వంటి తుల కింద ఉన్నవి. వాటి మొత్తం విస్తీర్ణం 4125 చ మైళ్లు. ఈ పైగాలకు ప్రత్యేకమైన పోలీసు సైన్యము, పరిపాలనా పద్ధతి ఉన్నవి. వీటికి వే ప్రత్యేకంగా చిన్న సంస్థానాలు. పైగాల తర్వాత వచ్చేవి పెద్దపెద్ద జాగీర్లు. సలార్ జంగ్ ఎస్టేటు వంటివి ఇవిగాక వనపర్తి, గద్వాల, జటప్రోలు, ఆనర్వింత, పాల్వంచ, గోపాలపేట, సురుగుడటు, జైనగోంది అను రి సంస్థానాలున్నవి ఇవిగాక సంస్థానంలో దాదాపు 500 జాగీర్లున్నవి.

'ఇంతకాలమునుండి ఈ సంస్థానమునకు నేను ధర్మకర్తనైనాండి, ఈ ధర్మకర్తృత్వమును శక్తివంచనలేక నిర్వర్తించు చుంటిని. ఇప్పుడు నా సంస్థాన ప్రజల యోగక్షేమమును, నా సంస్థాన పరిపాలనమును మీ హస్తగతము చేయుచున్నాను. అని వనపర్తి సంస్థానాధీశ్వరుడు శ్రీ రాజామహేశ్వరరావుగారు తన సంస్థానమును హైదరాబాదు మిలిటరీ గవర్నరు మేజర్ జనరల్ చౌదరిగారి వశము గావించు చు చెప్పిరి

హైదరాబాదు సంస్థానము నందలి జాగీర్లన్నిటి పరిపాలనమును వశపరుచుకొనుటకు అంకురార్పణయగు ఈ ఉత్సవము, కొన్ని వెలలక్రిందట నిజాం స్వంతి ఎస్టేట్లను వశపరుచుకొనుట యెంత ముఖ్యమైనదో అంత ముఖ్యమని చెప్పదగిన ఈ ఉత్సవము నేడు వనపర్తి సంస్థాన దరబారు హాలులో అత్యంత వైభవముగా జరిగెను. ఈ సందర్భమున వనపర్తి సంస్థాన రాజ భవనములో దర్బారు జరిగెను. శ్రీమతి అరుణాచౌదరి, హైదరాబాదు ప్రభుత్వ రెవెన్యూ కార్యదర్శి శ్రీ శేషాద్రి, జాగీర్ పరిపాలకుడు శ్రీ గుప్తా, హైదరాబాదు ప్రభుత్వ ప్రచార, సమాచారశాఖ డైరెక్టరు శ్రీ వినోదరావ్ మున్నగువారలు పథి సలంకరించియుండిరి మేజర్ జనరల్ చౌదరి వెంట నడువ వనపర్తిరాజు ఖడ్గహస్తుడై రాజలాంఛనములతో దర్బారులోనికి ప్రవేశించి రజతసింహాసనముపై వాసీనులైరి. వారి దక్షిణపార్శ్వమున శ్రీమతి అరుణా చౌదరి, వామపార్శ్వమున మిలిటరీ గవర్నరు ఆసీనులై యుండిరి

సంస్థానమును ప్రభుత్వమువారి హస్తగతముచేయుచు రాజుగారి రిట్లు చెప్పిరి

"నా భావములు నేడు మిశ్రమములై యుండుటచేత యిప్పుడు యేమి చెప్పవలెనో తోచకున్నది. మా వంశ మూల పురుషుడు ఈ సంస్థానమునకు క్రీ శ 1510 సం॥ములో ప్రభవయ్యెను అతడు జీర్ణ విజయనగర సామ్రాజ్య సామంతరాజుగా నంగీకరింపడెను. ఈ 440 సంవత్సరములలో ఎన్ని సంఘటనలు జరిగినప్పటికి, ఎన్ని సామ్రాజ్యములు మారినప్పటికి యీ

[3 వ పేజీ చూడుడు]

ప్రధానామాత్యుడు సెహ్రూ యు పి ప్రధాని గోవిందవల్లభ పంతుతో కలసి ఈ నెల 11 న న్యూఢిల్లీలోని ఇర్విన్ ఆస్పత్రిలో, ప్రభుత్వ గృహనిర్మాణ ఫాక్టరీ త్వరలో ఉత్పత్తి చేసే ప్రీఫాబ్రికేటెడ్ గృహముల నమూనాలను వీక్షించారు. ఆరోగ్యశాఖ మంత్రి రాజకుమారి అమృతకౌర్ వారి నిరువురనూ ఆస్పత్రి ఆవరణలో చేయబడిన గృహములు ఏ విధముగ తయారు చేయబడినది చూపించిరి ఈ చిత్రంలో కనపడే ఇంటి వైశాల్యము 500 చ. అడుగులు. ఇందులో రెండు గదులు, ముందు వెనుక వరండాలు, వంటఇల్లు, స్నానాల గదీ కక్కసు వుంటవి. చుట్టు ఆవరణకూడ కలదు

కృష్ణాజిల్లాబోర్డు ఎన్నికలు

4 పిర్కాలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు

విజయవాడ, సెప్టెంబరు 15: కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలలోయింతవరకు నాలుగు ఫిర్కాలలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందినట్లు వార్తవచ్చినది. వుయ్యూరు ఫిర్కాలో కాంగ్రెసు అభ్యర్థి గాఎన్నికకు నిలచి కాకాని వెంకటరత్నంగారు గెలుపొందిరి వీరికి 6728 ఓట్లు వచ్చినవి. వీరితో పోటీచేసి ఓడిపోయిన ఒడ్డె శోభనాద్రిగారి (స్వతంత్ర) 4749 ఓట్లువచ్చినవి కపిలేశ్వరం ఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి తాతాసేని సుబ్బయ్యగారికి 4768 ఓట్లు వీరితో పోటీచేసి ఓడిపోయిన యార్లగడ్డ వెంకటకృష్ణమ్మయ్యగారికి (స్వతంత్ర) 3222 ఓట్లు వచ్చినవి తిరువూరు ఫిర్కాలో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట సుబ్బయ్యగారు గెలుపొందిరి వీరికి 3595 ఓట్లు వచ్చినవి. పోటీచేసి ఓడిపోయిన కంచిబాలయ్య (స్వతంత్ర) గారికి 148 ఓట్లు వచ్చినవి డిపాజిటు పోయినది. హరిజన రిజర్వుడు స్థానమునకు పోటీచేసిన కాంగ్రెసుఅభ్యర్థి వరదాసి గెలుపొందెను వీరికి 3496 ఓట్లు పోటీచేసిన భిక్షావతి 168 ఓట్లు వచ్చినవి. డిపాజిట్ పోయినది మైలవరం ఫిర్కాలో పోలింగ్ ముగిసినది ఓట్లు లెక్కింపబడుచున్నవి.

కాంగ్రెస్ అభ్యర్థి వెల్తురుమిల్లి వెంకటేశ్వరరావు హరిజన రిజర్వు స్థానమునకు బెజవాడి వెంకటరత్నదాస్ గారులకు విశేషముగా ఓట్లు వచ్చినట్లు తెలియుచున్నది. వీరితో పోటీచేసిన వారు ఈచంపాటి అప్పలాచార్యులు, (స్వతంత్ర) హరిజన రిజర్వు స్థానమునకు తిరువెంకటదాసు (స్వతంత్ర)గారలు

బాబు పురుషోత్తమదాస్ టాండన్ రాజీనామా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 గోపాలస్వామి అయ్యంగారి రాజభాషా తీర్మానాన్ని పభ్యులంతా బలపర్చవలసిందిగా కాంగ్రెస్ పార్టీ అదేశమిచ్చినందుకు అసమ్మతి తెలుపుతూ, రాజ్యాంగపరిషత్ కాంగ్రెస్ పార్టీనుంచి బాబు పురుషోత్తమదాస్ టాండన్ రాజీనామా యిచ్చాడు

దేవనాగరి అంకెలుబదులు ఇంగ్లీషు అంకెలను ఉపయోగించాలనే సూచనకు టాండన్ ఒప్పుకోలేదట అందుచేత నిన్న మధ్యాహ్నం, పార్టీ సమావేశం జరిగే ముందు టాండన్ తన రాజీనామాను పార్టీ లీడ్‌కు అందచేశాడు. పార్టీ సమావేశంలో తుదిసవరణపై ఓటింగ్ పెట్టాలని వత్తిడిచేశారు. కాని సవరణ వీగిపోయింది. గోపాలస్వామి అయ్యంగారి ప్రతిపాదనపై పభ్యులు యథేచ్ఛగా ఓటుచేయవచ్చునని పార్టీ మొదట నిర్ణయించిగూడా తన నిర్ణయాన్ని ఉల్లంఘించి పార్టీ పభ్యులకిచ్ఛను అరికట్టిందని ఆయన అభిప్రాయమట. (యు. పి. ఐ.)

నవంబర్ 18తో రాజ్యాంగ చట్టంపై చర్చ పరిసమాప్తి

అధ్యక్షులు రాజేన్ బాబు ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 15 నేటి రాజ్యాంగ పరిషత్తు సమావేశానంతరము అధ్యక్షుడైన డా॥ రాజేంద్రప్రసాదుగారు యీ పర్యాయము సెప్టెంబరు 17 తేదీవరకు పరిషత్తు జరుగుననియుయిప్పుడు పరిష్కారంకావలసిన వ్యవహారములు యీ సమావేశంలో పూర్తి అయితే, అక్టోబరు 7 తేదీనీ తిరిగి మరొక చిన్న సమావేశం ఆరంభమై యితరకొత్త విషయములను చర్చించును. సెప్టెంబరు 17 తేదివాటికి పూర్తికావలసిన అంశములు పూర్తి కానియెడలమరొక రోజు అనగా ఆదివారం లేదా సోమవారం కూడా సమావేశం జరుగును. అక్టోబరు సమావేశంలో పూర్తి కావలసిన వ్యవహారాంశములను, యీ సమావేశంలో పూర్తికావలసినఅంశములనూ పల్లడించెదను

అక్టోబరు 7 తేదీని సమావేశం అయిన పిమ్మట ఇప్పుడు చర్చింపబడక మిగిలియున్న అంశములన్నియు దీపావళివాటికి పూర్వమే పూర్తిగావలెను ఈ రాజ్యాంగ చట్టముయొక్క మూడవప్రతిపాదన చర్చ యంతయూను నవంబరు 18 తేదీ నాటికి పూర్తి కావలెను.

ఈ రెండవ ప్రతిపాదన చర్చలు పూర్తి కాగానే మూడవ ప్రతిపాదన జరుగుటకు పూర్వము ఆయా నిబంధనలకు సేరాలకు సరిగా తిరిగి వరుస నెంబర్లు వేయుటకును దానిని సక్రమంగా ముద్రించి పరిషత్తు పభ్యులకు సమర్పించుటకును కొంత వ్యవధి కావలెను కాబట్టి యీ రెండవ ప్రతిపాదన త్వరలోనే పూర్తికావలసి యున్నది కాబట్టి అక్టోబరు 7 తేదీ మొదలు అక్టోబరు 18వ తేదీ వరకు ఒకసారి సమావేశము జరిగితే యీ ద్వితీయ ప్రతిపాదన పూర్తి కాగలదు అటుపిమ్మట 15 దినముల వ్యవధిలో రచనా కమిటీ యీ నిబంధనల నన్నిటిని చదివి రాజ్యాంగ చట్టముయొక్క ప్రతిని ముద్రించ గలదు.

కొత్త పార్లమెంటుభాష

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15. భారత యూనియన్‌కు కొత్తగా ఎన్నుకోబడే పార్లమెంటు హిందీ ఇంగ్లీషుభాషలలో రెండూ వాడవచ్చునని కాంగ్రెస్ లాబీ వర్గాలద్వారా తెలుస్తున్నది.

కొత్త రాజ్యాంగచట్టంయొక్క హిందీ తర్జుమా క్లాజువారీగా అన్ని విషయాలతో తియారుచేయుటకక్కరలేదని పరిషత్కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తున్నది. హిందీలోను, ఇతర భాషలలోనూ తర్జుమాలు తయారుచేయించేనిమిత్తం కమిటీని నియోగించే అధికారం పరిషత్ అధ్యక్షునికి యివ్వబడునని, హిందీ తర్జుమా కొత్తరాజ్యాంగ అమలు పరుపబడేలోపే అనగా 50 జనవరి 26 నాటికి తయారు కావలెనని అధ్యక్షుడు కోరవచ్చునని తెలుస్తున్నది.

గాడ్సే మరణశిక్ష వాయిదా

భారత ప్రభుత్వానికి న్యాయవాది లేఖ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 — ప్రీవీ కౌన్సిలుకు పెట్టుకున్న దరఖాస్తు విషయం తేలేవరకు గాడ్సే, ఆప్టేలపై విధించిన మరణశిక్షలను అమలు జరపకుండా నిలిపి ఉంచడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది. లాలా గణపత్‌రాయ్‌గారికి ఈ విషయాన్ని తెలియజేస్తూ ప్రభుత్వం వద్దనుండి ప్రత్యుత్తరం వచ్చిందని తెలుస్తున్నది

గాంధీజీహత్యానేరానికి గాడ్సే, ఆప్టేలపై విధించిన మరణశిక్షమీదనూ, మరి ముగ్గురికి విధించిన యావజ్జీవ కారాగార వాసశిక్షమీదకూ ప్రీవీ కౌన్సిల్‌కి అపీలు చేసుకొనుటకై అనుమతి నివ్వవలసినదని నిన్న ప్రీవీ కౌన్సిల్‌కి దరఖాస్తు సమర్పించబడినదని శిక్షితులలా ఏజంట్ గణపత్ రాయ్ భారత ప్రభుత్వ హోం శాఖకు ఒక లేఖను వ్రాస్తూ అందులో తెలియజేశాడు ఈ దరఖాస్తు అక్టోబర్ 12 తేదీన విచారణకు రావచ్చును కనుక ప్రీవీ కౌన్సిల్ దరఖాస్తుపై నిర్ణయం చేసే వరకూ మరణశిక్షను నిలిపి ఉంచమని ప్రభుత్వానికి అతడు విజ్ఞప్తి చేశాడు.

గాడ్సే, ఆప్టేలు ప్రీవీ కౌన్సిల్ ముందు వాదించటానికి తమను లండన్ వెళ్లనివ్వవలసినదని కోరారు కాని వారిని లండన్‌కు తీసుకునివచ్చే ప్రమాదకరముండదని వాళ్ళతరఫున వాదిస్తున్న లండన్ న్యాయవాదులు బార్స్ అండ్ కంపెనీవారు ఈ వేళ క్రౌన్‌ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రతినిధికి తెలియజేశారు.

"అలాంటి న్యాయశాస్త్రానికి చెందిన అంశాలమీద ఆధారపడినదేకాని సంఘటన నిజానిజాలమీద ఆధారపడలేదు. న్యాయశాస్త్రపు అంశాలను న్యాయవాదే వాదిస్తాడు అదీకాక ఒక్కసారి అపీలు దాఖలు ప్రీవీకౌన్సిల్ ఎదటికి రానిస్తే, కామన్వెల్తు అంతటినుంచీ శిక్షితులంతా తమకేసుల్ని తామే వాదించుకుంటామని కోరగలరు" అని న్యాయవాదులు వివరించారు.

ప్రస్తుతం నిందితులతరఫున వాదించబోతున్న న్యాయవాది జాన్ మెగా అనేక సార్లు ప్రీవీకౌన్సిల్ కేసులను వాదించి ఉన్నాడు ప్రభుత్వంతరఫున వాదించటానికి ఒకభారతీయ బారిస్టర్ నియమితుడు కావచ్చునని లండన్ న్యాయవాది వర్గాలు భావిస్తున్నారు.

'భారత్'

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15: కొత్త రాజ్యాంగ చట్టంక్రింద ఇండియాను, 'భారత్' అని గూడా పిలువవలెనని, పరిషత్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తున్నది. దేశంపేరుఇంగ్లీషులో 'ఇండియా' అని యితర భాషలలో "భారత్" అనివ్రాయవలెను.

రాజ్యాంగ చట్టంలో వీరికగూడా సవరింపబడినది. ఈ సవరణప్రకారం భారత దేశం సర్వస్వతంత్ర రిపబ్లిక్ నిర్మింపబడుటకు వీలేర్పరుపబడినది.

హేగ్ సభను ఎలాగైనా ఫలప్రదం చేయాలని ప్రతినిధివర్గాల పట్టుదల

బెల్జియంలో రహస్య సమావేశానికి రేపు మధ్యాహ్నం నాయకుల ప్రయాణం

హేగ్, సెప్టెంబరు 15 హేగ్ రౌండుటేబుల్ సమావేశంలో పాల్గొనవున్న మూడువర్గాల ప్రతినిధులు, వాలంగు వారాలబట్టీ వాసుడుగా పోరుతున్న తమ సంప్రదింపులు తాత్కాలికంగా స్తబ్ధమైనా పర్యవసానంలో సఫలం అయి తీరాలని దృఢనిశ్చయంతో ఉన్నారు.

సమావేశం ఇంకా అసలు విషయాల దాకా రాలేదు, మర్యాం విడిచి మాట్లాడుకొనే దశ ఇంకా దవు దవ్వులనే ఉన్నది. సమావేశం ఫలప్రదం అవుతుందా అని ప్రశ్నించగా రిపబ్లిక్ నాయకుడు డా॥ సుహర్తో హట్టా యీ విధంగా అన్నారు "సమావేశం ఫలప్రదం అవుతుందా లేదా అని అనుమానం వద్దు, ఫలప్రదం కాకతప్పదు. అయితీరాలి"

కొన్ని ప్రధానాంశములమీద ఇరు పక్షాలవారికి తీవ్రమైన అభిప్రాయ భేదాలు ఉన్నా, వాటిని ఎలాగో ఒకలాగు తీర్చుకోడానికి ప్రయత్నించాలని అందరు దృఢనిశ్చయులై ఉన్నారు. మూడు పక్షాలనాయకులు రేపు హాలెండు విడిచి ఏదో దేశాంతరంలో ఒక రహస్యప్రదేశంలో సమావేశమై సంప్రదింపులు సాగిస్తారు. ఈ సమావేశంలో వారు తమకు ఇంతవరకు సమాధానం కుదిరిన అంశాలేవో కుదరని అంశాలేవో లెక్కచూచుకొని ఐక్యరాజ్య సమితి కమీషన్ యొక్క సహాయంతో కొత్త అంశాలమీద అంగీ

(8-వ పేజీ చూడుడు)

కాశ్మీర్ వివాదంలో ట్రూమన్ జోక్యం

అమెరికా అధ్యక్షునికి భారత ప్రధాని సమాధానం

వాషింగ్టన్, సెప్టెంబరు 15. కాశ్మీర్ వివాదంలో జోక్యం కల్పించుకొంటూ, లోగడ ట్రూమన్ అధ్యక్షుడు పంపిన విజ్ఞప్తికి భారతప్రధాని నెహ్రూ సమాధానమున, శ్రీమతి విజయలక్ష్మిపండిట్ యీరాత్రి 12-45 గంటలకు అమెరికా ప్రభుత్వప్రతినిధి భవనమునకు వెళ్లి ట్రూమన్ అధ్యక్షునికి అందజేసినది. అధ్యక్షునితో శ్రీమతి విజయలక్ష్మి గంటంపావుసేపు సంభాషించినది

కాశ్మీర్ వివాదంలో నిమిత్త మధ్యవర్తిత్వాన్ని అంగీకరించవలసిందిగా ఆగస్టు 30 న ట్రూమన్, అట్లీలు భారత ప్రధానికి పాకిస్థాన్ ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తి భారతప్రధాని విజయలక్ష్మి ద్వారా నేడు అందజేసిన సమాధానంలోని విషయములు, భారత ప్రభుత్వంగాని, ట్రూమన్ అధ్యక్షుడుగాని ప్రకటించనిదే తెలియవు

3 నెలలకు పైగా ఏ వ్యక్తినీ విచారణ లేకుండా నిర్బంధమునందుంచరాదు

అక్రమ అరెస్టులకు నిర్బంధ చర్యలకు ప్రజలు గురికాకుండా రాజ్యాంగంలో రక్షణ యేర్పాట్లు

డా॥ అంబేద్కర్ ప్రతిపాదనపై పరిషత్‌లో చర్చ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 15 ,విచారణ లేకుండ కొన్ని పరతులమీద వ్యక్తులను నిర్బంధించే అధికారం ప్రభుత్వానికి కల్పించే ఉద్దేశ్యంలో డాక్టర్ అంబేద్కర్ కొత్త సవరణ ప్రతిపాదనపై నేడు రాజ్యాంగ పరిషత్తులో తీవ్ర వాదోపవాదాలు చెలరేగినవి. అంబేద్కర్ ప్రతిపాదనను అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌గారు బలపరిచారు. ఈ కొత్త నిబంధనతో అనవసరంగా అక్రమంగా పౌరులను నిర్బంధించడానికి అవకాశంలేదని అల్లాడి అన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో, ప్రజాశాంతి భద్రతల రక్షణ యేర్పాట్లతో జోక్యం కల్గించుకొనేవారిని నిర్బంధించే అధికారం అవసరమని అన్నారు. లాహోరు హైకోర్టు మాజీజడ్జి ఇదినిరంకుశత్వ ప్రణాళిక అన్నాడు. గోపీచంద్ భార్గవా యివి న్యాయధర్మానికి విఘాతమన్నాడు.

పౌరహక్కుల గూర్చిన నిబంధనలయందు 15 (ఎ) అను మరొక నిబంధనను 15 నిబంధన తర్వాత చేర్చవలెనని డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిరి కొన్ని సందర్భములలో అరెస్టులకు నిర్బంధములకు వర్తించెడి పౌరజనస్వాతంత్ర్య రక్షణ నిబంధన యిది.

15 (ఎ) ఏపౌరుడైనను ఎందుకుఅరెస్టు చేయబడుచున్నాడో ముందుగా అతనికి తెలియజేయబడవలెను అరెస్టు చేయబడిన వాడు న్యాయవాదిని సంప్రతించుటకుగల అవకాశమును తొలగింప వీలులేదు.

(2) అరెస్టు చేయబడినవాడు అరెస్టు చేయబడిన 24 గంటలలో మేజస్ట్రీటు ఎదుట హాజరుపరచబడవలెను. అయితే మేజస్ట్రీటువద్దకు తీసికొని వచ్చుటకు అయ్యేడి ప్రయాణకాలము అందులో చేరదు. అంతకంటె ఎక్కువకాలం నిర్బంధంలో ఉంచుటకు మేజస్ట్రీటుయొక్క అధికారమును పొందవలెను.

(3) విదేశీయుడైన శత్రు దేశీయునకు గాని, ఆటంకపరచుననిమిత్తమై నిర్బంధంలో ఉంచబడిన వాని విషయంలో గాని అయినచో యీ నిబంధన వర్తించదు. కాని, అట్టి వాని విషయములో కూడా మూడు మాసములకంటె అతనిని నిర్బంధంలో వుంచరాదు. అయితే, సదరు 3 మాసముల లోపలనే హైకోర్టు న్యాయమూర్తులుగా నియమింపబడుటకు అర్హులైనవారు చేరియున్నట్టి ఒక సలహా మండలి సదరు నిర్బంధితులకు ఇంకా కొంతకాలము నిర్బంధములో ఉంచవలెనని నిర్ణయించినచోతప్ప సదరు నిర్బంధితులు నిర్బంధములో ఉంచబడరాదు.

(4) ఆటంకపరచు నిమిత్తమై నిర్బంధములో ఉంచిన సందర్భమునందు మూడు మాసాలకంటె ఎక్కువ కాలము నిర్బంధములో ఉంచవచ్చునని గాని ఎంతగరిష్ఠకాల పరిమితివరకు అట్టివ్యక్తి నిర్బంధములో ఉండవచ్చునో ఆ కాలపరిమితిని ఇండియా పార్లమెంటు శాసింపవచ్చును. ఈ సవరణ నిబంధనను ప్రతిపాదిస్తూ, అంబేద్కరుగారి రిట్లు చెప్పిరి. 15వ నిబంధనలోని పదరచనాతనున్నూ మరి కొందరికని సంతృప్తికరంగాలేదు. ఇండియా పార్లమెంటు తన్నే యిష్టమ సారంగా ఏ వ్యక్తినైనను ఏ సందర్భములోనైనను అరెస్టు చేయుటకు వీలైన చట్టమును శాసింపవచ్చును ఈ సవరణ వల్ల అట్టి అవకాశమును మనము ఇచ్చుచున్నాము. ప్రజాశాంతికి భంగకరముగా వ్యవహరించుచున్న వానిని నిర్బంధములో నుంచుటకు ప్రస్తుత ప్రభుత్వ వర్గమునకు అధికారముండవలెను. సైనిక రక్షణావసరములకుకూడా అట్టి అధికారములవసరమే. పౌరస్వాతంత్ర్యంకంటె దేశప్రభుత్వాధికారరక్షణ ఎక్కువైనది.

ఈ నిబంధనను ఆమోదింపగోరుచున్నాను శాహుద్దాసు భార్గవాగారు యీ నిబంధనను తీవ్రముగా ఖండించుచు ఉపన్యసించిరి.

15 వ ఆర్టికిలును విమర్శించుతూ పండిట్ భార్గవ ఇంకా ఈ విధంగా చెప్పారు.—

పౌరస్వాతంత్ర్యం ప్రాథమిక హక్కులన్నిటికన్న ప్రధానమైనది. ఈ ఆర్టికిలలో డా. అంబేద్కరు ధర్మశాస్త్రాన్ని అనుసరించి పనులుచేసే విధానాన్ని స్వస్తి చెప్పారు. ఇది మన ఆపజయాల కన్నిటికీ మకుటం

కోర్టుల ఎదట హాజరు పెట్టబడే కేసులో సగం కొట్టివేయ బడుతున్నవంటే మన పోలీసుల అవినీతి, అసమర్థతలు వ్యక్తమవుతున్నవి. ఈ ఢిల్లీలోనే ప్రజల సొత్తును పోలీసులు అపహరించడం నే నెరుగుదును. కొత్తగా స్వాతంత్ర్యం వచ్చింది కనుక ఇది తప్పని సరి కావచ్చు. కాని ఇదే సరి అయిన వ్యవస్థ అనుకోరాదు. తగినజాగ్రత్త తీసుకొని పక్షంలో మనం సంపాదించిన స్వేచ్ఛ నామ మాత్రం అయే పరిస్థితి ఏర్పడవచ్చు

జైలు శిక్ష విధించబడిన వాడికి అప్పీలు చేసుకొనే అవకాశం ఒకటైనా ఉండాలి. ఉరిశిక్ష విధించబడినవాడికి మాత్రమే ఈ

(8 వ పేజీ చూడుడు)

ప్రకటన

భట్టిప్రోలు లో (గుంటూరు జిల్లా) మా ఆంధ్రదైనిక సచిత్ర వార భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు, శ్రీ టి. వెంకటరావుగారి స్థానే, శ్రీ చల్లా శీతారామాంజనేయులు గారిని తే 1-5-49 తేదీ నుంచి నియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రపత్రిక, జి. టి. మద్రాసు.

దంటల పంచాంగం

విరోధి సం॥ భాద్రపద బ॥ అష్టమి 1949 సం॥ సెప్టెం॥ 16 శుక్రవారం

శు॥ అష్టమి ప 8.15 మ్రు ప 9.58 వర్జ్యం సా 6-35 ల 8-13 కు.

బ॥ నవమి సెప్టెం 17 శనివారం

శ నవమి ప 8.17 ఆర్ద్ర ప 10-35 వర్జ్యం రా 10-29 ల 12-5 కు.

ఆంధ్రపత్రిక

విరోధి సం॥ భాద్రపద బ॥ అష్టమి శుక్రవారం

పరిషత్తు నిర్ణయం

హిందీగాని, హిందుస్తానీగాని, సంస్కృతముగాని, మరి యేఇతర భాషగాని భారత జాతీయభాషగ నున్న అట్టి భాషను రాజభాషగ అంగీకరించుట వివేకము సంస్కృతము ప్రాచీన భాష. దాదాపుగ భారతదేశమునందలి అన్ని భాషలకు మాతృక. వేదకాలమున భరతఖండమునకు అంతటికి ఈ వేదభాషయే వ్యావహారిక భాషగ నుండెను. అయినను ప్రాంతీయ ఆచార వ్యవహారములు, సంప్రదాయములు, సంస్కృతి శక్తివంతమై, సజీవమై యుండుటవలన, ఆయా ప్రాంతీయ భాషలు వేద భాషలో జీర్ణమైపోక, ఆ భాషను జీర్ణించుకొని అభివృద్ధి చెందినవి. ప్రాంతీయభాషలు సర్వతోముఖముగ అభివృద్ధిచెంది వికసించినను, మధ్యకాలమున పాశ్చాత్య నాగరికతా వ్యామోహమువలన వేద ప్రాధాన్యము కొంతవరకు తగ్గినను, వేద భాష ప్రాముఖ్యత మాత్రము తగ్గలేదు. పారతంత్ర్యమును అనుభవించుచున్న ప్రజలలో జాతీయచైతన్యము వృద్ధి పొందుటతో ప్రాచీన సంస్కృతి, సంప్రదాయముల పునరుద్ధరణకలాపము ప్రారంభమైనది. దేశము స్వతంత్రమగుటతో ప్రజలలో వీటిపై ఆసక్తి అధికమైనది.

యావద్భారతమునకు సంబంధించిన సాంఘిక, సాంస్కృతిక విషయములపై నిర్ణయములుజరుగునపుడు ప్రభుత్వములు గాని, ప్రజాప్రతినిధుల సభలుగాని ఈ నవ చైతన్యమును, ఈ క్రొత్త ఉద్యమమును గుర్తింపవలసియుండును. రాజభాషను నిర్ధారణ చేయుసందర్భమున రాజ్యాంగ పరిషత్తు ఈ యంశములను గమనించినట్లు కన్పించదు. హిందీగాని లేక హిందుస్తానీగాని భారతప్రజలో హెచ్చుమందికి,- వీరిసంఖ్య ఇతర భాషల వారి మొత్తము సంఖ్యకంటె ఇప్పటికిని తక్కువె - మాతృభాషగ నున్నంతమాత్రమున జాతీయ భాష కాజాలదు. కాంగ్రెస్ జాతీయోద్యమమును ప్రారంభించుటతో హిందుస్తానీనిజాతీయభాషగ వృద్ధి చేయనలెనను ఉద్యమము ప్రారంభమైనది ఖద్దరుఉద్యమము, హరిజన ఉద్యమము, కుటీర పరిశ్రమల ఉద్యమములవలెనే హిందీ ఉద్యమము కూడ భారత స్వాతంత్ర్యోద్యమమున ఒక భాగమైనది. భారత స్వాతంత్ర్య ఉద్యమము గమ్యస్థానము చేరినను, ఈ అంతరుద్యమములను గమ్యస్థానమునకు చేర్చుటకు ప్రభుత్వ అధికారము శాసనసభల సహాయము కావలసివచ్చెను. ఈ ఒక్క విషయమే హిందీ భారత జాతీయ భాష కాజాలదని నిరూపించినది.

జాతి ఐక్యతకు ఏకభావ శక్తివంతమైన, ప్రయోజనకరమైన సాధన కావచ్చును. కాని నిర్బంధముగ ప్రజలందరిని ఒకే భాషగల వారినిగ చేయుటవలన జాతీయ ఐక్యత సిద్ధింపకపోగ విచ్ఛిన్న శక్తులు బలపడిపోగలవు. పరిషత్తు అధ్యక్షుడు డాక్టరు రాజేంద్ర ప్రసాద్‌గారు దేవనాగరి లిపితో హిందీని రాజభాషగ నిర్ణయించినందులకు రాజ్యాంగ పరిషత్తు సభ్యులను అభినందించుచు చేసిన ప్రసంగ తాత్పర్య మిదియే. ఈ సమస్యపై సమాధానము కుదరకున్న పరిషత్తు అధ్యక్షులు హెచ్చరించినట్లు భారత ప్రభుత్వము సాధించి స్థిరపరచిన రాజకీయైక్యత ఒక్కక్షణకాలము మనకలిగెడిది గాదు. పరిషత్తు సభ్యులు అట్టి ప్రమాదమును నివారించినందుకు అభినందనీయులు.

కాని చర్చలలో పాల్గొనిన హిందీభాషావాదులు ప్రదర్శించిన వైఖరి మాత్రము హర్షింపతగినది గాదు. ఇపుడు, ఈ క్షణములో హిందీని రాజభాషగ చేసి ఇతర భాషలకు స్థానము లేకుండ చేయవలెనను వీరి వాదము ఏవిధముగను సమర్థనీయము గాదు. వారి సూచన ఆచరణ సాధ్యముగాదు. ప్రస్తుత పరిస్థితులను బట్టి అది ఆచరణ యోగ్యమును కాదు. వీరి ధోరణి, వారు భావించినట్లు గాఢ దేశాభిమానమును, జాతీయతను గాక, సంకుచితదృష్టిని, స్వార్థమును ప్రదర్శించెను. యావద్భారతము హిందీనిరాజభాషగ అంగీకరింపగా, వీరు మాత్రము దాక్షిణాత్యులు కోరిన సంఖ్యామానమును అంగీకరింప నిరాకరించిరి. అసలు సంఖ్యల విషయమై ఇంత రభస, రాజేంద్రప్రసాద్‌గారు అన్నట్లు, అనవసరమే. హిందీ భాషను, దేవనాగరి లిపిని నేర్చుకొనకలిగిన దాక్షిణాత్యులు పది అంకెలను "అభ్యసింపలేరా?" అనలువిషయమున తలఒగ్గిన చెన్నరాష్ట్ర ప్రతినిధులు సంఖ్యల విషయమున ఇంత పట్టుదల వహించుటలో ప్రయోజనమేమి? ఈరాజీని అంగీకరించి దాక్షిణాత్యులకు మనలోపకారము చేసితి మను భావము, అహంభావము, ఔత్తరాహులకు కల్గుటకు తప్ప పరిషత్తు ఈ సంఖ్యామానమును అంగీకరించుటవలన బరిగిన దేమి?

ప్రతి విషయమునను ఆంగ్ల భాష వాడుక కాలమును 15 సంవత్సరములకె పరిమితము చేయుటలో పరిషత్తు, కేంద్ర ప్రభుత్వ ఉద్దేశ్యమేమో వ్యక్తమగుటలేదు. ఈ మధ్యకాలమున క్రమముగ హిందీని అలవరచుటకు చేయబడిన ఏర్పాట్లుకూడ అంత తృప్తికరముగ లేవు.

రాజ్యాంగ పరిషత్తు అన్ని ప్రాంతములవారిని తృప్తి పరచుటకు, అన్ని ప్రాంతీయ భాషలకు న్యాయము చేయుటకు ఇంతకు మించిన మార్గము లేదు. కాని లిపి విషయమున ఇంతకంటెవిశాల దృక్పథముతో వ్యవహరింపవలసియుండెను. పండిట్ నెహ్రూ ఇది వరలో భాషాసమస్యను చర్చించుచు స్పష్టము చేసినట్లు భాషాభివృద్ధి చాలవరకు లిపిపై ఆధారపడియున్నది. వ్యక్తిగతముగ వీరికి రోమనులిపిని స్వీకరించుటకు అభ్యంతరము లేదు. కానికేవలము అర్థము లేనిమమకారము దురభిమాన పూరితమైన అభిమానము ఇట్టి సముచిత నిర్ణయము చేయుటకు అడ్డుపడినవి. అయిదు సంవత్సరముల అనంతరము ఈ విషయము పునఃపరిశీలనకు వచ్చినపుడైనను, అప్పటి శాసనసభ కాలావసరములకు తగినట్టి నిర్ణయమును చేయవలసియుండును. అంతవరకు, అన్ని వర్గములవారు ప్రస్తుతము పరిషత్తు చేసిన నిర్ణయమునె శిరసావహించుట అవసరము, వాంఛనీయము. హిందీవాదులికముందైనను ఎక్కువ సహనమును చూపెదరని విశ్వసించుచున్నాము. దేశ అభివృద్ధి, జాతిగౌరవము సాధనరక్షణ వారి ఒక్కరి పైనే గాక భారతీయులు యావన్మంది పై గలదని వారు గుర్తించుట మంచిది.

చైనాలోని బ్రిటిష్ రాయబారి

స్వదేశానికి రమ్మని పిలుపు

లండన్, సెప్టెంబరు 14 : చైనాలోని బ్రిటిషు రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్‌సన్ను బ్రిటన్ స్వదేశానికి పిలిపిస్తున్నదని విదేశాంగ కార్యాలయ ప్రతినిధి ఒకడు నేడు వెల్లడించెను. ఇతడు ప్రస్తుతం నాన్కింగులో నున్నాడు. అయితే అతని ప్రయాణానికి ఏర్పాట్లేమీ ఇంతవరకు చేయబడలేదనికూడ అతడు వెల్లడి చేసెను.

చైనాలోని అమెరికా రాయబారి డా॥ జాన్ లైటన్‌స్టాంటను అమెరికా గత నెలలో స్వదేశానికి పిలిపించింది. బ్రిటీషుచర్య అమెరికా విధానానికి అనుగుణంగానే ఉన్నప్పటికీ, కౌన్సిలర్ ప్రాతినిధ్యం విషయంలో యీ రెండు దేశాల దృక్పథం విభిన్నంగా ఉండనని పరిశీలకు లంటున్నారు.

సర్ రాల్ఫ్ స్టీవెన్‌సన్ గత మూడు సంవత్సరాలనుండి చైనాలో బ్రిటీషు రాయబారిగా ఉంటుండెను. నాన్కింగు కమ్యూనిస్టులవశమైన తోడనే, బ్రిటిషు రాయబార కార్యాలయ ప్రతినిధి జి. టి. కోఫిల్ చైనా జాతీయ ప్రభుత్వంతో కాంటన్ వెళ్ళియుండెను.

స్టీవెన్‌సన్ను తిరిగి పిలిపించటంగల్ల అతని స్థానంలో చైనాలో ఎవరు ఉంటారన్న ప్రశ్న ఉద్భవిస్తున్నది. ప్రస్తుతం బ్రిటిషు రాయబార కార్యాలయ ప్రతినిధిగా కాంటన్‌లో ఉన్న కె. ఫిల్, స్టీవెన్‌సన్ స్థానంలోనియమించబడవచ్చునని కొందరు భావిస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ, యీ విషయమై త్వరలో ప్రభుత్వ నిర్ణయం ప్రకటింపబడగలదని తెలుస్తున్నది.

మార్షల్ పథకము

ఇజ్వెస్టియా విమర్శ

మాస్కో, సెప్టెంబర్ 14:

"యూరప్ దేశాలకు మార్షల్ పథకము ననుసరించి అమెరికా ప్రభుత్వం కొంత ద్రవ్య సహాయము చేసి ఆ ద్రవ్యముతో తన అమెరికన్ సరుకులను ఆదేశాలు కొనేటట్లు చేస్తున్నది. ఈ విధంగా అమెరికన్ సరుకులకు వ్యాపారరంగమును నిర్మించుకుని కొంతకాలము వరకూ అమెరికాలో ధరలు పడిపోకుండా, ఆర్థిక సంక్షోభం రాకుండా అమెరికా కాపాడుకుంటూ ఉన్నది." అని సోవియట్ ప్రభుత్వపత్రిక ఇజ్వెస్టియా మార్షల్ పథకపు రెండవ సంవత్సర ఫలితములను సమీక్షచేస్తూ నేడు వ్యాఖ్యానించినది.

"ఈ ఎడాది చివరకు యూరపు డాలర్ల కొరత 400కోట్లు కాగలదు. దానితో పశ్చిమ యూరప్ మొదట్టూ డాలర్ ఉచ్చు మరింత బిగిసి పోగలదు. మార్షల్ పథకం కింద ఆదేశాలకు ప్రత్యేకించబడిన మొత్తాలను చూస్తే డాలర్ కొరత తీరటానికి అవకాశమే లేనట్లు స్పష్టపడుతుంది. బ్రిటన్, ఫ్రాన్స్‌లకు ప్రత్యేకించ బడిన మొత్తాలు అవి అడిగినవాటి కంటే ఎంతో తక్కువ" అని ఇజ్వెస్టియా వ్రాసినది.

యోబుల్లాఖాన్ హత్యకేసు: ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణపూర్తి

హైదరాబాదు, సెప్టెంబరు 15 : ఇవ్వాళటితో యోబుల్లా కేసులో ప్రాసిక్యూషన్ వారి సాక్ష్యం సమాప్తమైంది. ఆ కారణంగా కోర్టును 24 వ తేదీ దాకా వాయిదా వేశారు.

కార్మిక జనమునకు ప్రభుత్వ భీమా

'1950 జనవరిలో ఢిల్లీలో ప్రారంభించాలి'

స్థాయిసంఘ సూచనలు

ఢిల్లీ, సెప్టెంబరు 14: కార్మిక జన ప్రభుత్వభీమా సంస్థయొక్క స్థాయిసంఘము నేడు ఢిల్లీలో సమావేశమై యీ భీమా విధానముయొక్క ప్రారంభ పరిశీలనకు పెంటనే అమలుపరచవలెనని సిఫార్సు చేసెను. ఈ ప్రారంభి పథకము ప్రకారముగా ప్రాంతీయ కార్యాలయములను నెలకొల్పవలెను. 1950 జనవరిలో ఢిల్లీయందు దీనిని అమలుపరచవలెను. ఆరోగ్య భీమా విషయములో దానిని అమలుపరచిన మొదటి 5 సంవత్సరములలోను ఇంగ్లీషు వైద్యమునే అనుసరించవలెను గాని, కార్మికులకు యితర వైద్యములను చేయించరాదు అని వైద్యసహాయమండలి చెప్పిన సలహాలనే యీ స్థాయిసంఘము కూడా ఆమోదించెను. కొంతమంది వైద్యులను ఒక మండలిగా ఏర్పాటుచేసి వారిలో ఎవరో ఒకరు కార్మికజన ఆరోగ్యవిషయమై శ్రద్ధ వహించుచుండునట్లుగా నిర్ణయించుట మంచిపద్ధతి కాదనియు, ప్రత్యేకించి ఒక్క డాక్టరును వారి ఆరోగ్యవిషయమై శ్రద్ధవహించుటకు నియమించవలెననియు యీ స్థాయిసంఘము సిఫార్సు చేసెను. అనేక రాష్ట్రములయందు జరిగిన ప్రజాభిప్రాయ వైద్య సహాయము గూర్చిన పరిశీలన విషయములో జరిగిన అభివృద్ధి యీస్థాయి సంఘము సమీక్షించెను. ఢిల్లీలో అమలుపరచిన విమ్మట యీ కార్మికజనభీమాపద్ధతిని కాన్పూరులోను, తూర్పు పంజాబులోను, దేశములో పారిశ్రామికకేంద్రములైన ముఖ్య నగరములలోను 1950-51 సం॥లోని ఆర్థిక సంవత్సరారంభములో అమలుపరచవలెనని కమిటీ సిఫార్సు చేసెను.

వేర్వేరు ప్రాంతములలో కార్మికజన ప్రభుత్వ భీమా కార్యాలయములను నెలకొల్పుటకై రాష్ట్రీయ ప్రభుత్వములు తోడ్పడవలెను.

ఈ కేంద్రభీమా సంస్థ కార్యాలయము కొలదిమాసములలో ఢిల్లీనుంచి బొంబాయికి మార్చబడును. ఈసంస్థయొక్క డైరెక్టరు జనరలు అగు డా॥ సి. ఐ. కాటియాలుగారు త్వరలోనే బొంబాయికి వెళ్ళి రాష్ట్రములలోని ఏయే ప్రాంతములందు కార్మికజనభీమా విధానమును అమలుపరచవలెనో నిర్ణయించెదరు. ముఖ్యంగా బొంబాయి, అహమ్మదాబాదు, షోలాపూరులందు 7 లక్షల కార్మికులు కలరు.

కలకత్తాలో ఒక కార్యాలయమును ఏర్పాటుచేయుటకు పశ్చిమ బెంగాలు ప్రభుత్వము సన్నాహములు జరుపుచున్నది. కార్మిక వైద్య సహాయమునకు అయ్యెడి ఖర్చులో మూడోవంతు ఆయా రాష్ట్రీయ ప్రభుత్వములు భరించవలెను. మిగతా భాగ మంతయును యీ కార్మిక భీమాసంస్థ భరించును. కార్మికులకు 1.8 సాలుకు రూ 7-8-0 చొ॥ వైద్యసహాయ వ్యయమగును. కార్మికులు ఆస్పత్రిలో యుండి పొందే చికిత్స ఖర్చును అనగా సదరు రూ 7-8-0 లో రూ 5/- లు మాత్రము భీమాసంస్థ భరించును. రాష్ట్రీయ ప్రభుత్వములు ఏ రీతిగా యీ ఖర్చులో భాగమును భరించవలెనో అందులకు సంబంధించిన ఒడంబడిక యీసంస్థతో రాష్ట్రీయ ప్రభుత్వములు ఏ రీతిగా వ్రాసికోవలెనో ఆ ఒడంబడిక ముసాయిదాకూడా తయారుచేయబడెను. ఈ ముసాయిదా స్థాయిసంఘముచే ఆమోదింపబడినది. ఈప్రాంతంలోని ఏ ఫ్యాక్టరీ కార్మికులకైనను యీభీమా పద్ధతి వర్తింపకుండా మినహాయింపటకు ప్రభుత్వమునకు అధికార ముండవచ్చునని ఈ స్థాయి సంఘము ఆమోదించెను.

ఇనుము సిమెంట్లలో బ్లాకుమార్కెటు

బందరులో అరెస్టులు

బందరు, సెప్టెంబరు 12: చిలకలపూడి వాస్తవ్యులు కొంతమంది గృహనిర్మాణకారకు ఇనుము, సిమెంటు కావాలని కంట్రోలరుకు దరఖాస్తులు పెట్టుకొని సరుకులు తెప్పించి వాటిని, చీకటి బజారులో అమ్మినటుల తెలిసి, బ్లాకుమార్కెటు సి. ఐ. డి. పోలీసువారు విచారణ చెయ్యగా దరఖాస్తుల ప్రకారం గృహములు నిర్మించబడక వచ్చిన సరుకులు చీకటి బజారులో అమ్మకం చెయ్యబడినాయని తేలినదనీ, తెలియవచ్చింది. ఈసంవర్ధంలో సి. ఐ. డి. పోలీసులు 4 గురిని అరెస్టుచేసి బందరుకోట సబుజైలులో రిమాండులో నుంచారనికూడ తెలియవచ్చింది.

జిల్లాబోర్డు ఎన్నికలు

బళ్ళారిజిల్లా ఫలితాలు

బళ్ళారి, సెప్టెంబరు 14 : బళ్ళారి జిల్లాబోర్డుకు గల 49 స్థానములలో 22 స్థానములకు పోటీ లేకనే అభ్యర్థులు ఎన్నిక అయిరి. పోటీ జరిగినవాటిలో 17 ఫిర్కాలలో నిర్వీరు 22 స్థానాలకు ఈదిగువ వారు ఎన్నిక అయిరి:

ఆదోని-సా. స్థా. వై. ఈరప్ప (స్వ), శ్రీ. స్థా. రామలింగమ్మ (కాం.), ఎమ్మిగనూరు - హనుమంతరెడ్డి (కాం.), నందవరం-కె. సి. తిమ్మారెడ్డి (కాం.), కుంబళం-శంకర రెడ్డి (కాం.), కోడ్లి-సత్యనారాయణరాజు (స్వ.), కూడ్లిగి-శంకరంగారెడ్డి (స్వ.), ఆలూరు-కేశవరెడ్డి (స్వ.), పాదనహళ్ళూరు సా. స్థా. పురుషోత్తమరెడ్డి (కాం.), హ. స్థా. మల్లయ్య (కాం.), హరపనహళ్ళి-పి. వీరనగౌడు (స్వ.), చిప్పగిరి- సా. స్థా. అన్నయ్య (స్వ.), రి. స్థా. రాఘవరెడ్డి (స్వ.), శిరిగుప్ప- దొడ్డివగౌడు మయగౌడు (స్వ.) రాయదుర్గం- సిద్ధనగౌడు పటేల్ (స్వ.) రాకట్ల- సా. స్థా. పయ్యావుల కేశన్న చౌదరి (స్వ.), హ. స్థా. హొన్నూరప్ప (కాం.), హిరేహళ్ళ-సెప్రనాగప్ప (స్వ.) హోసపేట-యం. మరిస్వామయ్య (స్వ.), తోరణగల్లు-శంకరప్ప (స్వ), కుడ్లిగి-ఆర్. పంపన్న (స్వ.)

కడప

కడప, సెప్టెంబరు 14: ఇంతవరకూ తెలిసినదాన్నిబట్టి కడప జిల్లాబోర్డు 52 స్థానాలలో 34 కాంగ్రెసుకు భించినవి కొత్తగా ఈదిగువ ఫిర్కాల ఫలితములు తెలిసినవి : జమ్మలమడుగు- నా. స్థా. కె. రామయ్య (కాం), శ్రీ. స్థా. కె. రామసుబ్బమ్మ (కాం), ముద్దనూరు జి. నారాయణరెడ్డి (స్వ), ఒంటిమిట్ట- ము. స్థా. అబ్దుల్ ఖాదర్ (కాం), బద్వేలిలోగెల్చిన కాం. అభ్యర్థి పేరు జి. రాఘవరాజు.

సభలు, పూరేగింపుల నిషేధము

ఒంగోలు, సెప్టెంబరు 13: ఈ తాలూకాలోని 20 గ్రామాలలో యీరోజు మొదలు 15 రోజులవరకు పూరేగింపులు, సభలు నిషేధించుచూ తెనాలి డి. ఐ. ఎస్. పి. పోలీసు చట్టం 30-వ నిబంధన ప్రకారం వుత్తర్వు చేసిరి. యీ 19 న జరుగనున్న జిల్లాబోర్డు ఎన్నికల సందర్భమున శాంతిభద్రతలు కాపాడుటకై ఈ వుత్తర్వులు జారీచేయబడినవి.

మంగళగిరిలో 144 వ సెక్షన్

మంగళగిరి, సెప్టెంబరు 13: ఈ నియోజకవర్గ ఎన్నికల సందర్భమున పోలింగు స్టేషనులుగల గ్రామాలలో సభలు, పూరేగింపులు జరుపుట, కర్రలు తీసుకొనితిరుగుట, ఐదుగురికంటె హెచ్చుమంది చేరుటను 144 శెక్షనుక్రింద నిషేధించుచూ స్థానిక సబ్‌మాజిస్ట్రేటు ఉత్తర్వులుచేసిరి.

(స్వ. వి.)

కృష్ణా జిల్లా

మచిలీపట్నం, సెప్టెంబరు 14: కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలు నేడు జరిగినవి. జిల్లా కలెక్టరు పి. త్రోంబీగారు చాలా పోలింగు స్టేషన్లకు వెళ్ళిచూసిరి. ఓటింగు విరివిగా జరిగెనని, అంతా శాంతముగనే గడచినదని తెలిసినది. ఒక్క చల్లపల్లిలో మాత్రం చిన్న సంఘర్షణ జరిగినట్లు తెలిసినది.

వుయ్యూరు ఫిర్కాలో పోటీ తీవ్రముగా నున్నట్లు 'ఆంధ్రపత్రిక' నిజయవాడ విలేకరి వ్రాసెను. ఈ ఫిర్కాలో కాంగ్రెసు తరఫున పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కాకాని వెంకటరత్నం, స్వతంత్రంగా వడ్డె శోభనాద్రిగార్లు ఎన్నికకు నిలబడినారు. ఇద్దరూ ప్రముఖులే. ఇక్కడ గెలిచినవారి జిల్లాబోర్డు అధ్యక్షులయ్యెదరనికూడా అనుకొనుచున్నారు. ఈ ఫిర్కాలో 3 వేలమంది ఓటర్లున్నారు. కాంగ్రెసు వ్యతిరేక శక్తులన్నీ ఇక్కడ కేంద్రీకృతమైనవేస్తున్నవంటున్నారు. ఏమైనా కాంగ్రెస్ అభ్యర్థి గెలవగలడని పలువురు భావిస్తున్నారు. గలభ్రాంతీమీ జరుగకుండా పోలీసు బందోబస్తు బాగాచేశారు. స్పెషల్ డి. వై. ఎస్. పి. పనియప్పన్‌ను ప్రత్యేకంగా ఇక్కడ ఉంచారు.

నెల్లూరు జిల్లా

నెల్లూరు, సెప్టెంబరు 14 : నెల్లూరు జిల్లాబోర్డు 52 స్థానములలో 24 స్థానములకు 22 మంది కాంగ్రెసువారు ఇద్దరు స్వతంత్రులు పోటీలేకనే ఎన్నికఅయిరి. నేడు మిగత స్థానములకు ఎన్నికలు జరుపుచున్నవి.

జిల్లాబోర్డు సభ్యుల గౌరవార్థం విందు

నగరి, సెప్టెంబరు 13: స్థానికబోర్డు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులసంఘం వారు, యీ ఫిర్కానుండి జిల్లాబోర్డుకు ఎన్నికఅయిన కె.ఆర్. కుమారస్వామిశెట్టి వి. జానికమ్మగార్ల గౌరవార్థం నిన్న ఒక విందుచేసిరి.

విందు అనంతరం వి. రామయోగిగారి అధ్యక్షతను జరిగినసభలో ప్రముఖ నాయకులు గారు ఉపాధ్యాయుల మనస్థితిని వివరించి, వీరివిషయంలో బోర్డు సభ్యులు కొంత శ్రద్ధ వుచ్చుకొని వీరి యిక్కట్లను బాపవలెనని కోరిరి. పి. గోపాలయ్యగారు ఈ గ్రామంనుండి ఇద్దరు జిల్లాబోర్డుకు ఎన్నికఅగుట గ్రామానికే ఒక ప్రత్యేకగౌరవమని, వీరిరువురు పోటీలేకుండి ఎన్నికకుటవల్ల నగరిలో కాంగ్రెసు సంస్థమైగల భక్తివిశ్వాసములు వెల్లడి అగుచున్నవని వీరు ఈ పాఠశాల భవన నిర్మాణానికి నిధిని సేకరించి దీనినిఉన్నత పాఠశాలగా మార్చించినవారని నుడివిరి. పి. టి. రామచంద్ర నాయినింగారు మాట్లాడుచూ, ఈసభ్యులిరువురూ యీ గ్రామంలో ఒక ఉన్నత వైద్యశాలను నిర్మించి ప్రజలకు తోడ్పడుదురని ఆశించెద మనిరి. జవుళి గోవిందస్వామి మొదలి పి. వీ. జయరాములు నాయుడుగార్లు కుమారస్వామిశెట్టిగారు కాంగ్రెసులో వుండికేనేవి నేనను కొనియాడిరి.

తర్వాత కుమారస్వామిశెట్టిగారు మాట్లాడుచు ఉపాధ్యాయులసంఘం తమను గౌరవించినందుకు కృతజ్ఞత తెల్పి, అనవసర ప్రసంగాలు చేయకుండుట తమ స్వభావమనీ, అయినా ఈ ఎన్నికలలో గెల్చుట ప్రజలకు తమయెడలగల అభిమానమును చాటుచున్నదనిరి. యిప్పుడు గౌరవించి, విందుపెట్టి కొన్ని కోరికలు కోరారు. వాటినన్నిటిని నెరవేరస్తారని హామీ నివ్వజాలము. ఏతే ఒక్కమేలైన చేయగలనని నా నమ్మకం. ఇప్పుడు నన్ను ఏ గౌరవాన్నిబట్టి లాలూమాల వేసి గౌరవించారో, దానిని దృష్టియందుపెట్టుకొని ప్రవర్తించగలను. మీరుకూడ మాకు అన్ని విధాల సాయపడుగురని ఆశిస్తూన్నాను అనిరి.

జానికమ్మగారుకూడ చేతనైనంతవరకు సేవచేయుటే లక్ష్యమనిరి.

రామయోగిగారి అభినందనల అనంతరం జాతీయ గీతాలాపనంతో సభముగిసెను.

జమీందారీలకు నష్ట పరిహారం

మదరాసు, సెప్టెంబర్ 15: జమీందారులు తమకివ్వవలసిన నష్టపరిహారము గూర్చి, ఏకో ఒక ఒడంబడిక కుదుర్చుకొని ఒకేసారి యిమ్మని కోరియుండిరనియు, అట్లుచేయ వీలులేదుగాని, ముందుగ కొంత అడ్వాన్సు ఇచ్చుటగూర్చి ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారని, ప్రధానమంత్రి కుమారస్వామిరాజాగారు నేడు పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు తెల్పిరి.

"ప్రస్తుతం చట్టంప్రకారం లీసానాకొంత భృతియిచ్చుటకుమాత్రం అవకాశం గలదు. అట్లుగాక, నష్టపరిహారమొత్తంలో కొంతభాగం అడ్వాన్సుగా యిపుడివ్వాలంటే, ముందుగా ఆ మొత్తం ఎంతో నిర్ణయించవలసియున్నది. అందుండి అడ్వాన్సుయిచ్చినచో ఆమేరకు సాలినా భృతితగ్గించవలసియుండును. చివరికిచ్చే మొత్తంకుండికూడ యీ అడ్వాన్సు మినహాయించవలసియుండును. దీనంతకు చట్టం మార్పు చేయవలసియుండును. ఈ విషయంగా ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు" అని ప్రధాని చెప్పెను.

"తిరిగి ఎన్నికలలో ఎట్టి పార్టీ విజయమొంది ఎట్టి ప్రభుత్వం రాగలదో అను భయంతో జమీందారులు తోందరపడుచున్నారు కాని, వారు కోరినప్రకారం చేయుటకు చాల ప్రతిబంధకాలున్నాయి. వారు ఒడంబడిక చేసుకొని 80% వంతే ఒక్కసారిగా యిచ్చేయుమంటారు. కాని వారితో ఒడంబడిక చేసుకోవడం ఎట్లు, వారికెందరు వారసులు అప్పులవారులు గలరో?" అని ప్రధాని నుడివెను.

"తిరిగి ఎన్నికలలో ఎట్టి పార్టీ విజయమొంది ఎట్టి ప్రభుత్వం రాగలదో అను భయంతో జమీందారులు తోందరపడుచున్నారు కాని, వారు కోరినప్రకారం చేయుటకు చాల ప్రతిబంధకాలున్నాయి. వారు ఒడంబడిక చేసుకొని 80% వంతే ఒక్కసారిగా యిచ్చేయుమంటారు. కాని వారితో ఒడంబడిక చేసుకోవడం ఎట్లు, వారికెందరు వారసులు అప్పులవారులు గలరో?" అని ప్రధాని నుడివెను.

మద్యపానంకిందశిక్షలు

నిడదవోలు

నిడదవోలు, సెప్టెంబర్ 12: స్థానిక పోలీసు సబిన్‌స్పెక్టరు పి. సముద్రిన్ సాహెబ్‌గారు, ఆరేపల్లి చంద్రయ్య అనువానివద్ద 100 పౌ. సారాయిపట్టుకొని కొవ్వూరు మేజస్ట్రేటుగారివద్ద దాఖలు చేశారు. మేజస్ట్రేటుగారు అతనికి నూరు రూపాలు కఠినశిక్ష విధించారు.

గండికోట సత్యనారాయణ అనువానికి త్రాగిన నేరానికి రు 50 లు జరిమానా విధించబడెను.

శ్రీ వెంకటేశ్వర కళాశాల ఆంధ్రసారస్వత సంఘం

తిరుపతి, సెప్టెంబరు 11 : శ్రీ వెంకటేశ్వర కళాశాల ఆంధ్ర సారస్వతసంఘ ప్రారంభోత్సవము జె. చెన్నారెడ్డిగారి అధ్యక్షతన మొన్న జరిగినది. విద్వాన్ బ్రాతిలపట్టు శ్రీరాములురెడ్డిగారు ప్రసంగిస్తూ, విద్యార్థులు ఎటువంటి అతివాదులకైగాని, పార్టీలకుగాని లోబడిపోరాదనీ, విద్యతోబాటు లోకజ్ఞానమును సంపాదించుకొంటూ, దేశపరిస్థితులను బాగు కార్యక్రమాలలో శ్రద్ధ తీసుకొంటుండవలెననీ అన్నారు. సిద్ధరామిరెడ్డిగారి వందనములతో కార్యక్రమం ముగిసింది.

మూర్తి నాయుడుగారు ఉపాధ్యాయుల మనస్థితిని వివరించి, వీరివిషయంలో బోర్డు సభ్యులు కొంత శ్రద్ధ వుచ్చుకొని వీరి యిక్కట్లను బాపవలెనని కోరిరి. పి. గోపాలయ్యగారు ఈ గ్రామంనుండి ఇద్దరు జిల్లాబోర్డుకు ఎన్నికఅగుట గ్రామానికే ఒక ప్రత్యేకగౌరవమని, వీరిరువురు పోటీలేకుండి ఎన్నికకుటవల్ల నగరిలో కాంగ్రెసు సంస్థమైగల భక్తివిశ్వాసములు వెల్లడి అగుచున్నవని వీరు ఈ పాఠశాల భవన నిర్మాణానికి నిధిని సేకరించి దీనినిఉన్నత పాఠశాలగా మార్పించినవారని నుడివిరి. పి. టి. రామచంద్ర నాయినింగారు మాట్లాడుచూ, ఈసభ్యులిరువురూ యీ గ్రామంలో ఒక ఉన్నత వైద్యశాలను నిర్మించి ప్రజలకు తోడ్పడుదురని ఆశించెద మనిరి. జవుళి గోవిందస్వామి మొదలి పి. వీ. జయరాములు నాయుడుగార్లు కుమారస్వామిశెట్టిగారు కాంగ్రెసులో వుండికేనేవి నేనను కొనియాడిరి.

తర్వాత కుమారస్వామిశెట్టిగారు మాట్లాడుచు ఉపాధ్యాయులసంఘం తమను గౌరవించినందుకు కృతజ్ఞత తెల్పి, అనవసర ప్రసంగాలు చేయకుండుట తమ స్వభావమనీ, అయినా ఈ ఎన్నికలలో గెల్చుట ప్రజలకు తమయెడలగల అభిమానమును చాటుచున్నదనిరి. యిప్పుడు గౌరవించి, విందుపెట్టి కొన్ని కోరికలు కోరారు. వాటినన్నిటిని నెరవేరస్తారని హామీ నివ్వజాలము. ఏతే ఒక్కమేలైన చేయగలనని నా నమ్మకం. ఇప్పుడు నన్ను ఏ గౌరవాన్నిబట్టి లాలూమాల వేసి గౌరవించారో, దానిని దృష్టియందుపెట్టుకొని ప్రవర్తించగలను. మీరుకూడ మాకు అన్ని విధాల సాయపడుగురని ఆశిస్తూన్నాను అనిరి.

జానికమ్మగారుకూడ చేతనైనంతవరకు సేవచేయుటే లక్ష్యమనిరి.

రామయోగిగారి అభినందనల అనంతరం జాతీయ గీతాలాపనంతో సభముగిసెను.

అమెరికాలో గాంధీజీ స్మారక భవనం

సెనేటు ఆమోదం

వాషింగ్టన్, సెప్టెంబర్ 14: అమెరికా సెనేటు ఈ వేళవాషింగ్టన్‌లో మహాత్మాగాంధీకి స్మారక భవనం కట్టించాలని తీర్మానించింది. అయితేళ్ళలోపుగా మహాత్మాగాంధీ స్మారక భవన నిర్మాణం పూర్తి చెయ్యాలనీ, దానిలో అమెరికా ప్రభుత్వ భవనం వినియోగించరాదనీ తీర్మానించబడింది.

పై తీర్మానం ఇంతకుపూర్వమే ప్రజాప్రతినిధిసభ అంగీకారంపొందింది. ఇంకదీనిమీద ట్రూమన్ సంతకం చెయ్యడం ఒక్కటే తరవాయి. దానితో ఇది చట్టం అవుతుంది. ఈ చట్టం ప్రకారం ఇండియా లీగ్ కాని, మరి

తక్కరు బాబా 80 వ జన్మదినోత్సవం

జనేమ్రా పటేలు ప్రభృతుల విజ్ఞప్తి

ఢిల్లీ, సెప్టెంబరు 15: అఖిల భారత హరిజన సేవాసంఘమునకు అధ్యక్షులైన తక్కరుబాబా అని పిలువబడు ఏ. వి. ఠాకరుగారి 80 వ జన్మదినోత్సవమును నవంబరు 29 తేదీని జరుపవలసి యున్నది. ఇందును గురించి పండిట్ జవహర్‌లాలు నెహ్రూగారు సర్దారు వల్లభాయి పటేలుగారు డా॥ రాజేంద్ర ప్రసాదుగారు మున్నగు 40 మంది పందకములచేసి యీ క్రిందిరీతిగా ఒక విజ్ఞాపన చేసిరి.

నవంబరు 29 తేదీని తక్కరుబాబాకు 80 సంవత్సరములు నిండును. ఆయన నేడు భారత దేశమునకు పితామహుడై యున్నాడు. అంత వృద్ధుడయ్యును అనేక ఉద్యమములలో విధివిరామం లేకుండా పాటుపడుచునే యున్నాడు. బాబాతో సరిసమానంగా తానుకూడా దీర్ఘకాలసేవ చేయ గోరుచున్నానని గాంధీజీ ఒకప్యాయము పల్కియుండెను. సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీలో శ్రీ శ్రీనివాస శాస్త్రిగారితో కలిసి ఠాకరు బాపాగారు కూడా పనిచేసిరి. మానవ సౌజన్యానురాగములు ఠాకరుబాబా యందు పూర్తి భవించి యున్నవని శ్రీనివాస శాస్త్రిగారు పల్కియుండిరి. అమానివారణ సేవలోగాని, భిల్లులకు సేవచేయుట యందును, హరిజన సేవయందును కస్తూరిబా స్మారక నిధియందును దిక్కులేని దీన జనులనందరిని సేవచేయుట యందును ఆయన నిరంతర సేవ చేయుచునే యున్నాడు, అటువంటిమహాపురుషుని గౌరవించుటలో దేశమంతయును కీర్తి గడించవలెను.

భారతదేశానికి ధక్కర్ బాపా చేసిన బహుముఖమైన సేవను ప్రశంసిస్తూ, జన్మదినోత్సవ సందర్భాన అభినందన గ్రంథం ఒకటి ప్రచురించడానికి నిశ్చయించడం అయినది. ఈ మహాపురుషుని యొక్క జీవితచరిత్రకు సంబంధించిన ఛాయాచిత్రాలు, వ్యాసాలు, ఆయన వాక్రక్షించిన నిర్మాణాత్మక కార్యకలాపాలు గురించిన సమీక్షలు ఈ గ్రంథంలో సమగ్రంగా ప్రచురించబడతవి. అఖిలభారత కుష్టసమితి కార్యనిర్వాహకుడైన టి. ఎస్. జగదీశన్, కస్తూర్బా గాంధి స్మారకనిధి కార్యకర్త అయిన శ్యామలాల్ గారలు ఈ గ్రంథమునకు సంపాదకత్వం వహింతురు. పుస్తక ప్రచురణకింద 25 వేల రూ. అవుతుందని అంచనా వేయబడింది. ధక్కర్ బాపాకు దేశంలో జ్ఞాతంగాను అజ్ఞాతంగాను ఉన్న శిష్యవర్గం ఈ ధనం సేకరించి ఇస్తుంది.

ఈ శుభ దినం కూడు భాగతదేశీయులందరు ధక్కర్ బాపా ఆయురారోగ్యాభివృద్ధికై భగవంతుని ప్రార్థించవలెనని కోరుతున్నాము. "ఈ విజ్ఞప్తి పత్రంమీద పండిత నెహ్రూ, పటేలు, పట్టాభి సీతారామయ్య ప్రభృతులు సంతకములు చేసిరి

వనపర్తి సంస్థానం మిలిటరీ ప్రభుత్వ వశం

(1 వ పేజీ తరువాయి)

సంస్థానము అన్ని ఆపదలను ఎదుర్కొని నిలువగలిగెను. విజయనగర రాజులతోను, తరువాత మొగల్ పాలకులతోను, తరువాత వారి వారసులగు హైదరాబాదు ఆసఫ్ జాహీ నవాబులతోను మాకు సంబంధముండెను. ఈ కాలములో బలదర్పితులైన వారి యెదుట మేమెన్నడూ మోకరించి యుండలేదను విషయమును గర్వముతో, సంతోషముతో స్మరించుచున్నాను. స్వయముగా మాకు సంబంధించినంతవరకు చరిత్రయందలి ఈ అధ్యాయము అంతమగుచున్నది.

నేను యిదివరకే చెప్పినట్లు నా మనస్సులో మిశ్రభావ సంఘట్టన యేర్పడినది. నా సంస్థానము ప్రభుత్వవశ మగుటవల్ల ప్రజా పరిపాలన యేర్పడనుండుటచే నాకు సంతోషము కలుగుచున్నది. ఈ పరిపాలనము ప్రజలకొరకై పదిగాగూడ నుండునని ఆశించుచున్నాను. ఇదివరలో సంస్థానపరిపాలనము ప్రజల యోగక్షేమమునకే జరుపబడినప్పటికి ఈ నాటి ప్రజాస్వతంత్రసిద్ధాంతముల ననుసరించి జరుగలేదని చెప్పవలెను. ఈ సంస్థాన పాలకులు గత 440 సంవత్సరములనుండి ప్రజల యోగక్షేమమునకై చేసిన కృషిని యిప్పుడు ఏకరువు పెట్టుట అనవసరము. సంస్థానమునందలి ఇరిగేషను ప్రాజెక్టులు, బావులు, రోడ్లు, విశ్రాంతి గృహములు, పాఠశాలలు సంస్థాన పాలకుల ప్రజాహిత చింతను వెన్నోళ్ళ చాటుచున్నవి. నేడు పరిపాలనమును నాచేతినుండి స్వీకరించుచున్నవారు నా ప్రజల యోగక్షేమమును ప్రధానముగా పెంచెదరని నేను ఆశించుచున్నాను. చిరకాలమునుండి నాప్రజలు ఉన్నత పరిపాలనా ప్రమాణములకు, బాధ్యతలకు, సాంఘిక సేవకు అలవాటుపడియున్నారు. ఈ ప్రయాణములను నూతన పాలకులు నిల్వజాలెదరని ఆశించుచున్నాను. సంస్థానములో నేను అనేక అభ్యుదయ దాయకములగు స్కీములను ప్రారంభించి యుంటిని. గాంధి మహాత్ముని మార్గ దర్శకత్వమునకు, హైదరాబాదు ప్రధాన మంత్రిగా నుండిన సర్ మీర్జా ఇస్మాయేల్ సహాయ సంపత్తితోను, మేము గ్రామపంచాయతీల స్కీములను, ప్రజా ప్రతినిధులతో కూడు కొన్న సలహా సంఘ మేర్పరచు స్కీములు తయారు చేసి యుంటిమి 1947 సం॥ జూన్ మాసములో పంచాయత్ స్కీము అమలులోనికి వచ్చెను. కాని అప్పటి హైదరాబాదు ప్రభుత్వమువారి అయిష్టతవల్ల ప్రజాప్రతినిధులతో కూడిన సలహాసంఘపథకమును పూర్తిగా అమలు చేయ వీలులేకపోయెను. వికేంద్రీకృతమగు ప్రజాసత్తాత్మకభావమును ప్రవేశపెట్టనందులకు అప్పటి హైదరాబాదు ప్రభుత్వమువారు సంస్థానపాలకులను, సంస్థాన ప్రజలను యెట్టి కష్టముల పాలొనరించిరో అందరికి తెలిసియే యున్నది. ఈ గ్రామ పంచాయతీలు ప్రజలకు చాలా మేలు చేసినవి. ఈ పంచాయతీలను ముందుకూడ సాగించెదరని ఆశించుచున్నాను."

రాజాగారు సంస్థానోద్యోగుల నుద్దేశించి ప్రాతపద్ధతి ఎంత ప్రజాక్షేమకరమైనప్పటికి మారిన పరిస్థితులలో దానిని సాగింప వీలులేదను విషయమును గ్రహింపవలెనని కోరిరి. ఈ మార్పు ఉత్తరోత్తర ప్రజాక్షేమకరముగా నుండక తప్పదనిరి.

భారత నాయకులకు కృతజ్ఞత

శాంతియుతమును, క్రమబద్ధమునైన మార్గములద్వారా భూస్వామ్యపద్ధతిని నెలకొల్పుచున్న పండితజవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేలువంటి భారత మహానాయకులకు మహారాజుగారు కృతజ్ఞతా పూర్వక వందనములు గావించిరి. సంస్థానము శాంతి భద్రతలను నెలకొల్పి కీర్తిగాంచిన మేజర్ జనరల్ చౌదరిని రాజాగారు ప్రస్తుతించి యిట్లనిరి. "ఇంతవరకు నేను ఈ సంస్థానమునకు ధర్మకర్తగానుండినా ధర్మకర్తృత్వ బాధ్యతను కక్షిపంచవలేక నిర్వర్తించియుంటిని. ఇప్పుడు నా ప్రజల యోగక్షేమమును, నా సంస్థాన పరిపాలనమును మీహస్తగతము గావించుచున్నాను. బహుశః ఇదియే నేను అధికార పూర్వకముగా, ఈ సంస్థానాధీశుని హోదాలో నిర్వర్తించు ఆఖరు కార్యమై యున్నది. కనుక నూతన పరిపాలకులతో యావచ్ఛక్తులసహకరింపవలెనని నా ప్రజలను కోరుచున్నాను. నేను సంస్థాన ప్రజలకు సేవ చేయుటలో తెలివితేటలతో న్యాయబుద్ధితో, నిరుపమానమగు రాజభక్తితో తోడ్పడిన సంస్థానోద్యోగులందరికి హృదయ పూర్వకముగా వందనములర్పించుచున్నాను, ఇకమీదట వారు హైదరాబాదు ప్రభుత్వముక్రింద పని చెసెదరు. హైదరాబాదు ప్రభుత్వమునకు బాధ్యత వహించెదరు. మీతో చాలా భాగము ప్రభుత్వోద్యోగ లగుదురని ఆశించుచున్నాను. నూతన పాలకులకు, నాసంస్థాన ప్రజలకు సర్వసుభములు కలుగుగాక యని కోరుచున్నాను" అని రాజాగారు చెప్పి మిలిటరీ గవర్నరును పుష్పమాలాలంకృతినిగావేసి తనఖజానా తాళపుచేవులను, రాజముద్రలను ఆయనకు అప్పజెప్పెను.

ఇంకా మూడు జాగీర్లు ప్రభుత్వవశము

హైదరాబాదు, సెప్టెంబరు15: జాగీర్ పరిపాలకుడగు శ్రీ లక్ష్మీనారాయణగుప్తా గారు నేను మూడు పైగాలను అనగా చిన్న జాగీర్లను వశపరుచుకొనుటతో హైదరాబాదు సంస్థానచరిత్రలో ఒక ఘట్టము ముగిసి నూతన ఘట్టము ప్రారంభమగుచున్నది. ఈ జాగీర్ల పేర్లు అజ్మన్‌జాళ, వయరుపకుంభట్ జహీర్. వీని మొత్తం ఆదాయము ఒక కోటి 20 లక్షల రూపాయలు. జనాభా 8 లక్షలు. జాగీర్దారులు గుప్తాగారికి స్వాగత మొసంగిరి. గుప్తాగారు సమాధాన మొసంగుచు జాగీరుల పరిపాలనమును ప్రభుత్వమునకు మార్చు విధానమును గూర్చి వివరించిరి. ఒక సంవత్సరములోపుగా జాగీర్ల పరిపాలనము ప్రభుత్వమునకు మార్చగలుగుట పైగాల ప్రజల క్షేమమును పెంపొందించు మహాత్కార్యమని గుప్తాగా రనిరి. జాగీర్ నియమనిబంధనలకు లోబడి జాగీర్దారుల హక్కులన్నియు రక్షింపబడునని అభయమిచ్చిరి. జాగీర్దారులు, వారి అధికారులు తనకు సంపూర్ణముగా తోడ్పడెదరని గుప్తాగారు ఆశించిరి.

సుప్రీంకోర్టు అధికారాలు

అంబేద్కర్ ప్రతిపాదనకు పరిషత్ ఆమోదం

ఢిల్లీ, సెప్టెంబరు 15: నేడు రాజ్యాంగ పరిషత్తు సమావేశము కాగానే రాజ్యాంగచట్టములో 112-(బి) నిబంధన నొకదానిని పొందుపరచవలెనని కోరుచు ఒక సవరణ తీర్మానమును డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిరి. "ఈ అధ్యాయంలో చెప్పబడిన విచారణాధికారాలు గాక, ఈ రాజ్యాంగచట్టము అమలులోనికి రాకపూర్వము ఏ వ్యవహార విషయములలో సచివసమేతుడైన ఆంగ్ల సార్వభౌముడు విచారణాధికారమును కలిగియుండెనో అట్టి వ్యవహార విషయములందుకూడా (ఇండియా పార్లమెంటు అన్యథా శాసించినన్ తప్ప) సుప్రీము కోర్టు విచారణాధికారమును కలిగియుండి గలదు" అని యీ 112-(బి) నిబంధనలో కలదు. ఈ కొత్త నిబంధనయొక్క ఆవశ్యకతను వివరించుచు డా॥ అంబేద్కరుగారు ఇట్లు చెప్పిరి. ఫ్రీవీ కవున్సిలయొక్క తీర్పు నుబట్టి, ఇంకంటాక్సునుగూర్చిన తగాదా వ్యవహారంగాని ప్రభుత్వావసరముల కైవసపరచుకొనిన ఆస్తినిగూర్చిన వ్యవహారములోగాని ఫ్రీవీ కౌన్సిలుకు అప్పీలుచేయ వీలులేదు. కాని యిదికూడా సివిలు తగాదాలే. యిట్టి వ్యవహార వివాదములను ఫ్రీవీ కౌన్సిలు ఇదివరలో విచారణ చేయవగిన వ్యవహారములుగా లేవు. ఫ్రీవీ కౌన్సిలుకు గల విచారణాధికారములు సుప్రీంకోర్టుకు సంక్రమించినవి. కాని పై కెత్తిన వివాదములు కూడా సుప్రీంకోర్టులో విచారణ చేయబడదగిన అంశములై యుండవలెను. అందుకొరకై యీ క్రొత్త నిబంధనను యీ రాజ్యాంగచట్టంలో పొందుపరచడమైనది.

కాళూర్దాసుభార్గవాగారు ఒక సవరణ ప్రతిపాదించిరి. ఫ్రీవీకౌన్సిలు ఇదివరలో రివాజుగా విచారణచేసి తద్వారా విచారణాధికారమును కలిగియుండిన వ్యవహారములందుకూడా సుప్రీంకోర్టు అధికారమును కలిగియుండవలెనని యీ సవరణను భార్గవాగారు ప్రతిపాదించిరి.

ప్రొఫెసరు సక్సేనాగారు మరొక సవరణను ప్రతిపాదించిరి. సైనిక న్యాయవిచారణ సభవారిచే మరణశిక్షలు విధింపబడిన కేసులకు సంబంధించిన అప్పీళ్లలో కూడా సుప్రీముకోర్టుకు విచారణాధికార ముండవలెను అని యీ సవరణ ఉద్దేశము నకీరుద్దీనుగారు అంబేద్కరుగారి సవరణ నిబంధనలోని కొన్ని పదములకుమాత్రము మార్పుచేయవలెనని కోరుచు ఒక సవరణ తీర్మానమును ప్రతిపాదించెను.

డా॥ అంబేద్కరుగారు వాద ప్రతివాదములకు ప్రత్యుత్తర మొసంగుచు యిట్లు చెప్పిరి. డా॥ భార్గవాగారి సవరణ అనవసరము, సుప్రీముకోర్టులోయొక్క విచారణాధికారములను పెంపుచేయుటయే యీ సవరణ నిబంధనయొక్క ఉద్దేశమైయున్నది. కాని భార్గవాగారి సవరణ కొన్ని రివాజులకు మాత్రమే వర్తించుచున్నది.

ప్రొఫెసరు సక్సేనాగారి సవరణ కూడా అనవసరము. ఉత్తరోత్తర ఇండియా పార్లమెంటు భారతసైనిక శాసనమును సవరించవచ్చును. సైనిక శాఖవారి న్యాయసభలో మరణదండన విధింపబడిన వారివిషయంలో సుప్రీముకోర్టుకు అప్పీలు చేయవచ్చునని శాసించవచ్చును కనుక సక్సేనాగారి సవరణ అనవసరము.

నకీరుద్దీను అహమ్మదుగారి సవరణ అనవసరమా అనవసరమా రచనాకమిటీ ఆలోచించగలదు.

సవరణ లన్నియు ఉపసంహరించుకోబడెను. డా॥ అంబేద్కరుగారు ప్రతిపాదించిన 112-(బి) సవరణ నిబంధన ఆమోదింపబడెను.

హేగ్ సమావేశం

(1-వ పేజీతరువాయి)

కారం సాధించడానికి ప్రయత్నించేస్తారు. ప్రతినిధులు హాలెండుకు సోమవారంనాడు తిరిగివస్తారు. సెదర్లాండ్సు — ఇండోనీషియా సమితి స్వరూపం ఎలా ఉండాలి? ఇండోనీషియాలో సెదర్లాండ్సు వ్రాసుకొనే ఆర్థిక ఒడంబడిక ఏవిధంగా ఉండాలి? అను ఈ రెండు ప్రధానాంశాలమీద దచ్చివారికి, రిపబ్లికన్లకు సమాధానంఇంకా పడరాలేదు. సమితి రాజ్యాంగములో ఎదీ విడిచిపెట్టకుండా ప్రతి చిన్న విషయం వీలైనంత నిష్కర్షగా వ్రాసుకోవాలని దచ్చివారూ, ఉభయులకు సంబంధించిన విషయాలలో పరస్పరం సంప్రదింపులు జరుపుకొని కలిసి కట్టుగా వ్యవహరించడం అవుతుందని చెబుతూ స్థూలంగా ఒకటి రెండు మరకులు వ్రాసుకుంటే చాలునని రిపబ్లికన్లు వాదించుచున్నారు. అలాగే ఆర్థిక ఒడంబడిక విషయంలో కూడా వివాదం జరగుతుంది. దచ్చివారు ఇండోనీషియా ఆర్థిక వ్యవహారములమీద పర్యవేక్షణాధికారం కావాలని కోరుతున్నారు. ఇది పనేమీ సాధ్యపడదనీ, ఈ విషయంలో తాము పట్టు పడలించేది లేదనీ, డా॥ కుమర్తో ఈ వేళ ఖండితంగా చెప్పారు. ఋణ పరిష్కారం, వికేంద్రీకరణతో వాణిజ్య ఒడంబడికలు అన్న అంశాలుకూడా వివాదాస్పదంగానే ఉన్నవిగాని అంతా కొరకరాని కొయ్యలుగా పరిణమించే అవకాశం లేదు

ప్రోటే డచ్చి సైన్యాల ఉపసంహరణ ఎప్పుడు ప్రారంభించి ఎప్పటిలోగా ముగించాలి అన్నదికూడా ఇంకా తేలలేదు. డచ్చిసైన్యాలు నిష్క్రమించగానే వాటి స్థానం ఆక్రమించుకోడానికి ఇండోనీషియా సైన్యాలు సిద్ధంగా ఉండాలని ఉభయులు అంగీకరిస్తున్నారు. కాని ఇండోనీషియా సైన్యాల సామర్థ్యం విషయం ఇంకా నిర్ధారణకాలేదు. 1950 జనవరి 1 వ తేదీలోగా అధికారప్రధానం జరగాలి అన్న ప్రధానతను అంశంమీద మాత్రం ఎవ్వరికీ అభిప్రాయ భేదంలేదు. అయితే అనుకున్నవాటికి అధికారం స్వీకరించడం ఇండోనీషియనులకు సాధ్యపడుతుందా అన్నది వేరే విషయం. వివరాలన్నీ ముందుగా తేల్చుకోవాలని దచ్చివారు పట్టుపడుతూ ఉండడంవల్ల అనవసర కాలహరణం జరుగుతోంది. స్థూలంగా సూత్రాలు కొన్ని నిర్ణయించుకొని వివరాలను నిపుణుల కమిటీలకు వదలివేయవలెనని ఇండోనీషియనులు కోరుతున్నారు.

ఈసమావేశంలో సంయుక్తరాజ్య సమితి కమిషన్ ఇంతవరకు కేవలం పాత్రసూత్రంగానే అంటూ వచ్చింది. కమిషన్ ఇక త్వరలోనే ఇతోధికంగా జోక్యం కల్పించుకోవడం ప్రారంభించగలదనీ, అవసరమైతే రాజీ ప్రతిపాదనలను సూచించగలదనీ తెలియుచున్నది.

బెల్జియంలో రహస్య సమావేశం

హేగ్, సెప్టెంబరు 15: హేగ్ రౌండ్‌టేబిల్ సభ ప్రతినిధివర్గములు, యీవారంలో, బెల్జియంలో రహస్యముగా సమావేశ మయ్యెదరని - నేను రూఢిగా తెలియవచ్చినది. అయితే హేగ్ సభ వర్గములవారు యీ సమావేశము నిజమని గాని లేక కాదని గాని అనలేదు

ప్రతినిధివర్గ నాయకులు రేపు మధ్యాహ్నం కారులో బెల్జియంకు ప్రయాణమై వెళ్ళెదరట. ఆసలు యీ సమావేశమును బెల్జియం జరుపవలెనని సమితి ఇండోనీషియా కమిషన్‌లోని బెల్జియం ప్రతినిధి సూచించాడట.

రైమండ్ హేర్రిమన్స్ ప్రతినిధివర్గ నాయకులను రెండుమూడు రోజులు బెల్జియంలో గడుపవలసిందిగా ఆహ్వానించాడట.

కొత్త ఇండోనీషియన్ రాజ్యాంగ రచనకై ఏర్పాటుచేయబడిన రిపబ్లికన్-ఫెడరలిస్టు కమిటీ, రాజ్యాంగము పాయిదా రచన పూర్తి చేసినట్లు తెలుస్తున్నది. వివిధ దేశాల రాజ్యాంగ వ్యవస్థలను పరిశీలించి కమిటీ యీ ముసాయిదాను తయారుచేసింది. ఇది కేవలం స్థూలంగా విరచింపబడిన రాజ్యాంగమేనట. ఫెడరల్ రిపబ్లిక్ ప్రభుత్వ నిర్మాణానికి అవుపరమైనరీతిగా యిది తయారుచేయబడినది.

రాజ్యాంగ పరిషత్తులో చర్చ

(1-వ పేజీ తరువాయి)

అవకాశమిచ్చి యావజ్జీవ కైదీకి ఇవ్వకపోవడం అనుచితం.

విచారణలు శీఘ్రంగానూ, బహిరంగంగానూ జరగాలి. ఒకప్పుడు విచారణ లేకుండా నిర్బంధించడం దారుణంగా భావించబడేది. కాని నిర్బంధితుడికి న్యాయం జరగాలి. అభియోగం రుజువయే వరకు ప్రతి ముద్దాయి నేరం చేయనివాడే. నన్ను సూత్రం ప్రకారం విచారణ లేకుండా నిర్బంధించబడిన వాడు నేరం చేయనివాడే అతనికి కఠినశిక్ష విధించడమూ, అనవసర నిర్బంధాలు కల్పించడమూ తప్పు.

పోలీసులు చార్జి దాఖలు చేయడానికి 8 నెలలు అనవసరం. సాధారణంగా పోలీసులకు 15 రోజులు వ్యవధి ఉంటుంది. ఇటువంటి కేసులలో నెల ఇవ్వవచ్చు, పరిస్థితులను బట్టి 2 నెల లివ్వవచ్చు. నిర్బంధం గడువు పొడిగించాలంటే నిష్పాక్షిక న్యాయమూర్తివద్దనుంచి అనుమతి సంపాదించాలి. తన స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకొనే పౌరుడికి కారణం తెలుసుకొనే హక్కుండాలి. తనపై ఇవ్వబడిన సాక్ష్యంగురించి నిజంచెప్పే అవకాశం నిర్బంధితుడికి ఉండాలి.

ఏడాదికి మించి ఎవరూ నిర్బంధించబడరాదు. తరువాత నిర్బంధితుడిమీద పోలీసులు సాక్ష్యం సంపాదించలేకపోతే ఆ సాక్ష్యం వ్యర్థం.

నాజీరుద్దీను అహమ్మదు మూడు సవరణలు ప్రతిపాదించి అరెస్టయినవాడికి అరెస్టు కారణాలు తెలియజేయబడాలనీ, పీడితుడు పెట్టుకొనే అవకాశం ఇవ్వబడాలనీ, అవకాశాలు నిర్బంధితులకుకూడా వర్తించాలనీ అన్నారు

పూర్ణిమా బెర్జీ వాలుకు సవరణలు ప్రతిపాదిస్తూ, ఎరెస్టయినవానికి ఎరెస్టు కారణాలు 15 రోజులలోగా తెలుపబడాలనీ, నిర్బంధితులు పలహాబోర్డు ఎదుట స్వయంగా హాజరై తమకేసు పూర్తిగా విన్నవించుకునే అవకాశం ఉండాలనీ, ఎట్టి పరిస్థితులలోనూ నిర్బంధితులు (డిటెన్యూలు) ఆరునూసాలు మించి ఖైదు చేయబడరాదనీ, కుటుంబానికి చెందిన ఆర్జన పరుడు నిర్బంధంలో ఉంచబడితే కుటుంబ ఖర్చు లివ్వబడాలనీ అన్నారు.

డా. పంజాబరావు దేశముఖ్ రెండు సవరణలు ప్రతిపాదించారు. మొదటిది 111 ఆర్టికిలులోని 3 వ కాజీసు రద్దుచేస్తుంది. 1898 లో పరప్రభుత్వం తయారుచేసిన క్రిమినలు ప్రొసీజరకోడులోని నిబంధనలే రాజ్యాంగంలో ప్రవేశ పెట్టబడుతున్నవనీ ఈ నిబంధనలు "మనం" ప్రభుత్వంలోకి వచ్చేవరకూ పాటింపబడినవనీ, ప్రస్తుత పరిస్థితి చాలా హేయంగా ఉన్నదనీ చెబుతూ ఈయన బొంబాయి ఉదాహరణ చెప్పారు.

18 ఏళ్లు కాంగ్రెసుసేవజేసి, కాంగ్రెసు టిక్కెట్టుతో శాసన సభాసభ్యులైన ఇద్దరని బొంబాయి రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంలో ఉంచి. ఒకరిని 11 నెలల అనంతరం విడుదల చేసింది. ఆయనకు నిర్బంధ కారణం తెలుపలేదు. రెండవవాడింకా నిర్బంధంలోనే ఉన్నాడు. ఆయన శాసనసభలో ఆక్రమించిన స్థానంకూడా నిబంధనల ప్రకారం ఖాళీ అయింది. రాష్ట్రపరిపాలన ఈ విధంగా సాగితే ప్రాథమిక హక్కు వృథా.

ఎచ్. వి. కామత్ మూడు సవరణలు ప్రతిపాదిస్తూ, నిర్బంధానికి చెందిన ధర్మసూత్రాలను వివరించే కొత్త ఆర్టికలు నిష్కర్షగా జనమనీ, ఈ సూత్రాలను నిర్ణయించవలసినవి భావి పార్లమెంటనీ, పార్లమెంటులో నిష్పాక్షపాతంలేక ఈ సూత్రాలు రాజ్యాంగంలో పెడుతున్నారనీ, నిర్బంధితుడికి 7 రోజులలోగా నిర్బంధ కారణం తెలుపాలనీ, నిర్బంధితులు కారిరికంగానూ, మానసికంగానూ హింసకు గురికారాదనీ, పోలీసులు తమకు కక్ష ఉన్నవారిమీద దొంగకేసులు పెట్టడమూ, డిటెన్యూలను కొట్టి నానా హింసలూ పెట్టడమూ తన అనుభవంలోని విషయాలనీ, వాట్ని అరికట్టాలనీ అన్నారు.

ఎరెస్టు కారణాలు 24 గంటలలోగా తెలుపకుండా ఎరెసీని నిర్బంధంలో పెట్టరాదనీ, నిర్బంధితుణ్ణి ఒకటవ తరగతి మేజిస్ట్రేటులే విచారించాలనీ, నిర్బంధవాదివాదం దేశముంతటా ఒకే విధంగా ఉండాలనీ, సతహా సంఘంలో హైకోర్టు న్యాయమూర్తులు మాజీ న్యాయమూర్తులు మాత్రమే ఉండాలనీ ఎచ్. వి. పాటస్కర్ సవరణలు ప్రతిపాదించారు. హైకోర్టు జడ్జీలు కాదగిన వారికి ఈ అర్హత ఉండరాదు. నిర్బంధంలో ఉంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వాల కుండరాదు.

ఆర్. కె. సిధ్వా ఒక సవరణ ప్రతిపాదిస్తూ, సలహా సంఘంవారి శిఫారుతోనైనా నిర్బంధితులు 9 మాసాలుమించి ఖైదు చేయబడరాదనీ, నిర్బంధితుడు ప్రభుత్వానికీ, సంఘానికీ ప్రమాదకారకుడని రుజువు చేసే సాక్ష్యం సలహాసంఘం వారిచేతిలో ఉండాలనీ, ఇప్పుడు చర్చించబడే ఆర్టికలులో నిర్బంధితుల కెట్టి సౌకర్యాలు గానిలేదనీ, సలహాసంఘంవారికి నిర్బంధితుణ్ణి గురించి తెలిసిన అంశాలు బహిరంగపరచబడాలనీ, శాంతియుతమైన ప్రదర్శనాలు జరిపినందుకు పయిటం కొందరు ఎరెస్టయి నిర్బంధించబడి తరువాత విడుదల చేయబడడం మనం చూస్తున్నామనీ అన్నారు.

కొత్త ఆర్టికిలు ప్రజాపీడనకు అనుకూలిస్తుందని విమర్శిస్తూ డా॥ బక్షీ టేక్‌చందు ఈ విధంగా చెప్పారు.

దీని సహాయంతో రాష్ట్రప్రభుత్వాలు ప్రజలను విచారణ లేకుండా తమ యిష్టం వచ్చినంతకాలం నిర్బంధంలో ఉంచే శాసనాలు అమలుజరుపవచ్చు. యిట్టి ఆర్టికిలు స్వతంత్రభారతరాజ్యాంగంలో ఉండరాదు. "ధర్మశాస్త్రరీత్యా" తప్ప ఎవరి స్వాతంత్ర్యానికీ భంగం ఉండరాదని సలహా సంఘంవారు శిఫార్సుచేయగా ప్రాథమిక హక్కులకమిటీవారు తీర్మానం చేశారు. ఈ తీర్మానాన్ని అమలు జరపడానికి బదులు రచనాసంఘంవారు జపాను రాజ్యాంగంలోని సూత్రాన్ని అనుకరించారు. జపాను రాజ్యాంగంలో సైనా "ధర్మశాస్త్రరీత్యా" అనే నియమం పాటించబడగలందులకు 6 ఆర్టికిలులు జత పరచబడినవి. ధర్మశాస్త్రరీత్యా తప్ప ఎవరి స్వాతంత్ర్యమూ నిరోధించబడరాదనేది అమెరికా రాజ్యాంగంలోని అన్ని సూత్రాలకన్నా ముఖ్యమైనదని అమెరికాలోని సుప్రీముకోర్టు జడ్జీలు అన్నారు. సాధారణ పరిస్థితులలో విచారణలేకుండా పౌరులను నిర్బంధంలో ఉంచడానికి అనుమతించే రాజ్యాంగం 15 వ ఆర్టికిలు గురించి డిసెంబరులో చర్చ జరిగినపుడు డా॥ అంబేద్కరు రక్షణలు కల్పిస్తామన్నారు. మొదటి రెండు క్లాజులకిందా ఇవ్వబడే రక్షణకంటె క్రిమినలు ప్రొసీజరు కోడుకింద పౌరులకు ఎక్కువ రక్షణ లభిస్తున్నది డిటెన్యూలు తాము ఎందుకు అరెస్టయినదీ తెలుసుకొనే అవకాశంకూడా కల్పించబడలేదు. ఈ ఆర్టికిలును సవరణ చేయాలి వారంటు లేకుండా సోదాలు జరుగవనీ, ముద్దాయిలు సులభంగా కోర్టుకువచ్చే అవకాశం ఉంటుందనీ హామీ ఇవ్వబడాలి.

అల్లాడి సమర్థింపు

ఈ ఆర్టికిలును గట్టిగా సమర్థించుతూ అల్లాడి కృష్ణస్వామి అయ్యరు ఈ విధంగా అన్నారు:

"ధర్మశాస్త్ర రీత్యా" అనే మాట ఇక్కడ ఉపయోగించి నట్లయితే మన రాజ్యంలో నిర్బంధానికిగాని, దేశాంతర వాసానికిగాని, శ్రామికులపని పరిమితం చేయడానికి గానిచిట్టం ఏర్పరచడం సాధ్యంకాదనే ఉద్దేశంతో ఆమాట వదలివేయబడింది.

శ్రామికుల పనికాలం పరిమితం చేసే శాసనాన్ని ప్రతిఘటించడానికి అమెరికను సుప్రీము కోర్టువారు ఆ కాలంలో ధర్మశాస్త్రరీత్యా అనే నిర్బంధాన్ని కొనియాడారు. వారి లెక్క ప్రకారం ఏ శ్రామికుడైనా 15 గంటలు పనిచేసి స్వయంగా బానిస అయిపోవచ్చు. ఈ ఉదాహరణ ఇక్కడ అసందర్భం.

క్రిమినలు ప్రొసీజరు కోడులోనికొన్ని ప్రాథమిక అంశాలను మొదటి రెండు క్లాజులద్వారా రాజ్యాంగంలో బలపరచడం జరిగింది. తరువాతి సమస్య ఏమంటే రాజ్యాంగంలో వ్యక్తి స్వాతంత్ర్యాన్ని ధర్మశాస్త్రరీత్యా గ్యారంటీ చేసినట్లయితే వ్యక్తులను నిర్బంధంలో ఉంచడానికిగాని దెబ్బతీతలాలు పంపడానికిగాని ఉండదు.

వ్యక్తి స్వాతంత్ర్యానికి పాటిఅయే విలువ దేశక్షేమానికి ఉన్నదని అందరూ ఒప్పుకుంటారు. ప్రస్తుత పరిస్థితులలో నిర్బంధం తప్పనిసరి అయింది. రాజ్యాన్ని తల్లకిందుచేయ సంకల్పించినవారుదేశంలో ఉన్నారనీ వారివల్ల ప్రమాదం కలగకుండా చూడడానికి ప్రభుత్వానికి కొన్ని అధికారాలుంటే తప్ప వ్యక్తి స్వాతంత్ర్యం కూడా దక్కకుండా పోతుందనీ స్వాతంత్ర్యమాటులే అంటున్నారు.

హైకోర్టు జడ్జీలుగా నియమించదగిన అర్హతలుగల వారిని సలహా సంఘాలలోకి రానివ్వకపోతే సర్ తేజబహదూర్ సప్రూ వెంకటరామశాస్త్రి మొదలైనవారికి అర్హత ఉండదు. అట్టివారెందరో దేశంలో ఉన్నారు. వారు హైకోర్టుజడ్జీలుకారు. వీరు డిటెన్యూలకు తమగోడవ చెప్పకొనే అవకాశ మివ్వరనుకొనడానికి ఆధారం లేదు.

అసాధారణ పరిస్థితులనిమిత్తమే ఈ క్లాజు ఏర్పరచబడింది. కుట్రలుచేసేవారు తమమీద సరిఅయిన సాక్ష్యం లేకుండా చూసుకోగలరుగాని, నిష్పాక్షికంగా ఆలోచించేవారు సందేహించదగిన ఆధారాలుంటవి. దేశ క్షేమంనిమిత్తం అట్టివారిని నిర్బంధించవలసి వుంటుంది.

ఈ ఆర్టికలులో గ్యారంటీ చేయబడిన కనీస హక్కులను మార్చాలంటే రాజ్యాంగాన్ని సవరించాలి. క్రిమినలు ప్రొసీజరు కోడులోని ఇతర నిబంధనలను చట్టం ద్వారా మార్చవచ్చు. ప్రాథమికసూత్రాలుగా పరిగణించదగినవాటికే డా. అంబేద్కరు ఈ 15 వ ఆర్టికలులో పెట్టారు.

చర్చ ఇంకా పూర్తికాలేదు. సభ రేపటికి వాయిదా పడింది.

ఆంధ్రరాష్ట్రం కొరకు సత్యాగ్రహం

మద్రాసు, సెప్టెంబరు 12: ఆంధ్ర మహాసభ స్థాయీసంఘ సభ్యుడు ముత్తేని శ్రీ రంగాచార్యులుగారిట్లు వ్రాస్తున్నారు:

అన్నింటికలెసి తుదకు రాష్ట్ర సంపాదనకొరకు సత్యాగ్రహంచేస్తానని నేనికూడా రెండుకమిటీలు ఏర్పడ్డాయి. పుచ్చలపల్లి సుందరయ్యగారు అక్టోబరులో రెండువేల మందితోనూ, గొల్లపూడి సీతారామశాస్త్రిగారు వెంకటప్పయ్యగారి జన్మదినోత్సవంనాటికి 10 వేల మందితోనూ సత్యాగ్రహంచేయ సంకల్పించామంటూన్నారు. లోగడ 1939లోగుంటూరులో జరిగినఆంధ్రమహాసభలో సత్యాగ్రహం చేస్తామని తీర్మానించి చేయలేక నవ్వులపాలయ్యాము. ఈ ఆయుధము ఉపయోగించేటప్పుడు ముఖ్యంగా రాజకీయపార్టీల ఆశీర్వాదంలే

అమ్మకము

రస్టన్సు, క్రాస్లీ, బ్లాక్ స్టోన్సు సేమన్ల్, లిస్టర్, డీసెల్ ఆయిల్ యింజనులు మేము సప్లయి చేయుదుము. విరమములకు : ఇండోలంకా ట్రేడర్సు, 38, లింగచెట్టి వీధి, మదరాసు-1.

యెత్తుకు పైయెత్తు

మాయ మందులను అమ్ముచుండు వారి యెత్తుకు పైయెత్తు గుణమునకు పూచీయుతి బిల్లుపై వ్రాసి యిమ్మనడమే, గుణం చేయకుంటే డబ్బు తిర్గి పుచ్చుకొనడమే.

పిల్లల ఆరోగ్యానికి జె. డబ్ల్యు. డిపో వారి గ్రైప్ టానిక్ గుణానికి పూచీయిచ్చి వర్తకులమ్మెదరు. మీ గ్రామంలో లేకుంటే వెంటనే అర్డరు ఇప్పించండి వర్తకులచేత

వి. యస్. నారాయణ సన్స్‌వారికి, H. O. కాకినాడ.

బ్రాంచీలు : విజయవాడ, విజయనగరం. విశాఖపట్నం, అనకాపల్లి.

అమ్మకము

1. సినిమా ప్రొజెక్టరు, "బవరు" స్టాండర్డు 5 ఎక్సిలో ఆంప్లిఫైయరు స్పీకర్లు.
2. 110 డి. కి. కీలింగ ఫ్యాన్లు-12.
3. 66 K W D C. డైనమో 110-V.
4. 35. K.V A-110 D C. to 230 A C కన్వర్టరు. అన్నియు మంచి అరరులో ఉన్నవి. వివరములకు :

శ్రీ గోపాలకృష్ణ టాకీస్ చీరాల, P O.

స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు

(1-5-1949 నుండి ధరలు తగ్గించబడినవి)

వాణ్యతకు గ్యారంటీ. ఎల్లప్పుడు కాంతిగా నుండును.

ఆకర్షణీయమైన ఆకారములలో అనేకరకములుకలవు. తగిన తూకములలో సరసమైన ధరలకు దొరకును.

I.M.M.C MADRAS

దిగువచోట్ల మా న్యూ ఫ్యాక్టరీ పోయినందు సరకును చూడండి.

ఇండియన్ మెటల్ అండ్ మెటలర్జికల్ కార్పొరేషన్,

(1) 478. మింటు వీధి, మద్రాసు 3.
(2) 22/522. బిగ్‌బజార్ వీధి, కోయంబత్తూరు.
(3) నెం. 169/1429-30. మెయిన్ రోడ్డు. కార్ స్టాండువద్ద, సేవాపేట. సేలం.
(4) (శ్రీ అగస్త్య ఏజెన్సీస్) 67, సౌత్ కార్ స్ట్రీట్. చిదంబరం.
(5) (ఇండస్ట్రియల్ సర్వీసెస్) 12-ఏ, మీనాక్షి కోయిల్ వీధి. (తంబు చిత్ర వీధి. సౌత్ ఎక్‌టెన్షన్) మధుర.
(6) (కన్నడ కమర్షియల్ కార్పొరేషన్ లిమిటెడ్) మాగోడిమాస్టర్. మనవర్త పేట, బెంగుళూరు సిటీ.

తగ్గింపు ధరలకు మా స్పెషల్ డీలర్లందరివద్ద గూడ దొరకును.

ఆరోగ్యమే సౌందర్యం నిశ్చింతలైన ఆరోగ్య జీవనము ప్రతి స్త్రీకి జన్మ హక్కు. ఋతుదోష నివారిణి 'అరుణ' విశ్వసనీయమైన స్త్రీజన మిత్రము స్త్రీలకు ప్రత్యేకమగు వ్యాధులన్నింటికి పారద్రోలి వారికి ఆరోగ్య ఆనంద జీవనమును ప్రసాదిస్తున్నది. ఏబదియేండ్ల అనుభవ బలముగల 'అరుణ' మీకు అందగా నిలుచును గాక.

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్ స్థాపితము 1898 మద్రాసు 17.

"మన నూతనరాజ్యాంగం భారత జాతిప్రతిభకు తగినట్లుగా లేదు"

అధినివేశశాసనసభ అధ్యక్షుడు జి. వి. మౌలంకర్‌గారి అభిప్రాయం

బొంబాయి, సెప్టెంబరు 14: ఇండియా పార్లమెంటు స్పీకరు జి. వి. మావ్‌లంకర్ మావి లేఖరితో ప్రసంగిస్తూ ప్రస్తుతం తయారు చేస్తున్న ఇండియా రాజ్యాంగం చట్ట భారతీయుల ప్రతిభకు తగి ఉండలేదని అన్నారు.

వయోజనుల ఎన్నికల పై ఆధారపడిన పాశ్చాత్య ప్రజాస్వామ్య విధానం మన జీవిత ధోరణికి అనుకూలమైనది కాదని కూడా ఆయన అభిప్రాయ పడ్డారు. మావ్‌లంకర్ ఇల్లాగ అన్నారు: మనకు శతాబ్ది దృక్పథం ఉన్న పాశ్చాత్య దేశాలకంటే బాగా ఎక్కువగా అధ్యాత్మిక దృక్పథం ఉన్నది. మనసుకు సుఖమైన పరిపాలన ఉన్నంత కాలం ఇతర విషయాలే మీ పట్టించుకోము. మన పొట్టలకు భంగం కలిగితే కూడా మనం అంతగా కలగజేసుకోము. అదేగాక మన చుట్టూ ఉన్న పరిస్థితులను లక్ష్యపెట్టక పోవడం మన స్వభావంలోనే ఉన్నది. రాజకీయ దృక్పథం అంతగా లేక పోవడం వల్ల మన ప్రజలకు పాశ్చాత్య పద్ధతిని అనుసరించిన ప్రజాస్వామ్యం సరిపడదు."

తరువాతఆయనఇంకాఇలాగఅన్నారు: "వారు వ్యక్తిస్వాతంత్ర్యం అంటే ఎక్కువగౌరవం ఉన్నది. అందుచేత మన రాజ్యాంగచట్టంలో ప్రధానసూత్రాలు నిర్వచించి మిగిలినవిషయాలు అంతగా ఖచ్చితంగా నిర్బంధించకుండా వదిలి వెయ్యవలసింది. రాజ్యాంగచట్టం అంతా ఆ మూలనించి ఈ మూలదాకా వ్రాసి వెయ్యడం మంచిదికాదు. ఆంగ్లదేశ రాజ్యాంగచట్టం ఆంగ్లదేశానికే తగి వున్నది. అల్లాగే మనదేశానికి తగిన రాజ్యాంగంకూడా మనం తయారుచేసుకుని ఉండవలసిందని నా అభిప్రాయము."

దక్షిణాఫ్రికాలో రాజకీయ పరిణామాలు

లండన్, సెప్టెంబర్ 14: ఆఫ్రికా నుండి యిటీవల తిరిగివచ్చిన బ్రిటీషు వలస దేశ పరిపాలనా వ్యవహారాల నిపుణుడు లార్డు హైయిలీ నేడు లండన్ రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ, దక్షిణాఫ్రికాలోని రాజకీయ పరిణామాలు చిట్టచివరకు శ్వేతజాతులకు, ఆఫ్రికన్లకు మధ్య పోరాటానికి దారితీయవచ్చునని చెప్పెను. స్మట్సుబదులు మలాన్ రావటంవల్ల యీ మార్పురాలేదనీ, 1908 లో యూనియన్‌కు ప్రత్యేక ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ప్రారంభమై ఉధృతంగా పెరిగిన ఒక వ్యవహార వైఖరివల్లనే యీమార్పు వచ్చిందనికూడ ఆతడు చెప్పెను.

శ్వేతజాతుల, రంగుజాతుల మధ్య సంఘర్షణావకాశాన్ని ఉద్ఘాటిస్తూ, తమ జీవన ప్రమాణములను, నాగరికతను రక్షించుకోటంలో శ్వేతజాతి ప్రతిఘటనకై నా సిద్ధంగాఉన్నదని చెప్పెను.

ఈ విషయంలో మనం దోక్యం చేసుకోగలిగిందేమీలేదు. మనం యీ పరిణామాలను జాగ్రత్తగా కనిపెట్టుకుండవలెను. ఒకవేళ ఇటువంటి పోరాటం సంభవించే యెడల, శాంతిస్వేచ్ఛలతో దక్షిణాఫ్రికా ప్రతిపత్తిలో పెద్దమార్పురాగలదు. శాంతిస్వేచ్ఛలు పైకూడ దీని ప్రభావం ప్రసరించగలదు అని ఆతడు చెప్పెను.

లార్డు హైయిలీ ప్రస్తుతం రాయల్ ఆఫ్రికన్ సొసైటీకి డెప్యూటీ చైర్మన్‌గా నున్నాడు.

'ప్రజాశక్తి' సంపాదకునికి శిక్ష

మచిలీపట్నం, సెప్టెంబరు 14: 'ప్రజాశక్తి' సంపాదకుడు కొత్తగడ్డ రాజగోపాలరావుకు సంవత్సరం కఠిన శిక్ష విధిస్తూ కృష్ణాజిల్లా అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు నేడు తీర్పుచెప్పారు. 1948 ఏప్రిల్ 9-న ఆ పత్రికలో రాజద్రోహకరమైన సంపాదకీయం వ్రాసినందుకు ఈ శిక్షవిధించడమైనది. రాజగోపాలరావు ఇప్పుడు డిటెన్షన్‌లో ఉన్నారు.

సబ్ కోర్టు బదిలీ

స్థానిక అడిషనల్ సబుకోర్టును గుడివాడకు బదిలీ చేయటానికి ప్రభుత్వం ఉత్తరువు చేసిన సందర్భంలో స్థానిక న్యాయవాదులసంఘం తరపున కొంతమంది సభ్యులు సబుకోర్టును యిక్కడే ఉంచాలని విన్నవించుటకు రాష్ట్ర న్యాయశాఖా మంత్రివద్దకు రాయబారం వెళ్ళెదరని తెలియవచ్చింది. (ఈ రాయబారం మంత్రిగారిని కలుసుకొన్న వివరం విడిగా ప్రకటింపబడినది.)

సెంట్రల్ బ్యాంకిని మోసగించిన కేసు

హైకోర్టులో ముద్దాయిల శిక్ష తగ్గింపు

చెన్నపట్నం, సెప్టెంబరు 15: ఏలూరులోని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి యందు బంగ్రోకు శే. నాగూరు, వై. సుబ్బరావు అనునతని సహాయ్యముతో పై బ్యాంకు చెంగ్లూరు శాఖలో నుండి ఏలూరు బ్యాంకి ఆఫీసర్ల దొంగ సంతకములు చేసిన డిమాండు డ్రాఫ్టు మీద 17-11-47వ తేదీని రూ 80000 తీసుకొనిరి. ఆపైకంలో రూ 27710లను పోలీసులు తరువాత వారలనుండి వశపరచుకొనగల్గిరి. ఈ నేరము చేసినందుకుగాను ఏలూరు సెషన్సుజడ్జి ముద్దాయిలు ఉభయులకు చెరి 7 సంవత్సరములకఠిన శిక్షవిధించిరి. వారు ఆ తీర్పు పై హైకోర్టుకు అపీలు చేయగా న్యాయమూర్తి సోమసుందరం గారు ముద్దాయి లిద్దరు 19 నెలల్లో పువారై యున్న కారణము చేతను అపహరింప బడిన పైకం చాలా వరకు దొరికిపోయినందునూ ముద్దాయిలు 2-1-48 వ తేదీ నుండి నిర్బంధములో నున్న విషయములను దృష్టిలో నుంచుకుని ముద్దాయిలకు క్రింది కోర్టు విధించిన శిక్షను ఏడాదికి తగ్గించిరి.

వాషింగ్టన్ ఒడంబడిక

రిపబ్లికన్ సెనేటర్లవిమర్శ

వాషింగ్టన్, సెప్టెంబరు 18: బ్రిటిన్ ఆర్థికసమస్యలను పరిష్కరించటానికై బ్రిటిన్, కెనేడియన్, అమెరికన్ ప్రతినిధులసభ చేసినన్నిర్ణయాలను సెనేట్‌లో రిపబ్లికన్‌సభ్యులు నేడు విమర్శించారు. మార్షల్ పథకంకింద లభించిన డాలర్లను అమెరికా బయటి ప్రాంతాల్లోకూడా ఖర్చుపెట్టటానికి బ్రిటన్‌ను అనుమతించినందుకూ, అమెరికాలోకూడా బ్రిటన్‌ను వ్యాపారపోటీ చేయనిస్తున్నందుకూ వారు సమావేశనిర్ణయాలను తీవ్రంగా విమర్శించారు.

పౌనుకూ, ఇతరయూరపియన్ ద్రవ్యాలకూ చెలామణిఅవుతున్న కృత్రిమ విలువలే ప్రస్తుత ఆర్థికసంక్షోభానికి కారణాలని వారు విమర్శించారు.

మార్షల్ పథకపుడాలర్లను బయటి దేశాల్లోనేకూడా - ముఖ్యంగా కెనడా గోధుమల్ని కొనటానికి - బ్రిటన్‌కు అనుమతించే పథకాలను మార్షల్ పథక నిర్వాహకుడు ఈవేళ ప్రకటించవలసినదికాని దానిని వాయిదావేశాడు. ప్రకటన రేపుజరగవచ్చునని భావిస్తున్నారు.

ఇండియాకు మళ్లీ ప్రపంచ బ్యాంక్ అప్పు

వాషింగ్టన్, సెప్టెంబర్ 14: ఇండియాకు దాదాపు కోటి, కోటిన్నర డాలర్ల అప్పును ప్రపంచ బ్యాంకు ఇవ్వాలన్న ప్రతిపాదన బహుశా ఒక నెల రోజుల్లో ఆమోదం పొందుతుందని ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు యూజిన్ బ్లాక్ నేడు ప్రకటించాడు. ఈ ధనం బంజరు భూములను పొగుచేయటానికి కావలసిన ట్రాక్టర్లకు వినియోగించ బడుతుంది.

ప్రపంచ బ్యాంకు ఆగస్టు 18 వ తేదీన మొదటి అప్పు 340 లక్షల డాలర్లను ఇండియాకు ఇచ్చి ఉన్నది.

కాశ్మీర్ సమస్యాపరిష్కారానికి ఇండియా అడ్డుపడుతున్నదట

సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఆరోపణలు

లేక్‌సక్సెస్, సెప్టెంబరు 14: అడ్మిరల్ నిమిట్జి పరిష్కర్తృత్వాన్ని అంగీకరించడానికి తనదేశం సర్వదా సిద్ధంగా వున్నప్పటికి, ఇండియాయాత్రం అపరిష్కర్తృత్వాన్ని అంగీకరించక కాశ్మీర్ సమస్యా పరిష్కారంపట్ల తనకు విరోధభావాన్ని బల్లడిచేస్తున్నది అని పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఒక్క విషయంలోగాక పంజాబు కాల్వలు, శరణార్థుల ఆస్తి మొదలైన విషయాలలోగూడా ఇండియా చాల తలతిక్కగా ప్రవర్తిస్తున్నదని ఆయన ఆరోపణలు చేసారు.

భద్రతాసంఘానికి ఇండియా పోటీ చేయడాన్ని విమర్శిస్తూ పాకిస్థాన్ ఎప్పుడూ ఆ అభ్యర్థిత్వాన్ని బలపరచదలచుతో లేదని ఆయన స్పష్టంచేసారు.

పాక్-ఆఫ్ఘన్ సంబంధాలను గూర్చి మాట్లాడుతూ తనదేశం ఆఫ్ఘన్‌స్థాన్‌నే మహాభారతంతో సమానమైన దలచుకొన్నదని, అందుకు తమదేశం రేడియోలద్వారా జరుగుతున్న విషప్రచారాన్ని ఆపడమే అందుకు తార్కాణమనియు ఆయన చెప్పారు.

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం పూర్వపక్ష ఇటాలియన్ వలసరాజ్యాల విషయంలో తాము ఎటువంటి విధానాన్ని అనుసరించేదీగూడా ఆయన ఈ సందర్భంలో వివరించారు. లిబియాకు స్వాతంత్ర్యం అవసరం. ఇటాలియన్ సోమాలీలాండ్ విషయంలో ఎథియోపియా హక్కులను కొంతవరకు గుర్తించినా, సోమాలీరాజ్య ప్రజలఐక్యతకు భంగం ఏర్పడకుండా చూడాలి అని ఆయన అన్నారు.

కాశ్మీర్‌నుగూర్చి సర్ జఫ్రుల్లా ఈ సమావేశంలో కొందరీర్ష్యంగా ప్రసంగిస్తూ, తప్పంతా ఇండియా నెత్తిన రుద్దుదామన్న తహ తహను ప్రదర్శించారు. అడ్మిరల్ నిమిట్జికి జనవాక్య నిర్వాహకునిగా ఎంచినదగ్గరనుంచి ఇండియా ఆయన ప్రయాణాను కి అభ్యంతరాలు కల్పిస్తూ, ఆఖరికి ఈ సమస్యను శాంతియుతమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోవలసిందిగా అట్లీ ట్రూమన్‌ల అంతటివాళ్లు కోరితే, ఇండియా వారినిగూడా కాదన సాహసించిందని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య ఈ విధంగా పరిష్కారంకాకుండా నిరవధికంగా వుండిపోవడం ఆసియాలో శాంతికి, తద్వారా ప్రపంచ శాంతికి భంగకరంగా పరిణమించగలదు ఆయన చెప్పారు.

పోతే ఇండియాకు పాకిస్థాన్‌కు ఈ సమస్య విషయంలో అంగీకారం కుదరకుండావున్న అంశాలు ఆజాద్ కాశ్మీర్ సేనలకు, ఇండియన్ సైనిక స్థావరాలకు సంబంధించినవిగా ఆయనపేర్కొన్నారు.

కాశ్మీర్ సర్వంగా జనవాక్యం జరిగితే, ఆ నిర్ణయానికి బద్ధులాలుగా వుండడానికి పాకిస్థాన్ ఆమోదిస్తున్నది. ఈ జనవాక్యం స్వతంత్రము నిష్పక్షపాతము అయిన వాతావరణంలో జరగాలి.

ఇండియా ఆమోదిస్తుందని పాకిస్థాన్ మంత్రి ఆశ

లాహోర్, సెప్టెంబర్ 14: కాశ్మీర్ మధ్యవర్తిసంఘం చేసిన కొత్త ప్రతిపాదనలను ఇండియా ఇంకా అంగీకరిస్తుందేమోనన్న ఆశను పాకిస్థాన్ ప్రభుత్వంలో, కాశ్మీర్ వ్యవహారాలమంత్రి ఎం. ఎ. గుర్మానీ ఈవేళ వెల్లడించాడు.

పాకిస్థాన్ ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరితో ప్రసంగిస్తూ గుర్మానీ ఈ విధంగా అన్నాడు:

"అలహాబాద్‌లో భారతప్రధాని ప్రసంగమని చెప్పబడినది భారతప్రభుత్వ దృక్పథాన్ని వెల్లడిస్తున్నట్లయితే అది మధ్యవర్తి సంఘాన్నీ, భారతమండలినీ, ఆఖరికి ఐక్యరాజ్యసమితినీ పవాలుచేయటమే. కాశ్మీర్ భవిష్యత్తు విషయమై జనవాక్యం నిర్వహిస్తామని ఇండియా, పాకిస్థాన్ లు రెండూ సమితిముందు ఒప్పుకునిఉన్నవి. ఇండియా దానికిభిన్నంగా మధ్యవర్తిసంఘానికి కానీ, పాకిస్థాన్‌కి కానీ ఏమీ తెలియజేసి ఉండలేదు. అందువల్ల పాకిస్థాన్ ప్రభుత్వం పండితనెహ్రూ అవధి కారరీత్యా చేసిన ప్రసంగాలను పరిగణించక్కరలేదు.

సమితి అధ్వర్యంకింద జనవాక్యనిర్వహణను సుకరంచేయటానికే మధ్యవర్తి సంఘం ఇక్కడికి వచ్చిఉన్నది. కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని పండిత నెహ్రూ చెప్పినదానిని మధ్యవర్తిసంఘం ఆమోదించి ఉన్నట్లయితే ఆ సంఘం ఏనాడో ఈ దేశాన్ని విడిచిపెట్టి వెళ్ళి ఉండేది".

కాశ్మీర్ వ్యవహారం పైవ్రాస్తున్నప్పుడు పాకిస్థాన్ పత్రికలు ఓపిక నిగ్రహాలను చూపాలని గుర్మానీ విజ్ఞప్తి చేశాడు.

గుడిలో దొంగలు

అమ్మవారు విగ్రహంకుండి దొంగిలించిన బంగారు జవబిళ్ల చీనాబజారులో విక్రయించుచుండగ మణుమ్మగం, మరిఇద్దరు పోలీసులచే అరెస్టుచేయబడిరి.

అన్నామలై విశ్వవిద్యాలయమునందలి బి. ఇ. డిగ్రీ మదరాసు విశ్వవిద్యాలయం డిగ్రీతో సరియైనదని మదరాసు ప్రభుత్వం వారు ప్రకటించిరి.

రేడియో ప్రోగ్రాములు

సెప్టెంబరు 17- వ తేదీ శనివారం

మద్రాసు (ఎ)

ఉ. 7-30 మంగళం, రామమూర్తిపాట. 8-15 ఫిల్మ్‌రికార్డులు. మ. 1. మద్రాసు (బి) వలె. 1-40 ఫిల్మ్‌రికార్డులు. 4. పిల్లలకార్యక్రమం ఆంగ్లమున. 4-30 పాశ్చాత్యసంగీత రికార్డులు. సా. 5-30 ఎన్. గోపీనాథన్ పాట. 6-20 కె. ఆర్. లక్ష్మి పాట. 7. కె బి. చెల్లప్ప పాట. 7-30 ఫిల్మ్ రికార్డులు. 7-45 బుచలూర్ కృష్ణమూర్తిశాస్త్రి గోటువాద్యం 9-15 ఆంగ్ల సంగీతం. 9-30 మద్రాసు (బి) వలె. 10 పాశ్చాత్య సంగీత రికార్డులు.

మద్రాసు (బి)

ఉ. 7-15 మధుర మణిఅయ్యర్ రికార్డులు. 8-30 బాలానందం నిర్వహణ న్యాయపతి కామేశ్వరి. మ. 1. మహిళామండలి. మేరెత్తో గిరిధర గోపాలా, మీరాభజన్, మాతృత్వము, మనోపరిపక్వము. ప్రసంగం. క్లారినెట్ వాద్యము. మహిళాలోకం. 4. మద్రాసు (ఎ) వలె. సా. 5-30 మద్రాసు (ఎ) వలె. 6-20 రికార్డులు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం. ప్రజాస్వామ్యపు వరాలు. వ్యాపార వాణిజ్యాలలో స్వేచ్ఛ దర్శ. శివస్తుతిగీతం చిలకూరి రచన విశేషాలు ప్రకటనలు ధరలువాతావరణవివరాలు ఈ సమయాను లోకభోగోళ పరిస్థితి ప్రసంగం తులసీదాస్ భజన్ 7-45 మద్రాసు (ఎ) వలె 9-30 అరియకుడి రామానుజయ్యంగార్ రికార్డులు 9-45 వి. సరళ ఏ.ఐ.ఆర్. ఆర్కెస్ట్రా సహా 10 ఆస్థాన కవి సన్మాన ఉత్సవముల సమాప్తి ఎలక్ట్రికల్ రికార్డింగు విజయవాడ వలె 10 30 ప్రసార సమాప్తి.

విజయవాడ

ఉ 7-15 ఎం. ఎస్. సుబ్బలక్ష్మి రికార్డులు 7-30 సి. హెచ్. భీమశంకర రావు పాట. 8-15 శ్రోతలు కోరిన రికార్డులు 8-30 ఆర్. సీతాపతి రావు పాట మ. 1 ఫిల్మ్ రికార్డులు 1-40 వాద్య సంగీత రికార్డులు 4 బొమ్మరిల్లు. పరుగునవారె. నాటిక తపాలా నంచి రాజస్థాన్ కథావళి మీ పాటలు కథలు, అవి ఇవి వెలవు. సా 5-30 సి. హెచ్. భీమశంకర రావు పాట: 6-20 బాలసరస్వతి రాజేశ్వరరావు రికార్డులు 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసు నుండి) 7-30 ఉభయతుకలో పరిశ్రోతల ఉత్తరాలకు జవాబులు. 7-45 మద్రాసు వలె. 9-30 సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్, ఎస్. జి. కిట్టప్ప రికార్డులు 9-40 వి. అన్న పూర్ణ ఎ. ఐ. ఆర్. ఆర్కెస్ట్రా సహా 10 ఆస్థానకవి సన్మాన ఉత్సవముల సమాప్తి ఎలక్ట్రికల్ రికార్డింగు 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

ఉ 7-30 సురేష్‌బాబు ఖయాల్ దేసీ, 7-45 మహమ్మద్ బేగ్. దాద్రా 8-20 శ్రీనివాస అయ్యంగార్ వీణ 9-15 బిబ్బోబాయ్ తుమ్రీ ఘజల్ మ 12 30 మన్‌సన్‌పార్ రికార్డులు 1 రికార్డులు 1-40 బృందగానావళి రికార్డులు. సా 5 బిబ్బోబాయ్ దాద్రా ఘజల్ 5-15 సురేష్ బాబు ఖయాల్ బీంపాస్ 5-35 మాధవలాల్ సింధీ. భజన్ 6-30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగు పురాణం శ్రీనివాస అయ్యంగార్ వీణ ఆరోగ్య సూత్రాలు హృదయవేదన రికార్డులతో కథ విశేషాలు. 7-55 మాధవలాల్ సింధీ గీత్. 8-45 వాద గోష్ఠి 9-15 సురేష్‌బాబు ఖయాల్ దుర్గా 9-30 బిబ్బోబాయ్ గీత్ 9-55 మహమ్మద్ బేగ్ దాద్రాగీత్ 10-10 సురేష్‌బాబు ఖయాల్ మాల్‌కాస్ 10-30 బిబ్బోబాయ్ దాద్రా ఘజల్ 10-45 సురేష్‌బాబు తుమ్రీ.

మదరాసు మార్కెట్టు

మదరాసు, సెప్టెంబరు 15:

బంగారు - వెండి

(ముగింపుధర - సాయం 6-30 గం॥లకు.)

సవరన్ చిల్లరధర (అమ్మకపు పన్నుతో సహా)	75-7-0
పెట్లా బంగారు	115-2-0
మూస బంగారు	112-10-0
వెండి 100 తులాలు	161-8-0
వెండి ఒక తులం	1-10-0

వేరుశెనగగింజలు

(531పౌనులు (ఒకటికి) మెషిన్ సరకు బజారు ధర) 184, 185-0-0

వేరుశెనగనూనె బజారు ధర (ఏవరేజి) (8 నుండి 5%) 390, 391-0-0

టెంకాయనూనె (37 పౌన్లు గల డబ్బా) ఒకటికి 34-6-9 నుంచి 34-10-9

న్యూయార్కు దూది

న్యూయార్కు, సెప్టెంబరు 14:

అక్టోబర్	29.99/29.99	డిసెంబరు	29 80/29.80
మార్చి	29.73/29.73	మే	29.63/29.63
జూలై	29.05/ బిడ్		29.07 ఆస్కడ్
అక్టోబర్	27 33/ బిడ్		27.36 ఆస్కడ్
డిసెంబరు	27.26/ బిడ్		27.26 ఆస్కడ్.

మిడ్లింగ్ హోజరు	31.14
అక్టోబర్ (గరిష్ఠధర)	30.00
(కనిష్ఠధర)	29.94

సరసమైన ధరలకు అధునికమైన గడియారాలు

మాకు యిప్పుడే స్విస్ లీవర్ గడియారములు కొత్తగావచ్చినవి. వీటిని వ్రదారములో పెట్టుటకు, మేము అవసరమున్నవారికే సరసమైన ధరలకు విక్రయించదలచితిమి. ప్రతి గడియారముకు మేము గ్యారంటీ యివ్వగలము. పంపుటకుముందు మా గడియారములు అనుభవము గల మెకానిక్‌లద్వారా పరీక్షచేయించి, అర్డరులో పెట్టించి పంపించెదము. 15, 17 రాళ్ళుగల గడియారాలన్నీ 5 సం॥ గ్యారంటీ. మిగతవి 3 సం॥ గ్యారంటీ. గ్యారంటీ సర్టిఫికేట్. అందమైన స్ట్రాప్, వెల్‌వెట్ పెట్టె ప్రతి గడియారంతో పంపగలము. వి. పి. ద్వారా, గడియారం పంపబడును. ప్యాకింగ్, పోస్టేజి సేల్స్‌టాక్సు ఉచితము.

Free

రెండు గడియారములకు అర్డరుయిచ్చిన ఒక అమెరికన్ పౌన్‌పెన్ పేనా (గోల్డు పాళీ పై భాగముగలది) ఉచితముగా పంపబడును. మూడు గడియారములకు అర్డరు యిచ్చిన ఒక స్విస్ జేబు గడియారం, నాల్గు గడియారాలకు అర్డరుయిచ్చిన ఒక పెద్ద వైజు అలారం టైమ్‌పీసు పంపబడును. ఈ ఉచిత బహుమానములు తే 30-9-1949 వరకు ఇవ్వబడును.

గుండ్రని సైజు 10½

నెం.		రు.
401	బ్రైట్ క్రోంకేసు 5 రాళ్లు	18/8
402	రోల్డుగోల్డు కేసు 5 రాళ్లు	23/-
475	క్రోం స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	28/8
476	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	35/8
477	పూర్తి రోల్డుగోల్డు 7 రాళ్లు	38/8
409	క్రోం స్టీల్ బ్యాక్ 15 రాళ్లు	33/-
410	క్రోం స్టీల్ బ్యాక్ షాక్‌ప్రూఫ్ అంటి మాగ్నెటిక్ 15 రాళ్లు	43/-
411	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్ 15 రాళ్లు	49/8

సెంటర్ సెకండ్ సైజు 10½

403	బ్రైట్ క్రోంకేసు 5 రాళ్లు	20/8
404	రోల్డుగోల్డుకేసు 5 రాళ్లు	25/-
478	క్రోం స్టీల్ బ్యాక్ 7 రాళ్లు	30/8
479	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	37/8
480	పూర్తి రోల్డుగోల్డు 7 రాళ్లు	40/8
413	క్రోం స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	41/0
414	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	54/0

వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్ రేడియం డయల్ సైజు 10½

459	క్రోం స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	58 -
460	రోల్డుగోల్డు 15 రాళ్లు	68/8
461	క్రోం స్టీల్‌బ్యాక్ 17 రాళ్లు	74/8
462	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 17 రాళ్లు	85/-
465	స్టీల్ కేసు (సైజు 8¾) 17 రాళ్లు	88 -

గుండ్రని సైజు 8¾ చిన్నది

405	బ్రైట్ క్రోంకేసు 5 రాళ్లు	23/-
406	రోల్డుగోల్డు కేసు 5 రాళ్లు	29/-
481	క్రోం స్టీల్ బ్యాక్ 7 రాళ్లు	29/-
482	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	36/-
483	పూర్తి రోల్డుగోల్డు 7 రాళ్లు	39/-
415	క్రోం స్టీల్ బ్యాక్ 15 రాళ్లు	55/8
416	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	61/8

కర్వెక్సు సైజు 7¾

422	బ్రైట్ క్రోం కేసు 5 రాళ్లు	31/0
423	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 5 రాళ్లు	39/-
424	పూర్తి రోల్డుగోల్డు 5 రాళ్లు	43/0
487	క్రోం స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	38/-
488	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్ 7 రాళ్లు	45/-
489	పూర్తి రోల్డుగోల్డు 7 రాళ్లు	48/-
432	క్రోంస్టీల్ బ్యాక్ 15 రాళ్లు	49/-
433	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్ 15 రాళ్లు	57/8
434	పూర్తి రోల్డుగోల్డు 15 రాళ్లు	61/8

టానూ సైజు 6¾

425	బ్రైట్ క్రోం కేసు 5 రాళ్లు	33/-
426	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 5 రాళ్లు	41/8
490	క్రోంస్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	40/-
491	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	47/-
492	పూర్తి రోల్డుగోల్డు 7 రాళ్లు	50/-
435	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	59/8
436	పూర్తి రోల్డుగోల్డు 15 రాళ్లు	63/8

నలుచదరం సైజు 8¾

427	బ్రైట్ క్రోం కేసు 5 రాళ్లు	27/-
428	రోల్డుగోల్డు కేసు 5 రాళ్లు	33/-
429	క్రోం స్టీల్ బ్యాక్ 15 రాళ్లు	39/-8
430	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	45/8
431	పూర్తి రోల్డుగోల్డు 15 రాళ్లు	49.8

స్త్రీల సైజు 5¼

439	బ్రైట్ క్రోం కేసు 5 రాళ్లు	33/-
440	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 5 రాళ్లు	41/8
444	బ్రైట్ క్రోం కేసు 7 రాళ్లు	41/8
445	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 7 రాళ్లు	49/8
449	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 15 రాళ్లు	61.8
450	పూర్తి రోల్డుగోల్డు 15 రాళ్లు	66.0
451	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ 17 రాళ్లు	69-8

SWISS WATCH COMPANY (Sec. 6)
Post Box 3552, BOMBAY 4.

కలకత్తా సందర్శించండి.

మనోహరదృశ్యములకు ప్రాసాదములకు స్వప్నభూమి. సూయజ్ ప్రాగ్దిశ

అమ్మకము

వెంటనే 10/11, 13/14, 28/31 కూపర్. 10 హెచ్‌పి యంజిన్: 12/13, 50/55 నేషనల్ తెలివరికి పొరపను అచ్చియు సీమ ప్యాకింగు, వివరములకు సూర్యప్రేడింగ్ కంపెనీ, 20 లింగిచెట్టివీధి, మద్రాసు 1.

నోటీసు

పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923)

క్రింద మూలమున తెలియపరచున దేమనగా, గుంటూరు టు బాంబే లిమిటెడ్, తరపున మేనేజింగు డైరెక్టరయిన శ్రీ టి. ఎం. రంగాచారిగారు, పొగాకు కూరింగుకు, తమ ఫ్యాక్టరీ గుంటూరులో పనిచేయుటకును కంపెనీ ప్రస్తుత ఋణములు తీర్మానం చేయుటకును, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయచట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) క్రింద మద్రాసు గవర్నమెంటుకు, రు 2 50,000/-ల ఋణము నిమిత్తము దరఖాస్తు పెట్టుకొనియున్నారు. సదరు సహాయము మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల వారు, హాజరయి ఆక్షేపణ తెలుపగోరుచున్నామని తమ ఉద్దేశ్యమును తెలుపుచు ఒక నోటీసును మద్రాసులోని, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు పంపవలసినదిగా కోరబడుచున్నారు. సదరు నోటీసులో తమ పేరు, అడ్రెసు, వృత్తి, తమ ఆక్షేపణకు గల కారణముయొక్క సంగ్రహమైన స్టేటుమెంటు తెలుపవలెను. అట్టి నోటీసు, ఈ నోటీసు ప్రకటింపబడిన తేదీ నుండి ముప్పయిరోజుల లోపల మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు చేరవలెను. ఏవైనా ఆక్షేపణలున్నయెడల, మద్రాసు, చేపాక్, బెల్సు రోడ్డు నందలి ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుగారిచే దరిమిలా నోటిఫైచేయబడు తేదీన విచారింపబడును.

ఇండస్ట్రీస్ & కామర్సు డైరెక్టరు, మద్రాసు.

నోటీసు

పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923)

క్రింద మూలమున తెలియపరచున దేమనగా, మద్రాసు నెం. 65 సిడెన్‌హాం రోడు నందున్న ప్రభాకర్ గ్లాస్‌వర్క్సు లిమిటెడ్ తరపున, సదరు కంపెనీ మేనేజింగు ఏజంట్లు, మద్రాసులో వారి గ్లాసు ఫ్యాక్టరీ నడుపుటకు, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయచట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) క్రింద మద్రాసు గవర్నమెంటుకు రు. 2,00,000/-ల ఋణముకొరకు దరఖాస్తు పెట్టియున్నారు. సదరు సహాయము మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల వారు, హాజరయి ఆక్షేపణ తెలుపగోరుచున్నామని తమ ఉద్దేశ్యమును తెలుపుచు ఒక నోటీసును మద్రాసులోని, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు పంపవలసినదిగా కోరబడుచున్నారు. సదరు నోటీసులో తమ పేరు, అడ్రెసు, వృత్తి, తమ ఆక్షేపణకు గల కారణముయొక్క సంగ్రహమైన స్టేటుమెంటు తెలుపవలెను. అట్టి నోటీసు, ఈ నోటీసు ప్రకటింపబడిన తేదీ నుండి ముప్పయిరోజుల లోపల మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు చేరవలెను. ఏవైనా ఆక్షేపణ లున్నయెడల, మద్రాసు, చేపాక్, బెల్సు రోడ్డు నందలి ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుగారిచే దరిమిలా నోటిఫైచేయబడు తేదీన విచారింపబడును.

ఇండస్ట్రీస్ & కామర్సు డైరెక్టరు, మద్రాసు.

టెండరు నోటీసు

కడప మునిసిపాలిటి, కడప

యడల్ల వెంకటాచలంవీధి, (2) షేర్‌ఖాన్ మసీదు వీధి (3) నాగరాజుపేట రోడు నెం. 77 రు 77 ఏ లో మొత్తం 8850 అడుగుల పొడవు డబ్లియు. బి. ఎం. రోడును కొత్తపరచుటతో సహా, బిటుమెక్ పై-కోటెడ్ చిప్పుతో రోడ్లకు సర్ఫేసు మెరుగుపరచుటయు పనికిగాను, 27.9.49 సా. 4 గంటలవరకు సీలుచేసిన షెడ్యూల్లు టెండర్లు కోరబడుచున్నవి. ఎస్టిమేటు మొత్తము రు. 64,800/- లు. టెండరు దారు రు. 1625/- ల ధరావతు సొమ్ము జమ్మచేయవలెను. టెండరు ఫారము 1 కి రు. 3/- ల వంతున చెల్లించి మునిసిపల్ కమిషనరునుండి అవసరమైన టెండరు ఫారము, షెడ్యూల్సు ఇంకను అనుమతించదగిన ఇతర వివరములు ఆఫీసరోజులలో ఉ॥ 11 గంటల నుండి సా. 5 గంటలవరకు ఆఫీసులో పొందవచ్చును.

సి. మునుస్వామి నాయుడు, కమిషనర్ డెలిగేటు 5.9.49

సర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారి 89వ జన్మదినోత్సవం

బొంబాయి, సెప్టెంబరు 15: భారత పరిశ్రమల పితామహులు సర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారు రేపు ఇక్కడ తమ జన్మదినోత్సవం జరుపుకుంటారని తెలుస్తున్నది. నిన్న సాయంత్రం మా విలేఖరి వార్డెన్ రోడ్డులో ఉన్న వారింటికి వెళ్ళేసరికి వారు ఎప్పటిలాగే కార్యనిమగ్నులై ఉన్నారు.

మైసూరు మాజీ నివాసులు సర్. విశ్వేశ్వరయ్యగారు మా విలేఖరితో ఇలాగ అన్నారు.'' 70 ఏళ్లు మానవునికి విధి విహితమైన ఆయుర్దాయం. 80 ఏళ్ళవయస్సు వచ్చేటప్పటికి పరలోక ప్రయాణానికి సన్నద్ధులమై ఉండాలి నేను చాలా క్రిందటనే పనిలోనించి విరమించి ఉండవలసింది. కాని ఏదో పని చేస్తూండడంవల్ల నే నేన్ను ఆరోగ్యంగా ఉన్నాను.

మోక్షగుండం విశ్వేశ్వరయ్యగారు అఖిలభారత పారిశ్రామికుల సంస్థకు అధ్యక్షులు. ఆసంస్థవారు రేపు ఆయన జన్మదినోత్సవ సందర్భంలో ఒక ఉత్సవం చేస్తున్నారు.

భారతదేశం పారిశ్రామికంగా ఏమైనా అభివృద్ధి చెందిందా? అని మావిలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా వారిలాగ అన్నారు. "లేదు, ఎంతమాత్రము అభివృద్ధి చెందలేదు. ఆంగ్ల ప్రభుత్వ కాలంలో మనకు ఎన్నో ఇబ్బందులుండేవి. ఇప్పుడు మన పరిపాలకులు ఏదో చేదామనుకుంటున్నారు. పరిశ్రమలలో ఏమీ అభివృద్ధి కనబడలేదు. అసలు విషయం ఒకటి చెప్పాలి. మన ప్రజలకు కష్టించి పనిచెయ్యడం ఇష్టంలేదు. అసలు పనిలోఉన్న కొప్పతనం మనవారికి తెలియదు. క్రమశిక్షణ ప్రకారం పనిచేస్తూంటే ఎప్పుడూ మన ఆరోగ్యం తిన్నగాఉంటుంది. మనలో ఉన్న బద్ధకమే మనం వెనకబడి ఉండడానికి కారణము."

సర్. ఎమ్. విశ్వేశ్వరయ్యగారు ఇంకా ఇలాగ చెప్పారు." భారత పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే నా జీవితాదర్శము మన సంపద అభివృద్ధిపొందాలంటే భారీ పరిశ్రమలు బాగా వ్యాపించాలి. సంవత్సరంలో సగభాగం పనిలేనివారికి పని కల్పించాలంటే సాధారణ పరిశ్రమలు కూడా పెంపొందించాలి. మన ప్రభుత్వం పరిశ్రమలు అభివృద్ధిచెయ్యాలని అనుకుంటున్నదిగాని, ఆ విషయంలో ఇంతవరకు ఏమీ చెయ్యలేదు."

డెటిన్యూల విడుదలకు మరొక సలహా సంఘం

చెన్నపట్నం, సెప్టెంబరు 14: మదరాసు ప్రజారక్షణక్రింద ఉన్న డెటిన్యూలకేసుల విచారించి త్వరగా ఆ చట్టం సెక్షను 2(1) క్రిందఉన్న కేసులను, డెటిన్యూల కేసులను శీఘ్రముగా పరిష్కరించుటకు మద్రాసు ప్రభుత్వంవారు కే. పి. లక్ష్మణరావు, కె. గట్టి కృష్ణమీనన్, పి. వి. సుబ్బారావు (రిటైర్డు కలెక్టరు)గారలు గల ఒకసంఘమును నియమించిరి.

నాటక కళోద్ధరణ సంఘం

నాటక కళోద్ధరణ సంఘంవారు 22,23 నుంతేదీలు, 24,25 తేదీలు బళ్లారి, 26,27 కర్నూలు, 28, తేదీ అనంతపురం సంచారం చేసెదరు.

సత్యసంధత

మదరాసు, సెప్టెంబరు 14: గౌ॥ ఎన్. సంజీవరెడ్డిగారు, న. ఎం. సి. ఎ. యందు నిన్న సాయంకాలం ఉపన్యసించుచు, బహిరంగసభలయందుపన్యసించుటకు, ప్రజల నాకర్షించుటకు వాగ్ధోరణియే ప్రధానావసరం కాదనియు, సత్యసంధత యెక్కువగ ఆకర్షించుననియు, గాంధిజీ సత్యసంధతయే వేలాదివేలప్రజల నాకర్షించెననియు, చెప్పిరి. స్వరాజ్యం బాగుగ నిర్వహించే భాగ్యతి అందరిపై గలదు. ప్రతివ్యక్తి ధర్మపరుడు సత్యసంధత కల్గి చరించుచో ఇండియా బాగుగ అభివృద్ధి చెందగలదనిరి.

ఉద్యోగ వార్తలు

చెన్నపట్నం, సెప్టెంబరు 14: కోయిల్‌పట్టి నెలవనుంచి రాగానే తూ. గో. జిల్లా మద్యనిషేధాధికారిగా పనిచేయుదురు. జి. వరదాచారిగారు డెప్టి మద్యనిషేధాధికారిగా పనిచేసెదరు. జి. వి. రంగారెడ్డిగారు సి. దాస్‌గారి స్థానే కృష్ణా మద్యనిషేధాధికారిగా నియమింపబడెదరు. డి. సి. దాస్‌గారు అనంతపురం లో ఛార్జి తీసుకోవడంతోటే ఎం చలపతిరావుగారు పశ్చిమ గో॥ జిల్లా మద్యనిషేధాధికారిగా వేణుగోపాలన్‌గారి స్థానే నియమింపబడిరి. వేణుగోపాలన్‌గారు డెప్టి మద్యనిషేధాధికారిగా పనిచేయుదురు.

ప్రపంచ జనాభాలో 4వవంతు అవధ్యులు

డాక్టర్ హెన్రీ కెజ్లర్ ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 14: 'యుద్ధప్రమాదంవల్లగాని, వ్యాధులు మొదలైన కారణాలవల్లగాని, ప్రపంచ ప్రజలలో నూటికి 25మంది కళ్లూ కాళ్లూ లేని అవధ్యులైపోయారు' అని అంతర్జాతీయ అవధ్యరక్షణా సంఘం అధ్యక్షులు, ఈ వేళ యిక్కడ తెలియజేస్తున్నారు.

ఈ అవధ్యరక్షణసంఘాన్ని 1939 లో న్యూయార్కునగరంలో స్థాపించారు. ఇప్పుడు ఈ సంఘం తాలూకు 13 ఉపసంఘాలు ప్రపంచం వివిధ ప్రాంతాలలో పని చేస్తున్నయ్.

జపాన్, ఫిలిప్పైన్సు, హాంగ్‌కాంగ్, బాంకాక్ మొదలైన ప్రాంతాలలో పర్యటించి డాక్టర్ కెజ్లర్ నిన్ననే ఇక్కడికి వచ్చారు ఈ వేళ ఇక్కడ పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రసంగించుతూ ఆయన ఇలా తెలియజేశారు

'జీవనస్థాయి యెంతో అభివృద్ధిలో వున్నదని గర్వపడుతున్న ఒక అమెరికాలోనే దాదాపు 280 లక్షల మంది అవధ్యులున్నారు. అవధ్యరక్షణ సంఘం తరపున పని చేస్తున్న చికిత్సాకేంద్రాలలో జరుగుతున్న పరిశోధనలనుబట్టి, సరియైన చికిత్సగనకచేసి అనువైన వృత్తివిద్యను గనుక చేర్పితే ఈ అవధ్యులు ప్రభుత్వానికి యెంతో సహాయభూతంగా వుంటారనీ తేలుతున్నది. కడచిన యుద్ధతరుణంలో వీరు రకరకాల ఫాక్టరీలలో చేరి ప్రభుత్వానికి యెంతో సాయపడ్డారు.

అవధ్యరక్షణ సంఘం తాలూకు ఉపసంఘాలు ఈ తూర్పు రాజ్యాలలో స్థాపించే నిమిత్తం, ప్రస్తుతం నేను ప్రాంతాలలో పర్యటించుతున్నాను. ఇతర పౌర సంఘాలుగనుక ముందుకువచ్చి ఈ కార్యక్రమానికి పూనుకుంటే ప్రభుత్వాలుకూడా ఇందుకు సాయపడతై. నేను రేపు ఢిల్లీ వెడుతున్నాను. బొంబాయి కరాచీ నగరాలు చూస్తాను' అన్నారు.

ప్రధాని నెహ్రూకు బర్మా నాటుకోటి చెట్టియార్ల విజ్ఞప్తి

చెట్టినాడు, సెప్టెంబరు 14: బర్మా నాటుకోటి చెట్టియార్ల సంఘం తాలూకు భారతీయ సలహా సంఘంవారు, ప్రధాని నెహ్రూకు ఒక తంతివార్తను అందజేశారు. బర్మాలోని భారతీయ 'భూస్వాములకు రావలసిన ముదరాలవిషయమై ఆప్రభుత్వంతో సంప్రదింపు ప్రారంభించే నిమిత్తం, ఒక రాయబారవర్గాన్ని బర్మాకు పంపే యేర్పాటు చేయించవలసిందని ఆ తంతివార్తలో విజ్ఞప్తి చేశారు.

బర్మాప్రభుత్వం భూములను జాతీయం చేస్తూ ప్రకటించిన చట్టంలో ముదరాల నిర్ణయించే విషయంలో ప్రత్యేక సంఘాన్ని నియమించాలని ఒకఅంశాన్ని చేర్చారు. దాన్ని పురస్కరించుకుని ఇప్పుడు బర్మా ప్రభుత్వం పదిమందిసభ్యులతో ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించింది. ఆవార్తను తెలియజేస్తూ బర్మా నాటుకోటి చెట్టియార్ల సంఘం నెహ్రూకు పై విజ్ఞప్తిని పంపవలసింపగా తన సలహా సంఘాన్ని ఆదేశించింది.

లోగడ భారతప్రభుత్వం రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారి నాయకత్వంక్రింద, ఈ విషయమై సంప్రదింపులు జరపటానికిగాను, ఒక రాయబారవర్గాన్ని బర్మాకు పంపటానికి ప్రయత్నించింది కాని బర్మాప్రభుత్వం కోరికమైని ఈ రాయబార కార్యక్రమాన్ని 1949 ఫిబ్రవరి 1వ తేదీన నిలిపి వేశారు.

బర్మాలో, దాదాపు 90 కోట్లరూపాయల విలువగల 80 లక్షల యకరాలభూమి భారతీయుల హక్కు ఘర్షాలలోవున్నది వీరిలో చాలమంది నాటుకోటి చెట్లు

సైతంతివార్తవకళ్లురాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారికీ, భారత విదేశాంగ కార్యదర్శి గిరిజాశంకర్ బాజ్‌పాయ్ గారికికూడా అందజేశారు.

కాకర్ల నాగభూషణం గారి హత్య

తెనాలి, సెప్టెంబరు 13: ఈతాలూకా అంగలకుదురు వాస్తవ్యులు కాకర్ల నాగభూషణంగారు మొన్న 9 వ తేదీర్యాత్రి 11 గంటల సమయమున బజారునుండి యింటికి వస్తుండగా ఎవరో హత్య చేసిరి. శవమును తెనాలి జనరల్ హాస్పిటలుకు తీసుకొనివచ్చిరి. పంచాయతీ జరిగినది. హత్యసందర్భంలో ఆయన ప్రక్కనవున్న ఒకవ్యక్తికి కొద్దిపాటి దెబ్బలుతగిలి తప్పించుకోగలిగాడని తెలిసినది. ఆ వ్యక్తివ్వారా కొందరిపేర్లు పోలీసువారికి తెలిసినట్లున్నూ ఆ వ్యక్తులు పరారీలోనున్నట్లున్నూ తెలియుచున్నది. పోలీసువారు దర్యాప్తు గావించుచున్నారు. (స్వ. వి.)

కరిఎద్దల హత్యకేసు విచారణ

ముద్దాయిలను విడుదలచేస్తు కర్నూలు జిల్లాజడ్జి తీర్పు

కర్నూలు, సెప్టెంబరు 11: "అప్రూవరు తన ఒప్పుకోలును అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రీటు, ఎదుట నిర్బంధముచేతనో లేక యితర ప్రేరేపణ చేతనో చేసియుండవచ్చును. అతని ప్రకటన మాత్రం అసత్యములతో నున్నదేగాక అది ఐచ్ఛికంగా చేసినట్లు కనుపించుట లేదు. అని కర్నూలు సెషన్సు జడ్జి ఎం. రామానుజాచారిగారు సంబ్యాలతాలూకా కరియెద్దల గ్రామానికి చెందిన ఎన్. సి. మహానందిరెడ్డి, అతని అల్లుడు రామిరెడ్డి, అతని కుమారుడు బుగ్గారెడ్డిలపై ఐ. పి. సి. 302,201 సెక్షన్ల కింద పెట్టబడిన కేసులో తీర్పు చెప్పుతూ అన్నారు.

ప్రాసిక్యూషన్ వారి కథనం ప్రకారం గత సంవత్సరం నవంబరు నెల 5వ తేదీన రెండెడ్డుద్దాయి అయిన రామిరెడ్డి మూడవ ముద్దాయి అయిన బుగ్గారెడ్డి వారి నౌకరు అయిన బుచ్చిరెడ్డి కలసి, ఒకటవ ముద్దాయి మనుమడైన శివారెడ్డిని ఒకటవ ముద్దాయి యింటి వెనుక నున్న పసుపుల గొట్టములోలిపికి తీసుకొని వెళ్ళి, అతని గొంతుపిసికి గ్రామం వెలుపల ఉన్న ఒక బావిలో పారవేసినారనీ, యిందుకు ఒకటోముద్దాయి తోడ్పడెననీ తెలుపబడెను. చంపబడిన శివారెడ్డి తన చెల్లెలును మూడవ ముద్దాయి అయిన బుగ్గారెడ్డికి యిచ్చి పెండ్లిచెయ్యటానికి అంగీకరించక పోవటమే యీనేరానికి హేతువని తెలుపబడెను.

ఈ కేసుకు అప్రూవరుగా తీసుకొనబడిన బుచ్చిరెడ్డి తన నేరమును అంగీకరించి అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రీటుగారి యెదుట, కింది కోర్టులోను యిచ్చిన వాగ్మూలమునకు వ్యతిరేకంగా సెషన్సు కోర్టులో యిచ్చుచు నేరమును గురించి తనకు ఏమీ తెలియదనీ పోలీసు వత్తిడివల్ల అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రీటు కోర్టులోను కింది కోర్టులోను అసత్య ప్రకటన చేసినానని చెప్పెను. జడ్జిగారు తమ తీర్పులో బుచ్చిరెడ్డిపై ఏదో వత్తిడి లేదా ప్రేరేపణ జరిగి యుండవలెనని అతని ప్రకటన అసత్యమైనదే గాక ఐచ్ఛికంగా చేసినది కూడ కాదనీ అన్నారు.

ప్రాసిక్యూషన్ వారు లేనిపోని సాక్షులను తెప్పించి గణనమునకు బదులు పరిమాణము తెక్కించిరనీ, స్వదేశీయులుగా వచ్చి సాక్ష్యము యిచ్చిన వారు గానీ, అప్రూవరు చెప్పిన దానిని బలపరచుట గాని జరగలేదనీ అప్రూవరు చెప్పిన దానిలోని అవకతవకల వల్ల అది అబద్ధమైనదని బుజువైనదనీ జడ్జి గారు తమ తీర్పులో తెలియజేసి, ముద్దాయిలు నిర్దోషులని అసెసర్లు చెప్పిన దానితో ఏకీభవించుచు ముగ్గురు ముద్దాయిలను వదలి వేసిరి. (స్వ వి)

హరిజన వసతి గృహాలకు స్థలం మంజూరు

నిడదవోలు, సెప్టెంబరు 11: పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు జనాబ్ షేక్ అహమ్మద్ సాహెబ్ గారు కొవ్వూరు తాలూకా చాగల్లు గ్రామంలోని సుమారు 7 యకరముల బంజరు భూమిని హరిజన వసతిగృహాలకు మంజూరు చేశారు. (స్వవి)

నరసీపట్నం ఏజన్సీ మహాజనసభ

అనకాపల్లి, సెప్టెంబరు 10: ఆంధ్ర రాష్ట్ర కిసాన్‌కాంగ్రెస్ ఆదేశానుసారం దక్షిణబర్మాఖజిల్లా రైతుకాంగ్రెస్ కార్యదర్శి ఛీసెట్టి అప్పారావు, వడ్డాదిబుచ్చి కూర్మనాథం, సూరిశెట్టి అప్పారావు, దాడి జగన్నాథంగార్లు కలసి గతమంగళవారంనాడు గంగరాజుమాడుగుల సంతలో ఏజన్సీ మహాజనసభ జరిపారు. ఛీసెట్టి అప్పారావుగారు అధ్యక్షతవహించారు. ఏజన్సీ ప్రజలపరిస్థితులనుగురించి అప్పారావు కూర్మనాథంగార్లు ప్రసంగించారు. తత్ఫలితంగా రాజలాంఛనములు, గ్రామాధికారుల కిచ్చు పెండ్లికట్నములు, విడాకుల జరిమానాలు, వెట్టిచాకిరిలు మాన్పించాలనీ, జనాభానుసరించి పోడు వ్యవసాయ హక్కులు తగినంత ఆదనంగా సాగుచేసుకొనుటకు అవకాశమివ్వాలని విద్యాభివృద్ధికై పాఠశాలలు పెట్టించాలనీ, బాటలు వేయించాలనీ, ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలుచేశారు గూడెం తాలూకా ఏజన్సీ రైతుకాంగ్రెస్ సంఘంస్థాపించుటకు నిర్ణయించి, పాండే ఛీమేశ్వరరావు అధ్యక్షులుగా ఒక తాత్కాలిక ఆర్గనైజింగుకమిటీ స్థాపించబడింది

పొన్నూరు, సెప్టెంబరు 12: సూరిశెట్టి పున్నయ్య, వెంకటేశ్వర్లు అను వారు మామిళ్ళపల్లి గ్రామంలో తాళ్ళతోపునుంచి పూట తెస్తుండగా మద్యనిషేధ నరిన్స్‌పెక్టరు ఎ. శివనాగయ్యగారువారిని అరెస్టుచేసి కేసుపెట్టారు. సబ్ మాజిస్ట్రీలు టి. వి. సుబ్బారావుగారు వారికి పదిరు 50 లు జరిమానా విధించారు

జపాన్ శాంతి ఒడంబడిక

ఆచిసన్ బెవిన్ అంగీకారం

వాషింగ్టన్, సెప్టెంబరు 14: జపాన్ శాంతి ఒడంబడిక ఒకటి అత్యవసరమని తాను, బ్రిటిషు విదేశాంగ మంత్రి బెవిన్ అంగీకారానికి వచ్చినామని అమెరికా కార్యదర్శి డీను ఆచిసన్ నేడు చెప్పెను.

ఈ శాంతి ఒడంబడికకు సంబంధించి అడిగిన ప్రశ్నలకుసమాధానంగా "ఈ విషయం చాల అత్యవసరమైనదని మేము భావించాము. కార్యక్రమ విధానాన్ని గురించి రెండు సంవత్సరాల కిందట మేము ప్రాథమిక సంభాషణలు జరిపాము. కొత్త విషయాలేమైనా సాధించ గలమేమో నని తిరిగి విషయాన్నంతటినీ సమగ్రంగా పరిశీలిస్తున్నాము. అని ఆచిసన్ చెప్పెను.

రష్యాతో ప్రమేయం లేకుండా పశ్చిమ రాజ్యాలు యీ విషయంలో ముందుకు పోయే అవకాశం ఉన్నదా అని అడుగగా యీ విషయం సంబంధమున్న దేశాలన్నిటినీ కలుపుకోవాలనే మా ప్రయత్నం అనెను. ఇది కుదరక పోయిన పక్షంలో ఏమి చేయాలి అన్నదానినిగురించి ఏమీ ఆలోచించ లేదనెను.

జర్మనీ, ఆస్ట్రియా, మూరప్రాచ్యాలలో తమ సమస్యలనుగురించి చర్చించటానికి గాను ఫ్రెంచి విదేశాంగ మంత్రి రాబర్టు షూమన్ రాక కొరకు ఎదురు చూస్తున్నామనీ ఆయన నేటి రాత్రి రావచ్చుననీ కూడ ఆచిసన్ చెప్పెను. మూరప్రాచ్య సమస్యను నిష్పక్షపాతముగా బెవిన్ పరిష్కరించేశారా అని అడుగగా ఆచిసన్ నవ్వి అది చాల పెద్ద మాట. ఆ విషయం మీద మేము దీర్ఘ చర్చ జరిపాము." అని చెప్పెను.

దెందులూరు పిర్కాలో అభివృద్ధి కార్యక్రమం

అభివృద్ధి సంఘతీర్మానాలు

ఏలూరు, సెప్టెంబరు 12. దెందులూరు పిర్కా అభివృద్ధి సంఘసమావేశము గోపన్నపాలెంలో ఎం. కరియప్ప (డిప్యూటీ కలెక్టరు) అధ్యక్షతను జరిగింది. మోతే నారాయణరావు, తల్లాప్రగడ ప్రకాశరాయుడు, చలసాని అంజయ్య, తోలుగంటి వెంకట్రామయ్య జ. వాలయ్య పంతులు (జిల్లా ఆరోగ్యశాఖాధికారి) ఆర్. ఎస్. కేశవరావు (జిల్లా వైద్యశాఖాధికారి) జి. వేణుగోపాలం, (జిల్లా మద్యనిషేధ శాఖాధికారి) ఎం. భాస్కరం (ప్రత్యేక అభివృద్ధి అధికారి) గార్లు హాజరయ్యారు.

ఫిర్కాలో కూరగాయల ఉత్పత్తిని ప్రోత్సహించేనిమిత్తం ఉచితంగా విత్తనాలు పంచిపెట్టేందుకు రు. 50/- ఇవ్వవలసిందని కలెక్టరుగారిని కోరుతూనూ, ఫిర్కాకు ప్రత్యేకించిన వ్యవసాయపరికరాలన్నిటినీ, జిల్లా వ్యవసాయశాఖాధికారి వెంటనే ఫిర్కా డెవలప్‌మెంటు అధికారివశం చేయవలసిందనీ, వారు ఫిర్కా ప్రత్యేక అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ సహాయంతో ఫిర్కాలో న్యాయంగా పంపకంచేసేబాధ్యత వహించవలెననీ తీర్మానించారు.

ఫిర్కాలో నీటివనర్లు అభివృద్ధిచేయగల అవకాశాలను పరిశోధించేందుకు, అరులలోవున్న పనులను 2 నెలలోపూర్తి చేసేందుకు, ప్రత్యేకంగా ఫిర్కాకొకమైనరు ఇరిగేషన్ ఓవర్సీరును నియమించవలెనని ఒకతీర్మానము, ఫిర్కాలో దంపుడుబియ్యం సరఫరా క్రమంగాజరిగే నిమిత్తం, ప్రస్తుతమున్న పైరేటువర్తకులకుబదులు, సహకారిసంఘములనే బియ్యపుచిల్లరవర్తకులుగా నియమించవలసిందని జిల్లా సప్లైఅధికారిని కోరుతూ ఒక తీర్మానము, ఫిర్కా ఉపయోగానికి వాటర్‌సీల్ మరుగుదొడ్డిపకలు 40 కొనే నిమిత్తం రు. 100/- మంజూరు చేయవలసిందని కలెక్టరుగారిని కోరుతూ ఒక తీర్మానము చేశారు. (స్వ. వి)

వెంకట వరదరాజపురం

సోంపేట తాలూకా హరిజన మహాసభ తా. కౌం. అధ్యక్షుడు సిందిరి రామస్వామిగారి అధ్యక్షతను 11వ తేదీన ఇక్కడ జరిగెను తా. డి తహశీలుదారు జి.వి. నరసింగరావు ప్రారంభోత్సవముజరిపిరి. మలిపెద్ది కృష్ణమూర్తిగారుపతాకోత్సవము జరిపిరి. డి. దాసన్నపట్నాయకు, గొరకల సూర్యనారాయణ నిరిపురం గురుమూర్తి ఆచారి, డి దానయ్య; వి. వరసింగరాజు, అప్పలుసూపాలు మున్నగువారలు హరిజన, గిరిజన ఐక్యతగూర్చి ఉపన్యసించిరి. ఆహ్వానసంఘము తరపున కొత్తపల్లి నర్సయ్యగారు మొదలయినవారు హరిజన పౌరస్వత్వపు హక్కులు గూర్చియు, హరిజనులు మున్నుంగు అలవర్చుకొను విధానములు గూర్చియు ఉపన్యసించిరి. అధ్యక్షుని అంత్యోపన్యాసము తదుపరి తీర్మానములు చదివి ఆమోదించిన పిమ్మట సభ చెదరగినది.

భారతదేశములో ఫ్రెంచి వలసలు

ఫ్రెంచిప్రభుత్వంఅభిప్రాయం

పారిస్, సెప్టెంబరు 14: ఫ్రెంచి సమాఖ్యలోని భాగంగా, భారతదేశంలోని ఫ్రెంచిప్రాంతాలకు ఒకప్రత్యేక స్థాన మివ్వవచ్చుననే అభిప్రాయాన్ని ఫ్రెంచిప్రభుత్వం ఇంకా వదులుకోలేదని ఫ్రెంచిప్రచురణశాఖా కార్యదర్శి పాంకాయ్ మిట్టరాండ్ ఈ వేళ ప్రకటించారు. ఆయనఇంకా ఇలా తెలియజేస్తున్నారు.

'ఇదే అభిప్రాయాన్ని, ఫ్రెంచిభారత వ్యవహారాలనుగూర్చి విచారించటానికి గాను ఈ వేళ యేర్పాటుచేయబడిన మంత్రివర్గసమావేశంలో, వలసశాఖామంత్రి పాల్‌కాస్టే ఫ్లారెట్ తెలియజేశారు' అన్నారు. మంత్రివర్గ సమావేశానంతరం వచ్చిన ప్రకటనలో.

'చంద్రనగరం భారతదేశంలో వుండిపోవటానికి నిర్ణయించిన అనంతరం భారతదేశపు ఫ్రెంచివలసలలో పెంపొందిన పరిస్థితిని, వలసశాఖామంత్రి మంత్రివర్గసమావేశంలో వివరించారు. నాలుగు నగరాలలోనూ జరుగవలసివున్న ప్రజామోదస్వీకరణ విధానాన్నిగురించి, వివరించారు. ముఖ్యంగా ఈ కార్యక్రమం అంతర్జాతీయ న్యాయస్థానం అధిపత్యాన జరుగాలనేవిషయాన్ని వక్కాణించారు. ఆ పైన విదేశాంగమంత్రి, ఇటీవల, ఈ ప్రాంతాలలో ప్రభవించుతున్న ఆర్థిక, నౌకాయానసంబంధముల సమస్యలను వివరించారు' అని ప్రకటించారు.

'నౌకాయాన సమస్యలంటే యేమిటి? అన్న ప్రశ్నకు, ఫ్రాన్సునుంచి ఇండోనీషియాకు వెళ్ళేపడవలు, భారతదేశపురేవులలో మాకాంచేసే విషయమై వస్తూన్నయిబ్బందులై ఉండవచ్చును.' అని మిట్టరాండ్ అన్నారు.

సమితిసభకు అగ్రరాజ్య విదేశమంత్రులు

వాషింగ్టన్, సెప్టెంబరు 13: అగ్రరాజ్య విదేశాంగమంత్రులు నలుగురూ సెప్టెంబరు 20 వ తేదీన ప్రారంభమయ్యే ఐ. రా. సమితి సర్వసమావేశానికి హాజరు కానున్నారని అమెరికన్ విదేశాంగ శాఖోద్యోగి ఒకరు నేడు వెల్లడించారు. వారు ప్రత్యేకంగా సమావేశమై జర్మన్ సమస్యలను చర్చిస్తారో లేదో ఇంకా నిశ్చితంకాలేదనికూడా అతడన్నాడు.

నోటీసు

మద్రాసు న్యాయస్థానము కోర్టు

దావా నెం 2817 ఆఫ్ 44

వాది వి వరదరాజులు రాయుడు

ప్రతివాది ఎం సుబ్రహ్మణ్యం రాయుడు

కాశా పరిష్కారము తాలూకు

బాకీ రు 283-15-0 లు రాబట్టుకొనుటకు పైదావా వేయబడి 8-వ జడ్జీగారి యెదుట 21-9-49 ఉదయము 11 గంటల కు పరిష్కారమునకు వాయిదా వేయబడినది

టి. కే రంగస్వామి,

వాదితరపు కౌన్సెల్

ఉబ్బసం మందు

చిత్రకోట కొండ మూలిక

దీనిని 4-10-49 తేదీ పూర్ణిమనాడు తీసుకుంటే ఒక మోతాదుతో ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. ఇంగ్లీషులో గాని హిందీలో గాని వ్రాయవలెను

SWAMI DARSHNANAND
AYURVEDASHRAM (regd)
P. O Chitrakot (Banda) U P

పడకమీద నాలెములు మరియు అటవస్తువులు

కొన్నికొన్ని అటవస్తువులను మిక్కిలిప్రమాదకరమే ఉండినవో ఆరోగ్యమునకు హానికలుగజేయవని తెలియజేయుచున్నది ఎలగనుండుటకుగాని తయారుచేసిన అటవస్తువులు నాణ్యతారంగ్రహణకు దురవస్థగింపుమను పెద్దపాము ఇట్టి విషయములందు అంతర్యము చేయుగూడదు ఏల్లప్పుడు చిన్న చిన్న నాలెములను తరచుగా మింగుచుండుట కేవలము చిట్టుప్రక్కల ఆరోగ్యమునకు, నాలెములందుకుగల విద్యలను నిర్జరోపయోగపడదు

రుబీ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్

జీవితము, అగ్ని, నౌక, ప్రమాదము విమానము, విమానప్రయాణీకులు, మోటారులపై ఇతరులకు నష్టపరిహారము ఆపదలు, టిటి భీమా.

రిజిస్టర్డు ఆఫీసు : 21 దర్యాగంజ్, ఢిల్లీ.
మద్రాసు : 337 తంబుచెట్టివీధి టి టి
మదురై : 87 సౌత్‌

నోటీసు

మద్రాసు స్మాల్ కాజ్ కోర్టు
దావా నెం 2914 ఆఫ్ 49.

వాది: టి. వీ. ఎస్. ఆర్మ్యుగ నాడార్.
ప్రతివాది: కృష్ణన్ చెట్టి, వీరరాఘవపురం, తిరుత్తని తాలూకా, చిత్తూరు జిల్లా.

పై దావా రు 42/-లు ఖర్చులతో రాబట్టుకొనుటకు తేదీ 3-వ జడ్జీగారి యెదుట 26-9-49 విచారణకు వాయిదా వేయబడినది.

ఆర్. తిరుమలై త్రాతాచారియార్,
వాది తరపు అడ్వొకేటు.

నోటీసు

పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922
(ఆక్టు V ఆఫ్ 1923)

ఇందు మూలమున తెలియపరచునదేమనగా, గుంటూరు టుబాకో లిమిటెడ్., తరపున మేనేజింగు డైరెక్టరయిన శ్రీ టి. ఎం. రంగాచారిగారు, పొగాకు కూరించుటకు, తమ ఫ్యాక్టరీ గుంటూరులో పనిచేయుటకును కంపెనీ ప్రస్తుత ఋణములు తీర్మానం చేయుటకును, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయచట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) క్రింద మద్రాసు గవర్నమెంటుకు, రు 2,50,000/-ల ఋణము నిమిత్తము దరఖాస్తు పెట్టుకొనియున్నారు. సదరు సహాయము మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల వారు, హాజరయి ఆక్షేపణ తెలుపగోరుచున్నామని తమ ఉద్దేశ్యమును తెలుపుచు ఒక నోటీసును మద్రాసులోని, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు పంపవలసినదిగా కోరబడుచున్నారు. సదరు నోటీసులో తమ పేరు, అడ్రెసు, వృత్తి, తమ ఆక్షేపణకు గల కారణముయొక్క సంగ్రహమైన స్టేటుమెంటు తెలుపవలెను. అట్టి నోటీసు, ఈ నోటీసు ప్రకటింపబడిన తేదీ నుండి ముప్పయిరోజుల లోపల మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు చేరవలెను. ఏవైనా ఆక్షేపణ లున్నయెడల, మద్రాసు, చేపాక్, బెల్సు రోడ్డు నందలి ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుగారిచే దరిమిలా నోటిఫైచేయబడు తేదీన విచారింపబడును.

ఇండస్ట్రీస్ & కామర్సు డైరెక్టరు,
మద్రాసు

నోటీసు

పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయ చట్టము 1922
(ఆక్టు V ఆఫ్ 1923)

ఇందు మూలమున తెలియపరచునదేమనగా, మద్రాసు నెం 65 పిడెక్ హౌస్ రోడు నందున్న ప్రభాకర్ గ్లాస్‌వర్క్సు లిమిటెడ్. తరపున, సదరు కంపెనీ మేనేజింగు ఏజంట్లు, మద్రాసులో వారి గ్లాసు ఫ్యాక్టరీ నడుపుటకు, పరిశ్రమలకు మద్రాసు ప్రభుత్వ సహాయచట్టము 1922 (ఆక్టు V ఆఫ్ 1923) క్రింద మద్రాసు గవర్నమెంటుకు రు 2,00,000/-ల ఋణముకొరకు దరఖాస్తు పెట్టియున్నారు. సదరు సహాయము మంజూరు చేయుటకు ఎవరికైనా ఆక్షేపణ లున్నయెడల వారు, హాజరయి ఆక్షేపణ తెలుపగోరుచున్నామని తమ ఉద్దేశ్యమును తెలుపుచు ఒక నోటీసును మద్రాసులోని, ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు పంపవలసినదిగా కోరబడుచున్నారు. సదరు నోటీసులో తమ పేరు, అడ్రెసు, వృత్తి, తమ ఆక్షేపణకు గల కారణముయొక్క సంగ్రహమైన స్టేటుమెంటు తెలుపవలెను. అట్టి నోటీసు, ఈ నోటీసు ప్రకటింపబడిన తేదీ నుండి ముప్పయిరోజుల లోపల మద్రాసులోని ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుకు చేరవలెను. ఏవైనా ఆక్షేపణ లున్నయెడల, మద్రాసు, చేపాక్, బెల్సు రోడ్డు నందలి ఇండస్ట్రీస్ అండ్ కామర్సు డైరెక్టరుగారిచే దరిమిలా నోటిఫైచేయబడు తేదీన విచారింపబడును

ఇండస్ట్రీస్ & కామర్సు డైరెక్టరు,
మద్రాసు

బహిరంగ వేలము

పార్కు ఫెయిర్ అండ్ ఎగ్జిబిషన్
1949-50

పార్కు ఫెయిర్ స్పోర్ట్సు అండ్ ఎగ్జిబిషన్ సందర్భమున అన్ని ప్రదర్శనములకు, గేటుపద్ద రుసుములు వసూలు చేసికొనుహక్కుకు, వాయిదా వేయబడిన బహిరంగ వేలము "మూర్ పావిలియన్" వద్ద 18-9-49 ఆదివారము ఉ 9 30 గం. లకు జరుగును.

డి. దేవశిఖామణి మొదలియార్,
ఎఫ్ సి ఐ
ఓ. ఏ రబ్, జి. ఏ, (అనర్సు)
జాయింట్ ఆనరరీ శెక్రటరీస్, ఎస్ ఐ ఏ ఏ లిమిటెడ్, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, Thamba Chetty St. Madras

'న్యాయమైన విదేశీసరుకును అమెరికా కొంటుంది'

అంతర్జాతీయ ద్రవ్యనిధి వార్షిక సమావేశంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 13: ప్రపంచ దేశాలన్నీ తమతమ ఉత్పత్తులనూ, సాధన సహాయాలనూ పరస్పరం ఇచ్చిపుచ్చుకోవాలి. మేము తయారు చేసేవాటిలో ఉత్తమమైన వాటిని మీరు కొనాలనీ మేము కోరుతున్నాము. అదే విధంగా మీరు తయారు చేసేవాటిలో ఉత్తమమైన సరకులను మేము కొంటాము. ఈవిధంగా ప్రపంచ వాణిజ్యంలో త్రోకం కదిలేట్లు చేయగలం అని ప్రెసిడెంట్ ట్రూమన్ ఈవేళ అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల గవర్నర్ల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పిల్లడించాడు.

బ్యాంకు డైరెక్టర్ ప్రసంగం

అంతర్జాతీయ ద్రవ్యనిధి మేనేజింగ్ డైరెక్టర్ సుట్ ఈ సమావేశంలో ద్రవ్యనిధి వార్షిక నివేదికను సమర్పిస్తూ, కొన్ని కొన్ని దేశాలు తమ ద్రవ్యాల విలువను స్థిరంగా ఉంచటానికి చేసే ప్రయత్నాల వల్ల వాటి విదేశ వ్యాపారం దెబ్బతినగలదని హెచ్చరిక చేశాడు. ఈయన 1946 లో కూడా ఇటువంటి హెచ్చరికనే చేసి ఉన్నాడు.

సమావేశానంతరం పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ అంతర్జాతీయ ద్రవ్య మార్పిడి, డబ్బు చెల్లింపు మొదలైన అంశాలమీద తమ సంస్థ అనుసరిస్తున్న విధానాన్ని గవర్నర్లలో (సంస్థలో ఉన్న వివిధ దేశాల ప్రతినిధులు) ఒక్కరు తప్ప మిగిలిన వారంతా ఆమోదించారనీ, ఆ ఒక్కరెవ్వరో ఊహించుకోవచ్చునని ఆయన తెలియజేశాడు. గవర్నర్లు దూర ప్రాచ్యవాణిజ్యాన్ని ఉద్దరించే విషయమై చర్చించారని ఆయన తెలియజేశాడు.

ఆంధ్రక్షత్రియ యువజనసంఘం

మదరాసు, సెప్టెంబరు 13. ఆంధ్ర క్షత్రియ యువజన సంఘసభ చరపనేరి అను గ్రామంలో (25 మైళ్లు) 11 వ తేదీ ఆలమంద మాధవరాజాగారి అధ్యక్షతన జరిగెను. వారు క్షత్రియధర్మము గూర్చి ఉపన్యసించిరి. కార్యదర్శి ఎస్. ఎల్. వీరరాఘవులు రాజు గారు సంఘాదర్శములగూర్చి ఉపన్యసించిరి. సంఘోద్ధరణకు సభ్యులంతా పాటుపడవలెనని అధ్యక్షులు హెచ్చరించిరి. చుట్టుపట్ల గ్రామాల వారు పెక్కండ్రు, మదరాసునుండి 25 మంది ప్రతినిధులు సభకు వచ్చియుండిరి. ఎ. ఆర్ ఢిల్లీ రాజాగారు వందనము లర్పించుటతో సభముగిసెను.

క్రొత్త ఇంజనులు

నిజాం రైల్వేలకొరకు మూడు ఇంజనులు ఇంగ్లాండునుండి శనివారంనాడు మదరాసు హార్బరులో దిగినవి.

కార్మిక తగవు

మదరాసులోని అపోలియో టైడ్ ప్రింటర్సు, అడిమను ప్రెసులందలి కార్మికులకు యజమానులకు గల తగవును పరిష్కర్త విచారించి చెప్పిన తీర్పులు, 31-1-49 తేదీకి ముందున్న పనివారందరికి 1948-49 సం॥ నకు రెండు నెలల బోనసు యివ్వాలనియు, కరువుభత్యం పెంచవసరం లేదనియు, రూ. 15, 18 లకు తక్కువతేతం ఎవ్వరికి యుండరాదనియు, సమ్మెకాలమున పనివారికి జీతాలు యివ్వనక్కరలేదనియు నిర్ణయించెను.

కాందిశీకులు

సింధినుండివచ్చిన కాందిశీకులను వారికి తెలియనిచోట్లకు పొమ్మని నిర్బంధించరాదనియు, వారికి తెలియని వ్యాపారం చేయమని నిర్బంధించరాదని ప్రభుత్వాన్ని కోరుచును, కాందిశీకులు ప్రభుత్వచర్యపై నిరసనం దెల్పుచు బొంబాయి మున్నగుచోట్లకు పోరాదని పరశురాము జితావందు గారు ప్రకటించుచున్నారు.

ఈజిప్టు బియ్యం

మదరాసు, సెప్టెంబరు 12 ఈజిప్టు నుండి 6180 ట. ఇటలీనుండి 8975 ట. బియ్యం కొచ్చినవేవులో క్రిందటివారం దిగినవి. వాటిలో 350 ట. మదరాసు రాష్ట్రానికి వచ్చును.

గౌ॥ రోమ్ విక్టోరియా గారి సంచార క్రమం.

గౌ॥ జె ఎల్. పి. రోమ్ విక్టోరియా గారు, ఆహారశాఖమంత్రి సెప్టెంబరు 27 నుండి అక్టోబరు 11 వరకు పర్కారులందు సంచారము చేయుదురు.

27 విమానంలో విశాఖలోదిగి, 28-29 కాకినాడ, 30 ఏలూరు, అక్టోబరు 1 విజయవాడ, 2 గుంటూరు, 3 నెల్లూరు, 4 తే. సాయంకాలం ఎక్సుప్రెసులో మదరాసు.

గోపాల పట్నం వద్ద గుడ్సుబండి ప్రమాదం

మూడు పెట్టెలు పట్టాలు తొలగినవి

విశాఖపట్నం, సెప్టెంబరు 14: గత రాత్రి వాల్తేరు స్టేషన్ వచ్చే గుడ్సు రైలు బండి లోని మూడు పెట్టెలు గోపాలపట్నం దగ్గరగా గోపాలపట్నం వాల్తేరు స్టేషన్ల మధ్య క్రాసు పాయింటు వద్ద పట్టాలు తొలగినవి. దీని ఫలితంగా రాత్రి రావలసిన ప్యాసింజరు రైలు బండ్లు నేటి ఉదయం వరకు ఆగిపోయినవి. ఇక్కడ నుండి వెళ్లే ప్యాసింజరు బండ్లు కొన్ని గంటల ఆలస్యం తర్వాత నేటి ఉదయం వాల్తేరు స్టేషన్ నుండి బయలు దేరినవి.

(స్వ వి)

ఆంధ్ర వాణిజ్య సంఘం

మదరాసు, సెప్టెంబరు 12: ఆంధ్ర వాణిజ్యసంఘం అధ్యక్షులుగ తిరిగి శ్రీ గుంటూరు నరసింహారావు ఎం. ఎల్. ఎ. గారు ఎన్నుకొనబడిరి అడివుల పలహా సంఘం సభ్యులుగ సి శేషాచలంగారు ఎన్నుకొనబడిరి.

మోసం

కోయంబత్తూరు నుండి రామకృష్ణన్నాయరు అనువానికి పెర్మిటు యిప్పిస్తానని చెప్పి, ఒక శాకీదుస్తులవాడ, అతన్ని మదరాసు తెచ్చి కోటగుమ్మంలో కూర్చుండబెట్టి సూ 400 పుచ్చుక పారిపోయెను. పోలీసులు అతనికొరకు వెదకుచున్నారు.

యూరపు రాజ్యాల ద్రవ్య మానాల విలువలు పునర్నిర్ణయం కావాలి

ఆర్థికవిలకడసాధనకు ప్రపంచబ్యాంకు అధ్యక్షుడు యుజినీ బ్లాక్ సూచనలు

వాషింగ్టన్, సెప్టెంబర్ 13: ప్రపంచం ఆర్థికంగా నిలవ దొక్కుకోకలగాలంటే యూరప్ దేశాల ద్రవ్యమానాల విలువలు మారటం అవసరమని ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు యూజిన్ బ్లాక్ నేడు అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకుల గవర్నర్ల వార్షిక సమావేశంలో గత సంవత్సర నివేదికను సమర్పిస్తూ సూచించాడు.

ప్రపంచం ఆర్థికంగా నిలవదొక్కుకోటానికి అతడు పాలుగు సూచనలు చేశాడు.

(1) యూరోపియన్ కరెన్సీల విలువలను మార్చాలి (2) వర్తకవ్యాపారాలు ఇంకా స్వేచ్ఛగా, పోటీతో జరగాలి (3) సాంఘిక సహాయ కార్యక్రమాలకు ఏదేశాలూ తమ శక్తిని మించి ఖర్చుపెట్ట కూడదు (4) మార్షల్ పథకం ద్వారా సహాయం చేయబడ్డ డాలర్లను వినియోగించే విషయమై ఉన్న నిర్బంధాలను తొలగించాలి.

"డాలర్లు కొరతగా ఉన్న దేశాలు ప్రపంచ మార్కెట్‌లో పోటీ చేయటానికి తోడ్పడే ద్రవ్య మారకపు రేట్లను నిర్ణయించటం అవసరం. దానివల్ల చాలా క్లిష్ట సమస్యలే ఏర్పడగలవు. కాని వాటిని నివారించటానికి మార్గంలేదు" అని ఆయన హెచ్చరించాడు.

ద్రవ్యనిధి డైరెక్టర్లబోర్డు అధ్యక్షుడు పీర్ మెండెస్ ఫ్రాన్స్ దీనిని సమర్థిస్తూ 1930 ప్రాంతంలో హెచ్చుతగ్గా పారిశ్రామిక మాంద్యం, నిరుద్యోగం ప్రబలకుండా చూడటం అవసరమని హెచ్చరించాడు.

న్యూయార్కు ద్రవ్య మార్పిడిమార్కెట్‌లో పౌనుకిచ్చే డాలర్ల సంఖ్య పెరిగినది. దీనినిబట్టి పౌను విలువ ఇప్పట్లో తగ్గదనే న్యూయార్కు మార్కెటు భావిస్తున్నట్లు కనిపిస్తున్నది.

నేడు అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశంలో దక్షిణాఫ్రికా చేసిన ఒక ప్రతిపాదనను అమెరికా ప్రతిఘటించింది. బంగారు ఉత్పత్తిచేసే దేశాల్లో ఇటీవల తవ్వబడిన బంగారంలో సగాన్ని నిర్ణీతధరలకు పైగా అమ్ముకొనటానికి అనుమతించాలని దక్షిణాఫ్రికా ఆర్థికమంత్రి హాలెంగా ప్రతిపాదించగా అమెరికా ఆర్థికమంత్రి స్నైడర్ ప్రతిఘటించాడు. దక్షిణాఫ్రికా ప్రతిపాదన పరిశీలన నిమిత్తం ఒక ప్రత్యేక కమిటీకి నివేదించబడినది.

ఆస్ట్రేలియా రాయబారి మాకీ దక్షిణాఫ్రికా ప్రతిపాదనను తన ప్రభుత్వం బలపరుస్తుందని తెలియజేశాడు.

ప్రస్తుతం బంగారుధర—అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్ణయించినప్రకారం—ఔన్సు 1 కి 35 డాలర్లు.

అమెరికా ఖజానామంత్రి స్నైడర్ అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచబ్యాంకు డైరెక్టర్ల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, ఆర్థికంగా వెనకపడిఉన్న దేశాలు తమ సొంత సంపదలను సక్రమంగా వినియోగించుకుని, పారిశ్రామికనైపుణ్యాన్ని అభివృద్ధిచేసుకుంటే సేతప్పు, కేవలం అప్పులతీసుకొనటంవల్లనే అని పైకిరాలేవని హెచ్చరిక చేశాడు.

అంతర్జాతీయ ఆర్థికవిధి నివేదిక

'వివిధదేశాల చలామణీ రేట్లు క్రమబద్ధం కావాలి'

వాషింగ్టన్, సెప్టెంబరు 13: "డాలర్ ప్రాంతాలకు ఎగుమతులు పెరగటానికి అనువుగా, వస్తువుల ధరలు తగ్గాలంటే, ప్రస్తుతం వివిధదేశాల మధ్యవున్న చెలామణీ రేట్లు సక్రమంగా నిర్ణీతంకావాలి" అని నేడు ప్రకటించబడిన అంతర్జాతీయ ఆర్థికనిధి నివేదికలో తెలియజేశారు.

"ఒక ప్రత్యేక దేశం యొక్క చెలామణీరేటు సక్రమంగానేవుండి, పశ్చిమార్ధగోళానికి యెగుమతులు పెంపొందటానికి వీలుగానే వుండవచ్చు. కాని అంతమాత్రంచేత దాని దిగుమతులు దెబ్బతినవని చెప్పటానికి అవకాశంలేదు మరోప్రాంతం యొక్క చెలామణీరేటుసక్రమంగాలేనికారణంగాకూడా అలాంటి చిక్కులు కలగటానికి సావకాశంవుంది.

విదేశాలనుంచివచ్చిన సరకులకు డబ్బు కట్టుకునే సమస్య మిగులు, తగులు దేశాలన్నిటికీ వుంటుంది. అందుచేత సక్రమమైన చెలామణీరేట్లు నిర్ణీతం కావటం అన్నిదేశాలకూ అవసరమే. అప్పుడుగాని అన్నిదేశాలూ సరిసమానమైన పద్ధతిలో డబ్బు కట్టుకోవటానికీ, ఎగుమతి దిగుమతులు పెంపుకావటానికీ సావకాశ మేర్పడదు. మిగులుప్రాంతాలు మితవ్యయకార్యక్రమాన్ని ఉన్నతస్థాయిలో వుంచుకుంటూ స్వేచ్ఛావ్యాపారానికి వున్న ఆడ్డంకులన్నిటినీ తొలగించివేయాలి.

'ఇటీవల అమెరికా దిగుమతులుచాలా తగ్గిపోయినై. దీన్నిబట్టిచూస్తే, వెనకబడివున్న ప్రాంతాలన్నీ వెంటనే, తమ డాలర్ పరిస్థితులను చక్కబరుచుకోవటం అత్యావసరమని స్పష్టమౌతుంది.

'తరుగు ప్రాంతాలవారు, ప్రధాన దిగుమతులపైన ఆంక్షలు విధించుతున్నకొద్దీ వారే స్వయంగా ఇబ్బందిపడవలసివస్తుంది అందుచేత సరియైన చెలామణీ పద్ధతులు యేర్పాటై వారిడాలర్ ఎగుమతులు పెరగటానికి సావకాశ మేర్పడటం అత్యావసరం.

'ఒకదేశంయొక్క మారకపురేటు సక్రమంగా లేరపోతే, తక్కినదేశాలన్నిటికీ కూడా ఇబ్బంది కలుగుతుంది. ఆసత్యాన్ని అంగీకరించే ఈ అంతర్జాతీయ ఆర్థికనిధిని యేర్పాటుచేయవలసివచ్చింది. అవసరమైన పరిస్థితులలో చెలామణిరేట్లు మార్చుకోవటం ఆర్థికవిధానానికంతకూ ప్రధాన సూత్రంగా వుండాలనీ, ఈ అంతర్జాతీయ నిధి ఒడంబడికలోనే అంగీకరించాం. దేశాలు దేశంలో ధనాభావాన్నీ నిరుద్యోగాన్నీ పెంచుకునీ, దిగుమతులమీద లేనిపోని ఆంక్షలు విధించుకునీ బాధలపడే కంటే, తమ తమ మారకంరేట్లు సక్రమమైన పద్ధతులకు మార్చుకోవటంమంచిది.

'తూర్పు, పశ్చిమ యూరపులమధ్య వ్యాపారం ఇంకా పెరిగితే, ఈ చెలామణీ సమస్య కొంతసర్దుకుంటుంది. ప్రపంచ వాణిజ్యంలో జర్మనీ జపానలు యింకా కోలుకోలేకుండా వున్నయ్. ఆరెండుదేశాలూ కోలుకుంటే గాని వస్తువులు విరివిగా లభించి, ప్రపంచ వాణిజ్యంలో కొరతలు తీరవు.

1938 లో పశ్చిమార్ధగోళానికి వచ్చిన దిగుమతులలో నూటికి 31 వంతులు యూరప్‌నుంచీ, 14 వంతులు మధ్యదూర ప్రాచ్యాలనుంచీ వచ్చినై. 1948 లో చూస్తే యూరప్‌నుంచి 16 వంతులూ, మధ్యదూరప్రాచ్యాలనుంచి 9 వంతులూ మాత్రమే వున్నయ్. యూరప్ యెగుమతులు యథాస్థానికి రావాలంటే యిప్పుడున్న యెగుమతులపైన 25 రెట్లు పెరగాలి. మధ్యదూరప్రాచ్యాలు యెగుమతులు 16 రెట్లు పెరగాలి'. అని ఈవివరాలన్నీ ఆ నివేదికలో ప్రకటించారు.

గుడివాడకు సబ్‌కోర్టు

న్యాయశాఖా మంత్రివద్దకు న్యాయవాద ప్రముఖుల రాయబారం

చెన్నపట్నం, సెప్టెంబరు: 13 గుడివాడలో సబ్‌కోర్టుపెట్టు విషయమై మదరాసు హైకోర్టువారి అభిప్రాయమును కనుగొనుచున్నామని న్యాయశాఖా మంత్రి మాధవ మీనన్‌గారు నేడు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పిరి.

గుడివాడ న్యాయవాద సంఘము తరపునను, గుడివాడ కైకలూరు తాలూకాల ప్రజల తరపున, శ్రీ శివలెంక పున్నయ్యగారి అధ్యక్షతమున త్రిపురనేని శివప్రసాదరావు, నూతలపాటి వేణుగోపాలంగారలు న్యాయశాఖా మంత్రి కె. మాధవ మీనన్ గారిని, మదరాసు హైకోర్టుప్రధాన న్యాయమూర్తి పి. వి. రాజమన్నారుగారిని, ఇతర న్యాయమూర్తులను లోగడ దర్శించి గుడివాడ ప్రజల సౌకర్యార్థమై గుడివాడలో ఒక సబార్డినేట్ జడ్జి కోర్టును స్థాపించవలసినదిగా కోరియుండిరి ఈ విషయమై ఆంధ్రపత్రిక ప్రతినిధితో న్యాయశాఖా మంత్రి మాధవ మీనన్‌గారు నేడు మాటలాడుచూ గుడివాడలో సబ్‌కోర్టు పెట్టవలసిన ప్రతిపాదనను హైకోర్టువారికి, వారి అభిప్రాయములు తెలుపవలసినదిగా పంపితిమనియు, వారి అభిప్రాయము వచ్చిన వెంటనే ప్రభుత్వమువారు నిర్ణయమును చేసెదరనియు తెలిపిరి. ఈ సందర్భమున బి. వి. నారాయణస్వామినాయుడు, కె. పి. మల్లిఖార్జునుడు, రాళ్ళబండి సీతారామశాస్త్రి, టి. వెంకటరావు, కె. శేషనారాయణరావు, ఎం. శేషగిరిరావుగారలు తమను నేడు దర్శించి గుడివాడ శిథిలస్థితి, అధికారులకు తెలిసేటట్లు ఉండదనియు అధికారులకు భవనములు లేవనియు, జమీందారి రద్దుతో కేసులంవద్దీ తగ్గగలదనియు తమకు నివేదించిరనియు, మంత్రిగారు తెలిపిరి. బెజవాడ న్యాయవాద సంఘమువారు తమకు ఏవిధమైన విజ్ఞప్తినీ తెలుపలేదనిరి. గుడివాడవారి కోర్కె న్యాయమైనప్పుడు, సహేతుకమైనపుడు, ప్రజావసరములకు కోర్టు అవసరమైనపుడు బందరువారి రాయబారము ఏమాత్రముఅభ్యంతరము కానేరదని మంత్రిగారు తెలిపిరి.

మదరాసు హైకోర్టు

ఒరిజినల్ సైడు

రద్దుచేయకూడదని ప్రధాన న్యాయమూర్తివద్దకు న్యాయవాదుల రాయబారం

చెన్నపట్నం, సెప్టెంబరు 13 మదరాసు హైకోర్టు ఒరిజినల్ జూరిస్డిక్షన్ రద్దుచేయుట తగదని విన్నవించుకొనుటకు మదరాసు అడ్వకేట్ల సంఘముతరపున శ్రీ వి. సి. గోపాలరత్నం. శ్రీ కే. నరసింహయ్యర్, శ్రీ వి రాధాకృష్ణయ్య, శ్రీ ఓ. టి జి. నంబియార్ ప్రభృతులు గల రాయబారం యీదినం ప్రధాన న్యాయమూర్తిని దర్శించి ఒక విజ్ఞప్తిని అందజేసిరి. తమ అభిప్రాయము మదరాసు ప్రభుత్వమునకు కూడా తెలుపవలెనని అడ్వకేట్ల సంఘమువారు తీర్మానించిరి.

నూలు పన్ను

మదరాసు నూలుఎగుమతిపై బొంబాయి ప్రభుత్వంవారు వసూలుచేస్తున్న 6¼% పన్ను వెంటనే రద్దుచేయబడునని, కంట్రోలు వస్తువుల డైరక్టరు ఎం. ఎస్. శివరామనుగారు తెల్పుచున్నారు.

హిందీ రాత్రిబడులు

హిందుస్తానీ రాత్రిబడులు (8 గం.—9 గం.) మదరాసు 5, తంబుచెట్టి వీధిలో 14 వ తేదీనుండి, ప్రాథమిక సంస్థను, రాష్ట్రభాషా తరగతులు యేర్పాటు చేయబడెను.

రు 120/-లు
పై మాడల్సు అన్నిటికి మూమెంట్లు, ఇంగ్లండులో స్మిత్సువారిచే అమర్చబడినవి.
(కోరినవారికి వివరములుగల క్యాటలాగు పంపబడును)

పి. ఆర్. & సన్సు లిమిటెడ్
మద్రాసు - ఉదకమండలం - రంగూన్



మెత్తనై వర్ణపూరితమైనవి



ఇంటిలోగాని, క్లబ్బులోగాని, నౌకలోని గదులలోగాని ఏనుగమార్కు జమఖానా తివాసీలు, మెట్ల పరుసలమీద పరుచుటకు, అలంకారముకొఱకు పేయు తెఱలకు వాడినఎడల చాలదులకు, మెట్లవరుసలకు వన్నె తెచ్చుటేగాక సుఖమును, ఆనందమును, గౌరవమును ఒసగును. ఇందు రంగులలోగాని, మాదిరిలోగాని ఎన్నికకు అనేక రకములు గలవు. అది నిశ్చయముగా బహుకాలము మనును.

బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కం, లి.,
మేనేజింగ్ ఏజంట్సు: బిర్లా బ్రదర్స్ లిమిటెడ్.
8, రాయల్ ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా.
డిస్ట్రిబ్యూటర్లు:
మద్రాసు సిటీ —వి ఎం రత్నమ్, 98, నైనియప్పనాయక్ వీధి. మద్రాసు 3.
విశాఖపట్టణము, గోదావరి, గంజాం జిల్లాలు —శ్రీపాద రామయ్య, కాకినాడ.
మద్రాసురాష్ట్రంలో మిగతాభాగము -మోతరన్ ట్రేడ్ ప్రమోటర్సు, గాంధినగర్, విజయవాడ.
నికింద్రాబాద్ (దక్కన్):—పెనిన్‌సులర్ ప్రాడ్యూస్ కంపెనీ.
ఆంధ్రా యిన్‌స్యూరెన్సు బిల్డింగు, కింగ్స్వే.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడుఅండ్ బ్రదర్స్
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు.
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి,
తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుగళియపిళ్లైవీధి, తెప్పకుళం. P O